15-5Pg1exHMNWJQE.qxd:15-5Pg1exHMNWJQE.qxd 1/1/02 6:51 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
15-5-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 105 పేజీలు: 12 వెల: 6.50

ప్రధాని మోడీ ఆస్తులు మొత్తం రూ. 3.02 కోట్లు! 5లో

తీహార్ జైలును పేల్చేస్తామని బెదరింపులు

# ఆగని 'పోల్' హింస



మంగళవారం కారంపూడిలో దుండగుల దాడిలో దగ్ధమవుతున్న కారు

## పలు ప్రాంతాల్లో కొనసాగిన ఘర్షణలు

## కాల్పులు, లాఠీఛార్జి, బాష్పవాయు ప్రయోగం

## టిడిపి అభ్యర్థి పులివర్తి నానిపై దాడి

## పద్మావతి వర్సిటీలో భయానక వాతావరణం

## అనిల్ నిర్బంధం, సురక్షితంగా తరలింపు

## తాడిపత్రిలో అదనపు ఎస్పీకి తీవ్ర గాయాలు

(ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్)

ఎన్నికల పోలింగ్ సమయంలో ప్రారంభమైన విధ్వంసకాండ మరుసటి రోజైన మంగళవారం మరింత తీవ్రరూపం దాల్చింది. వైఎస్సార్సీ తెలుగుదేశం పార్టీ వర్గాలు పరస్పర దాడులకు పాల్పడటంతో అనేక ప్రాంతాలు రణరంగంగా మారాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఘర్షణలు జరిగాయి. అల్లరి మూకలను చెదరగొట్టేందుకు పోలీసులు పలుమార్లు లాఠీ ఛార్జీ చేయాల్సి వచ్చింది. కొన్ని ప్రాంతాల్లో గాలిలో కాల్పులు జరిపారు. భాష్పవాయు ప్రయోగించి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఈ ఘటనల్లో అదనపు ఎస్పీ, సిఐతో పాటు కొందరు కానిస్టేబుళ్లు గాయపడ్డారు. రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్రబలగాలు కూడా రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దాల్సి వచ్చింది. ఒక చోట ప్రశాంత వాతావరణం కల్పించే లోగా మరో ప్రాంతంలో అల్లర్లు చెలరేగడం ప్రారంభించాయి. వైఎస్సార్సీ, తెలుగుదేశం పార్టీ వర్గాల పరస్పర దాడుల్లో పలు వాహనాలు ధ్వంసం అయ్యాయి. ప్రైవేటు ఆస్తులకు నష్టం వాటిల్లింది. పోలీసులు, మిలట్రీ దళాలు జోక్యం చేసుకుని ఎప్పటికప్పుడు పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశాయి.

అయినప్పటికీ ఇరువర్గాలకు చెందిన కార్యకర్తలు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ముఖ్యంగా దక్షిణ ఆంధ్ర, రాయలసీమల్లో ఈ ప్రభావం అధికంగా కనిపించింది. తిరుపతిలోని మహిళా వర్సిటీలో స్ట్రాంగ్ రూమ్ పరిశీలకు వెళ్లి తిరిగి వస్తున్న చంద్రగిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పులవర్తి వెంకట మణిప్రసాద్ (నాని)పై ఒక్కసారిగా సుమారు వంద మంది వరకు మూకమ్మడి దాడి చేశారు. ఈ ఘటనలో నానితో పాటు గన్‌మెన్‌కు గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కేంద్రబలగాలు ఘటనాస్థలం >>2



దాడిలో తీవ్రంగా గాయపడిన పులివర్తి నాని



కారంపూడి టిడిపి కార్యాలయంలో ధ్వంసమైన కుర్చీలు



తాడిపత్రిలో రాళ్లదాడిలో తీవ్రంగా గాయపడ్డ పోలీసుకు చికిత్స చేస్తున్న దృశ్యం

### సిఎం జగన్‌పై గవర్నర్‌కు

# చంద్రబాబు ఫిర్యాదు

**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ ప్రభుత్వం చివరి నిమిషంలో తన సొంత కాంట్రాక్టరుకు నిబంధనలకు విరుద్ధంగా బిల్లులు చేసేందుకు సిద్ధమైందని మాజీ సీఎం చంద్రబాబు ఆరోపించారు.దీనిని తక్షణమే నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేసారు.ఆ మేకు ఆయన గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు లేఖను రాసారు. లబ్దిదారులకు చెందాల్సిన నిధులను జగన్ సొంత కాంట్రాక్టర్లుకు విడుదల చేసారని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్‌ను కొన్ని నెలల ముందు డిబిటి పథకాలకు సిఎం జగన్ అధికారికంగా బటన్ నొక్కినా గడువులోపు లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ కాలేదో చెప్పాలని కేంద్ర ఎన్నికల సంఘం కుడా రాష్ట్ర ప్రభుత్వ ప్రశ్నించింది. ప్రభుత్వ నిర్వహణ కోసం రిజర్వ్ బ్యాంకు,బ్యాంకుల నుంచి తరచూ ఓవర్ డ్రాఫ్ట్ వెళ్లిందన్నారు. అప్పులపైనే ఆధారపడి రోజు వారీ రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందని లేఖలో ప్రస్తావించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, పిఎఫ్, మెడికల్ రీయింబర్స్ వంటి వాటిని కుడా చెల్లించకుండా ప్రభుత్వ బకాయిలు పెట్టిందని విమర్శించారు.

ఆరోగ్యశ్రీకి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించక పోవడంతో సేవలు నిలిపేస్తామని ఆసుపత్రి యాజమాన్యాలు చెబుతున్నాని పేర్కొన్నారు. ఫైనాన్స్ కమీషన్ ద్వారా పంచాయతీ రాజ్‌కు చెందాల్సిన నిధులను సైతం >>2

## ప్రజల తీర్పు కూటమికే

# అనుకూలం



### వారణాసిలో విపక్ష నేత చంద్రబాబు

**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజల తీర్పు ఎన్డీఏ కూటమికే అనుకూలరీతిలో ఉంటుందని, చెడుపై మంచి సాధించిన విజయంగా చరిత్రలో లిఖితమవుతుందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.మంగళవారం ఆయన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో కలిసి వారణాసి వెళ్లారు. అక్కడ ప్రధాని నరేంద్రమోడీ నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో క్లుప్తంగా మాట్లాడుతూ భారత సార్వభౌమ్యత్వాన్ని,రాజ్యాంగాన్ని పరిరక్షించే శక్తి ప్రధాని నరేంద్రమోడీకి మాత్రమే ఉందన్నారు.ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 400లకిపైగా స్థానాలు సాధించబోతుందని తెలిపారు. ఎపిలో కూటమి అత్యంత శక్తివంతంగా ఓటర్లను ప్రభావితం చేసిందన్నారు.ప్రజలు ముఖ్యంగా మహిళలు సిఎం జగన్‌పై అత్యంత వ్యతిరేకతతో అర్ధరాత్రి రెండు గంటలు దాటిన పోలింగ్‌లో పాల్గొన్నారన్నారు. పెరిగిన పోలింగ్ శాతం తమకు అనుకూలరీతిలో ఉంటుందన్నారు.ప్రపంచంలోనే ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోనే భారత్ ప్రపంచంలోనే కీలక పాత్రను పోషిస్తోందన్నారు. 2047కి భారత్ వికసిత్ భారత్‌గా మారుతుందన్నారు. ఎపిలో ఎన్‌డిఎ కూటమి అధికారం చేపడుతుందన్నారు.పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఎపి ప్రజలు సిఎం జగన్‌కు బై,బై చెప్పారన్నారు.



# మళ్లీ అధికారం మాదే

## మహిళలు, వృద్ధులు ఎంతో అండగా నిలిచారు: సిఎం జగన్

## 17 నుంచి సిఎం విదేశ పర్యటన

**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వంపైన అత్యంత విశ్వాసం ఉన్నందునే మహిళలు,వృద్ధులు మనకు అండగా నిలిచారని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. మంగళవారం ఎక్స్ సామాజిక మాధ్యమంలో ట్వీట్‌లో అవ్వతాతలు, అక్కచెల్లెళ్లు, యువత,సచివాలయ ఉద్యోగులు తనపై అత్యంత ప్రేమతో అర్ధరాత్రుల వరకు బారులు తీరి ఓట్లు వేయడంతో ఎంతో ఆనందంగా ఉందన్నారు.తన జీవితం ధన్యమైందన్నారు. నన్ను తిరిగి అధికారంలో చూడాలన్నదే వారి ఆకాంక్ష అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో మళ్ళీ అత్యధిక స్థానాలతో గెలుపును సాధిస్తున్నామని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. తాను ప్రజలకు రుణపడి ఉంటానన్నారు..తిరిగి అధికారాన్ని చేపడుతున్నామన్నారు. గత ఎన్నికలో ప్రజలకు ఇచ్చిన 99శాతం వాగ్దానాలను అమలు చేసామన్నారు..ఈ ఎన్నికల్లో తొమ్మిది కీలక హామీలో నవరత్నాలు ప్లస్ ప్రజలు ముందు ఉంచామన్నారు. అమలుగాని వాగ్దానాలు చేయలేనని ప్రజలు స్పష్టంగా చెప్పానన్నారు.ఎవ్వరు ఎన్ని చెప్పిన,ఎంత దుష్ప్రచారం చేసిన జనం తన పక్కన నిలిచారన్నారు. తమ బిడ్డ మాట నిలబడతాడని నమ్మారన్నారు.అందుకే వారు తనకు తిరిగి పట్టం కడుతున్నా >>2



## అధికంగా పెరిగిన

# పోలింగ్ శాతం

## హింసాకాండకు పాల్పడిన పలువురిపై కేసులు

## ఎక్కడా రీపోలింగ్ అవసరం లేదు: సిఇఓ మీనా

**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కొన్ని పోలింగ్ కేంద్రాల్లో చోటు చేసుకున్న అవాంఛనీయ పరిస్థితిపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నామని ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు.ఆయా ఘటనలకు బాధ్యులపైన కేసులు నమోదయినట్లు వివరించారు.

తెనాలి శాసనసభ్యుడు అన్నాబత్తునిపై కేసు నమోదైనట్లు వివరించారు.ఎక్కడా రీపోలింగ్ జరిపే పరిస్థితులు లేవని పునరుద్ఘాటించారు. ఎన్నికల పోలింగ్ శాతం ఎంత అనే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందన్నారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిన్న పోలింగ్ ముగిసే నాటికి బారుల్లో ఉన్న ఓటర్లుకు ఓటింగ్‌కు అనుమతిని ఇచ్చామన్నారు.దీని వలన రాత్రి 2గంటలు దాటిన తరువాత కూడా ఈ వేకువ జాము వరకు పోలింగ్ సాగిన పరిస్దితులు న్నాయన్నారు. ప్రాథమికంగా సోమవాకం అర్ధరాత్రి దాటే సమయానికి 78.25 శాతం నుంచి 79.14శాతం వరకు పోలింగ్ జరిగిందన్నారు 1.2శాతం పోస్టల్ బ్యాలెట్‌లను అనుసరించి తుది పోలింగ్ శాతం 81శాతం నుంచి 82శాతం ఉంటుందని భావిస్తున్నామన్నారు. కొద్దిగా పెరిగినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. 2019 ఎన్నికల్లో 0.6పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌తో కలిపి 79.2శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పోటీ చేసిన కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో 86.97 శాతం పోలింగ్ >>2



### నాలుగు రోజులు

# వర్ష సూచన

**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో నాలుగురోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని మంగళవారం విజయవాడ వాతావరణ శాఖాధికారులు తెలిపారు.ఇప్పటికే ఎపిలో గత రెండు రోజులు ఆకాశం మేఘావృతమై ఉంటుంది. అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వానలు కురుస్తున్నాయి. విజయవాడ, గుంటూరు, ఏలూరు,ప్రకాశం, ఉత్తరాంధ్ర తదితర ప్రాంతాల్లో సాధారణ వర్షాలు కురిస్తాయి.నిన్న పోలింగ్ సందర్భంలో వర్షాలకు ఓటర్లు ఇబ్బందులు పడ్డ పరిస్దితులు ఏర్పడాయి.ఈ క్రమంలో వాతావరణశాఖ ఇంకో నాలుగు రోజులు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వానలు కురుస్తాయని,పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. రాష్ట్రంలో ఈ సారి ముందుగానే నైరుతుపవనాలు ప్రవేశించనున్నాయి. ఈ నెల 19నాటికి దక్షిణ అండమాన్ సముద్రం, దాన్ని ఆనుకుని ఆగ్నేయ బంగాళా ఖాతం, నికోబార్ దీవుల్లోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ చెబుతుంది. దక్షిణ కర్నాటక నుంచి వాయవ్య >>2

## ఛత్తీస్‌గఢ్‌లో 30 మంది

# మావోయిస్టుల లొంగుబాటు

## 9 మందిపై రూ. 39 లక్షల రివార్డు



పోలీసు అధికారుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టులు క్రమక్రమంగా ఉనికి కోల్పోతున్నారా ..? అంటే అవుననే సమాధానం వస్తుంది. ఇటీవల వరుస ఎన్‌కౌంటర్‌లు లొంగుబాట్లతో మావోయిస్టుల ఉద్యమం డైలమాలో పడింది. గడిచిన రెండు నెలల వ్యవధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటి వరకు సుమారు 100 మంది మావోయిస్టులు మృతిచెందగా ... బీజాపూర్ జిల్లాలోని 180 మందిని అరెస్టు చేయగా ... సైదు నెలల కాలంలో 76 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం పోలీసులు చేపట్టిన లోన్‌వర్రట్ (ఇంటికి రండి) మావోయిస్టుల నిర్మూలన కార్యక్రమాలు సఫలీకృతం అవుతున్నాయి. అందులో భాగంగా బీజాపూర్ జిల్లా పోలీసుల ఎదుట మంగళవారం 30 మంది మావోయిస్టులు లొంగిపోయారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఐజీ ఎస్కె మిత్ర, ఎస్పీ జితేందర్ యాదవ్ ఈ లొంగుబాట్లకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

లొంగిపోయిన వారిలో మిట్కీ కాకేమ్ అలియాస్ సరిత రూ.8లక్షలు, మూరి ముహందా అలియాస్ మంకీ, ప్లాటూన్ నెంబర్ 32, రివార్డు రూ.8 లక్షలు, వెట్టి రజిత అలియాస్ రామే పాటి మూడ, ప్లాటూన్ నెంబర్ 4 సభ్యురాలు రూ.5 లక్షల రివార్డు, కోవాసి దేవే ప్లాటూన్ >>2

## పతంజలి కేసులో మెడికల్ బోర్డు చీఫ్‌పై సుప్రీం ఆగ్రహం! 5లో

## కోనసీమలో ఘోర

# రోడ్డు ప్రమాదం

## ఐదుగురు కూలీలు అక్కడికక్కడే మృతి

## మరో నలుగురికి తీవ్ర గాయాలు

## ధాన్యం ఎగుమతి కూలీలను ఢీకొన్న ఆర్టీసి బస్సు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 14, ప్రభాతవార్త :** ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో 5గురు కూలీలు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘోర రోడ్డు ప్రమాద సంఘటన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం ఊడిమూడిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు ధాన్యం ఎగుమతి కూలీలను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో 5గురు కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు కొల్పోయారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. రహదారి పక్కనే >>2

# ప్రజల తీర్పు స్పష్టమే

## కూటమి విజయం తథ్యం: పవన్


**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం తథ్యమని, ఓటర్లు ఈ దిశగా స్పష్టమైన తీర్పు ఇచ్చారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. అఖండ మెజార్టీతో కూటమి అభ్యర్థులు గెలవబోతున్నారని చెప్పారు. ఈఎన్నికల్లో ఫలితాలు తరువాత జగన్ విముక్త ఏపీ ఏర్పడుతుందన్నారు. ప్రజలు జగన్ ఓటింగ్ ద్వారా గట్టి బుద్ది చెప్పారని, ఎన్నికల పోలింగ్ సరళిని బట్టి చెబుతున్నట్లు తెలిపారు.రాష్ట్ర ఆర్దిక వ్యవస్థను సిఎం జగన్ చిన్నాభిన్నం చేసారన్నారు.ఆర్దికంగా ఎటువంటి సంక్షోభం >>2

15-5pg2exHMNWJQEf.qxd:15-5pg2exHMNWJQEf.qxd 1/1/02 6:55 AM Page 1





మంగళవారం తాడిపత్రిలో జరిగిన రాళ్ల దాడిలో తీవ్రంగా గాయపడిన పోలీసు



మంగళవారం తిరుపతిలో జరిగిన అల్లర్లలో దగ్ధమవుతున్న బైక్

# ఆగని 'పోల్' హింస

>> వద్దకు చేరుకుని గాలిలో కాల్పులు జరిపి పరిస్థితిని చక్కదిద్దారు. పల్నాడు జిల్లా కొత్త గణేషునిపాడులో పోలింగ్ సమయంలో గాయపడిన కార్యకర్తలను పరామర్శించడానికి వైఎస్సార్సీ ఎంపి అభ్యర్థి మాజీ మంత్రి అనిల్‌కుమార్. సిట్టింగ్ ఎమ్మెల్యే కాసు మహేందర్‌రెడ్డిలు వెళ్లారు. దీనితో వీరిని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అడ్డుకున్నారు. అనిల్‌కు సంబంధించిన కార్లపై రాళ్ల వర్షం కురిపించారు. కేంద్ర బలగాలు అక్కడికి చేరుకుని గాలిలో కాల్పులు జరిపారు. సుమారు మూడు గంటల పాటు ఈ ప్రాంతంలో ఉద్రిక్తత కొనసాగింది. బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం మిన్నెకల్లు గ్రామంలో జరిగిన ఘర్షణలో ముగ్గురు వైఎస్సార్సీ, ఇద్దరు టిడిపి కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారు. ఇది నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమరకోట గ్రామంలో వైఎస్సార్సీ, తెలుగుదేశం పార్టీలు బాహాబాహికి దిగడంతో వైఎస్సార్సీ కార్యకర్త తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే అతనిని ఆసుపత్రికి తరలించారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కూచువారిపల్లిలో జరిగినఅల్లర్లలో ఎనిమిది మందికి గాయాలుఅయ్యాయి. ఒకకారును ధ్వంసం చేశారు.

మాచర్ల నియోయజకం కారంపూడిలో వైఎస్సార్సీ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు. నాయకుల ఇళ్లపైనా పార్టీ కార్యాలయాలపై దాడులు చేశారు. మాచర్ల పట్టణంలోని టిడిపి కార్యాలయంలో దూరి ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. కార్యాలయం బయట ఉన్న రెండు కార్లనుకూడా ధ్వంసం చేశారు. దీనితో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దుండగు లను అడ్డుకునే ప్రయత్నంలో సిఐ నారాయణ స్వామి స్వల్పంగా గాయపడ్డారు.

శ్రీకాళహస్తి పెళ్లకూరులో మహిళపై కొందరు దాడిచేసి గాయపరిచారు. తాడిపత్రిలో తెలుగుదేశం పార్టీ నాయకుడు సూర్యముని ఇంటిపై రాళ్లు రువ్వి దాడికి పాల్ప డ్డారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. తాడిపత్రి టౌన్ పోలీసు స్టేషన్ నుంచి ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటి వైపు వెళ్లడానికి ప్రయత్నించిన టిడిపీ నేత జెసి ప్రభాకర్‌రెడ్డి, అనుచరులను పోలీసులు అడ్డుకున్నారు. బాష్పవాయువును ఉపయోగించి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో కొందరు వైఎస్సార్సీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో జెసి ఇంటికి చేరుకుని రాళ్ల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రామకృష్ణకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలతో తాడిపత్రి పట్టణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ఎక్కడ చూసినా ఇరువర్గాల కార్యకర్తలు ఒకరిపై మరొకరు దాడులు చేసుకోవడం కనిపించింది. కాగా జనసేన మండపేట నియోజకవర్గం ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణను అరెస్ట్ చేయడాన్ని పవన్‌కల్యాణ్ ఖండించారు.

ఘర్షణకు కారణమైన వైఎస్సార్సీ ఎమ్మెల్యే. ఆయన అనుచరులపై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలపై టిడిపి అధినేత డిజీపీతో మాట్లాడారు. మాచర్ల, చంద్రగిరి, తాడి పత్రి ఘటనలకు కారకులైన వారిని అరెస్ట్ చేయాలని ఆయన కోరారు. సమస్యత్మాక ప్రాంతా లకు అదనపు బలాగాలను మోహరింప చేయాలని. పికెట్‌లు ఏర్పాటుచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మావోయిస్టుల లొంగుబాటు

>> నెంబర్ 32 సభ్యుడు, రివార్డు రూ.5లక్షలు, పదం శ్రీను అలియాస్ చిన్న, బెటాలియన్ 1 సభ్యుడు, రూ.5లక్షల రివార్డులు, సోది అయితు ప్లాటూన్ 32 సభ్యుడు, రూ.5లక్షల రివార్డు, కారం ఐతు దుమ్రి పల్నార్ ఆర్పీసీ జనతన సర్కార్ అధ్యక్షుడు రూ.1 రివార్డు, హేమ్లా మున్నా అలియాస్ చందు, పల్నార్ ఆర్పీసీ జనతన సర్కార్ అధ్యక్షుడు రూ.1 రివార్డు. మిడియం అటు అలియాస్ వర్గేష్, డీఏకేఎంఎస్ అధ్యక్షుడు రూ.1లక్ష రివార్డు, సన్ను కరమ్ ఆర్పీసీ సభ్యుడు మిలిషియా ప్లాటూన్ కమాండర్, సన్ను కరం, కరం ఒమన్, సుఖరామ్ కరమ్, మంకు తాటి, పోటం మున్నా అలియాస్ ముఖేష్, హేమ్లా సంతు, హేమ్లా రాహుల్, సుఖ్‌రామ్ అలియాస్ సురేష్, హేమ్లా మోతు, కవాసి మోటు అని వీరు దుమ్రి పల్నార్ ఆర్పీసీ మిలిషియా ప్లాటూన్ సభ్యులు. వీరితో పాటు లొంగిపోయిన వారిలో కొర్సా లక్కు, కుర్సం నందు, కడ్తి సోమ్లు, తాటి సోమ్లు, పదం సంతోష్, హాప్కా పండు, లేకం జ్యోతి, కడియం సోను, కొర్సా రాజేష్, పల్లో లఖ్మలు ఉన్నారు. వీరు మావోయిస్టు దళంలో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. కాకేం మిత్కీ అలియాస్ సరిత 1999లో బాల సంఘం పదవిలో సంస్థలో నియమితులై అంచెలంచెలుగా ఎదుగుతూ 2014లో పీఎల్‌జీఏ పార్టీ సభ్యులుగా పనిచేసి ప్రస్తుతం పీపీసీఎం కంపెనీ 02 సభ్యురాలుగా పనిచేస్తూ ఎస్ఎల్ఆర్ రైఫిల్ కలిగి ఉంది.

ఈమె 2006లో అద్సమెటలో గుంగులూరు పోలీసు స్టేషన్‌పై జరిగిన కాల్పుల ఘటనలో నిందితురాలుగా ఉంది. 2008వ సంవత్సరంలో పోలీసులపై జరిగిన దాడిలో 11 మంది మృత్యువాత పడ్డారు. ఆ ఘటనతో పాటు కోర్చేలి పోలీసు పార్టీపై దాడి ఘటనలోను, తోడ్కాలో పోలీసు పార్టీపై దాడిలో నిందితురాలిగా ఉందని, 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో పడేడలో పోలీసు పార్టీలపై కాల్పుల ఘటనలోను ఆమె నిందితురాలు. లొంగిపోయిన 9 మందిలో ప్రధానంగా వెట్టి రజిత, మోరి ముకుంద, కొవాసి దేవే, పదం శ్రీను, అయిత సోది, కరం ఐతు, చందు, పలు ఘటనలో ప్రధాన నిందితులుగా ఉన్నారు. మావోయిస్టు ఉద్యమాన్ని వీడి జన జీవన స్రవంతిలో కలిసిన వీరికి ప్రభుత్వం పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని ఒక్కొక్కరికి రూ.25వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ విలేకర్ల సమావేశంలో 222 బెటాలియన్ కమాండర్ వినోద్‌మొహరీల్, 168వ బెటాలియన్ కమాండర్ విక్రంసింగ్, 202 కోబ్రా కమాండెంట్ అమిత్‌కుమార్, 210 కోబ్రా కమాండెంట్ అశోక్‌కుమార్, అడిషనల్ సూపరింటెండెంట్ చంద్రకాంత్ గవర్న, బైరంగడ్ పోలీసు స్టేషన్ డీఎస్పీ థరీఫ్‌సోహో, ఆవుపల్లి సబ్ డివిజనల్ పోలీసు అధికారి ధీశ్వర్‌యాదవ్, డీఎస్పీ రాంసింగ్, ఏఎస్పీ సుధీర్‌సర్కార్, తదితరులు ఉన్నారు.

**ఐఇడి పేలి ఇద్దరు చిన్నారులు మృతి**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా బైరంగడ్ పోలీసు స్టేషన్ పరిధిలోని బేదంగ గ్రామంలో ఐఇడి బాబు పేలి ఇద్దరు చిన్నారులు మృతిచెందారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి ... బేదంగ గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు సమీపంలోని ఇంద్రావతి నదికి వెళ్లి ఆడుకుంటుండగా భద్రత బలగాలను లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు అమర్చిన ఐఇడి బాంబు పేలి ఇద్దరు చిన్నారులు మృతిచెందారు. బాంబ్ పేలిన ఘటనను తెలుసుకున్న కుటుంబసభ్యులు గ్రామస్తులు అక్కడకు వెళ్లి పరిశీలించగా చిన్నారులు ఇద్దరు విగత జీవులుగా పడి ఉన్నారు. దీంతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

# చేపడుతున్నా..

>> రన్నారు. చేసిన ప్రతి వాగ్దానం నేరవేర్చాను, నూటికి 99 శాతం పనులు చేసానన్నారు.చేయలేని వారికి వివరించానన్నారు. తాను నేరుగా ప్రజల మధ్యకు వెళ్లినప్పుడు.చేసిన పనులు చెప్పినప్పుడు వారు విశ్వసించా రన్నారు.వారి మన్ననలు,దేవుని దయతో ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తా నన్నారు. పోలింగ్ జరిగిన అన్ని చోట్ల నుంచి పాజిటీవ్ నివేదికలు వస్తున్నాయన్నారు.ఈ సమయంలో కూడా ప్రజలును మభ్యపెట్టడానికి చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు ప్రయత్నిస్తున్నారన్నారు.వారి మైండ్ గేమ్‌లకు కాలం చెల్లిందన్నారు. ప్రజలు తనతో ఉన్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి రీత్యా పునరేకిరణ అంశానికి కట్టుబడి ఉంటా నన్నారు. దేవుని చల్లని దీవెనతో తాను అధికారంలోకి వస్తానన్నారు.ఎవ్వరెవ్వరో ఏవో లెక్కలు చెబుతున్నారన్నారు.ప్రజలే మనకు స్టార్ కాంపెయినర్లు,ప్రచారకులు వారి కృషి వృధా పోదన్నారు.ఇదే సందర్భంలో సిఎం జగన్,ఆయన సతీమణి భారతీ విదేశాలకు ఈ నెల 17నుంచి జూన్1 వరకు వెళ్ళేందుకు హైదారాబాద్‌లోని సీబీఐ కోర్టు అనుమతినిచ్చింది.ఆయన లండన్. ఫ్రాన్స్,స్విట్జర్లాండ్‌లో పర్యటిస్తారు.

# పోలింగ్ శాతం

>> జరిగింది,ఈ నియోజకవర్గంలో పురుషులు 1,03,604 మంది మహిళలు,1,01,762 మంది ఇతరులు ముగ్గురు ఇక్కడ ఓట్లు వేసారు,మొత్తం 2,36,409 ఓట్లుకుగాను 2,05,369 ఓట్లు పోలయ్యాయి,

ఇక రాష్ట్రంలో నాలుగుకోట్లకుపైగా ఓటర్లు ఉండగా 2,60 కోట్ల మంది దగ్గరగా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు సమాచారం. అయితే రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్‌ను దాదాపుగా శాంతియుత వాతావరణంలోనే నిర్వహించామని సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. ఎక్కడిక్కడ పోలింగ్ కేంద్రాల దగ్గర నిఘాతో పాటుగా,వెబ్ కాస్టింగ్ విధానం ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాయన్నారు.

ఎన్నికల విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై పోలింగ్ ముందు రోజున చర్యలు తీసుకున్నామన్నారు.ఈ విషయంలో ఎటువంటి వత్తిడి లేదన్నారు.

ప్రతి అంశాన్ని తాము ఎన్నికల అబ్జర్వులు నిశితంగా పరిశీలించిన తరువాత మాత్రమే ఎన్నికల నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకున్నామన్నారు.

# చంద్రబాబు ఫిర్యాదు

>> ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు.

**డిజిపితో మాట్లాడిన చంద్రబాబు**

మాచర్ల,చంద్రగిరి.తాడిపత్రి ఘటనలపై డిజిపితో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు.పోలింగ్ తరువాత ప్రణాళిక బద్ధంగ మాచర్లలో వైకాంగ్రెస్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దాడులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేసారు.మాచర్లలో వందల మంది ప్రైవేటు సైన్యంతో జరుపుతున్న దాడులను అరికట్టాలని అదనపు బలగాలను పంపాలని కోరారు.అన్ని గ్రామాల్లో పోలీసు పికెట్లు ఏర్పాటు చేయాలని,దాడులకు పాల్పడుతన్న వారిని అరెస్ట్ చేయాలని విజ్ఞప్తి చేసారు.

# వర్ష సూచన

>> మధ్యప్రదేశ్ వరకు విస్తరించి ఉన్న ద్రోణి ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో రాష్ట్రంలో పిడుగులతో కూడిన వానలు పడతాయి. మంగళవారం ఉదయం నుంచి 12గంటల వరకు ఉక్కపోత, వడగాడ్పులు ఉన్నా, వాతావరణం ఒక్కసారిగా మారి వానలు పడ్డాయి. శ్రీకాకుళం, విజయనగరం,పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్టణం, అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో సాధారణ వర్షాలు కురిసాయి,ఒక్కటి.,రెండు పిడుగులు పడ్డాయి. రాయలసీమలో అక్కడక్కడ తెలికపాటి వానలు పడ్డాయి.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:14/05/24

DAY - SINGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 451963
2nd Prize Rs.7000/- 28066
3rd Prize Rs.3500/-
02495 20972 41604 41689 66617
69810 71186 86955 88014 94559
4th Prize Rs.200/-
0342 0472 2555 4169 5466 5610 6273
6950 9402 9484
5th Prize Rs.100/-
0485 0995 1771 3766 3838 4913 6245
6730 7250 8346
6th Prize Rs.50/-
0052 1967 2922 4814 6596 8234 9294
0055 1977 3163 4817 6630 8301 9382
0586 2003 3216 5057 6683 8310 9409
0593 2203 3226 5218 7234 8499 9422
0658 2211 3369 5775 7466 8557 9455
0716 2357 3975 5822 7551 8614 9464
0925 2452 4023 5847 7715 8687 9673
1197 2473 4065 6006 7769 8731 9821
1321 2525 4080 6057 7770 8818 9837
1444 2606 4260 6240 7830 8911 9934
1511 2734 4293 6418 7854 8913
1520 2859 4484 6474 7932 8949
1573 2868 4520 6483 8039 9156
1576 2872 4596 6490 8063 9189
1950 2883 4636 6561 8195 9221

DAY - KUIL SERIES Dr No:239
1st Prize Rs.100000/- 173784
2nd Prize Rs.7000/- 35728
3rd Prize Rs.3500/-
18196 27283 34315 43604 61400
68732 70106 77467 92088 98166
4th Prize Rs.200/-
0288 1182 1792 2151 2600 5496 6593
7945 7983 9771
5th Prize Rs.100/-
0886 1577 1579 2405 3180 4743 5156
8046 8728 9166
6th Prize Rs.50/-
0067 1344 2853 4650 5500 7286 9141
0168 1517 2989 4707 5757 7317 9224
0222 1526 3143 4756 5886 7353 9321
0325 1649 3384 4772 6042 7554 9323
0393 1828 3496 4843 6058 7604 9465
0411 1992 3514 4933 6196 7719 9537
0628 2145 3573 4990 6459 7836 9678
0661 2331 3685 5010 6498 8302 9738
0682 2522 3761 5021 6511 8509 9807
0968 2611 3949 5218 6623 8533 9819
1015 2662 4029 5286 6690 8665
1046 2753 4084 5290 6712 8739
1049 2758 4301 5326 7058 8802
1204 2810 4544 5392 7067 8848
1291 2829 4642 5465 7251 8860

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:14/05/24

DAY - ROSA SERIES Dr No:239
1st Prize Rs.100000/- 924451
2nd Prize Rs.7000/- 14205
3rd Prize Rs.3500/-
00162 33016 51980 63841 72305
83770 86948 87034 94606 99531
4th Prize Rs.200/-
0193 0246 2098 2481 3388 3980 4871
6506 9332 9838
5th Prize Rs.100/-
0197 1511 2658 3459 3614 4543 4544
8336 9646 9743
6th Prize Rs.50/-
0287 1870 3559 4793 6325 7776 9139
0443 1874 3814 4913 6348 7780 9175
0555 1886 3866 4952 6429 8077 9190
0586 1902 3885 5119 6709 8259 9240
0650 2022 3923 5218 6710 8344 9246
0774 2334 4004 5272 7121 8347 9308
1292 2549 4083 5278 7183 8570 9322
1336 2693 4108 5306 7265 8642 9760
1375 2719 4172 5384 7274 8657 9771
1462 2755 4178 5625 7425 8691 9780
1541 3100 4305 5870 7431 8811
1544 3207 4315 6103 7443 8812
1570 3271 4351 6120 7510 9079
1714 3284 4574 6170 7536 9122
1751 3454 4680 6228 7612 9137

DAY - DEAR SERIES Dr No:239
1st Prize Rs.100000/- 349132
2nd Prize Rs.7000/- 87382
3rd Prize Rs.3500/-
08754 18393 20273 22886 30054
45671 67322 71650 85102 87019
4th Prize Rs.200/-
1605 2398 3420 3729 3976 5783 6093
8191 8749 9550
5th Prize Rs.100/-
0234 1971 2203 3621 4710 4788 5989
8862 9096 9481
6th Prize Rs.50/-
0021 1528 2604 3695 4855 6689 8698
0074 1565 2613 3968 5064 6988 8714
0334 1593 2630 4313 5108 7004 8985
0390 1658 2678 4351 5175 7020 9078
0504 1851 2776 4385 5178 7115 9109
0546 1855 2861 4451 5310 7446 9306
0560 2148 2903 4452 5414 7455 9319
0601 2276 3045 4557 5529 7570 9362
0970 2279 3094 4728 5831 7770 9780
1149 2317 3098 4768 5936 7891 9815
1278 2318 3112 4781 6053 8129
1381 2421 3154 4809 6120 8421
1419 2466 3446 4823 6293 8551
1430 2532 3457 4840 6487 8604
1494 2576 3505 4841 6586 8667

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:14/05/24

DAY - THANGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 336339
2nd Prize Rs.7000/- 06814
3rd Prize Rs.3500/-
16849 22720 23446 33509 33684
36654 55139 56860 88784 95189
4th Prize Rs.200/-
1355 2228 2679 4734 5359 5365 5778
6205 7343 9752
5th Prize Rs.100/-
0456 2302 2470 3244 5344 5685 5842
6682 9308 9650
6th Prize Rs.50/-
0309 2234 3737 4908 6375 7788 9549
0520 2368 3782 4942 6407 7878 9581
0657 2417 3798 4977 6554 7921 9665
0725 2474 3848 5023 6686 8034 9704
1137 2526 3893 5124 6766 8062 9740
1477 2606 4014 5265 6794 8088 9781
1602 2725 4054 5405 6799 8285 9829
1616 2787 4116 5429 6979 8521 9858
1693 2858 4166 5515 7258 8698 9911
1754 2982 4220 5699 7302 8807 9954
1756 2995 4221 5792 7369 8810
1777 3025 4372 6070 7477 9134
2038 3103 4409 6102 7516 9145
2074 3166 4553 6169 7623 9157
2159 3441 4821 6210 7716 9497

DAY - VAIRAM SERIES Dr No:98
1st Prize Rs.50000/- 697528
2nd Prize Rs.7000/- 07393
3rd Prize Rs.3500/-
40006 48516 48947 49794 63808
64225 77874 88442 89234 95680
4th Prize Rs.200/-
0612 1323 1927 2163 4162 7841 8079
9090 9205 9768
5th Prize Rs.100/-
0138 1895 2637 5037 6320 7091 7286
7509 8830 9573
6th Prize Rs.50/-
0025 1106 2441 4216 6194 7420 8586
0177 1144 2525 4282 6294 7549 8708
0262 1181 2717 4566 6366 7690 8747
0301 1215 2796 4862 6446 7720 8850
0369 1324 3008 4932 6555 7805 8965
0478 1343 3012 5155 6614 7927 9056
0613 1365 3352 5169 6624 8003 9350
0828 1403 3376 5200 6679 8051 9453
0835 1416 3552 5302 6855 8081 9553
0960 1548 3767 5643 6858 8180 9961
1068 1567 3788 5652 6864 8385
1072 1698 3833 5836 6946 8430
1074 1751 3935 5885 7187 8472
1099 2284 3986 5939 7266 8474
1102 2325 4000 5998 7408 8502

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:14/05/24

DAY - NALLANERAM SERIES Dr No:239
1st Prize Rs.50000/- 251965
2nd Prize Rs.7000/- 31531
3rd Prize Rs.3500/-
06080 22418 37146 42162 48589
66038 68342 88772 93746 98351
4th Prize Rs.200/-
2754 3148 3886 5602 6721 6747 7373
8915 9251 9970
5th Prize Rs.100/-
0007 1159 2072 2549 2759 3440 4680
5107 9633 9950
6th Prize Rs.50/-
0195 1718 3045 4399 5685 6730 9001
0439 1736 3139 4431 5703 6851 9095
0483 1856 3173 4594 5918 6874 9105
0584 1916 3301 4597 5950 6903 9352
0683 1973 3405 4720 5983 6959 9405
0782 2028 3676 4725 6023 7038 9571
0853 2032 3825 4824 6033 7437 9634
0898 2076 3868 5146 6037 7749 9692
0925 2087 3937 5154 6059 7780 9752
1022 2338 3988 5214 6070 7981 9996
1096 2494 4032 5220 6094 8106
1317 2503 4034 5320 6124 8256
1340 2861 4036 5332 6231 8514
1593 2986 4126 5530 6526 8774
1634 2991 4363 5629 6618 8892

DAY - MANI SERIES Dr No:98
1st Prize Rs.50000/- 929449
2nd Prize Rs.7000/- 46367
3rd Prize Rs.3500/-
09245 20207 24414 40518 40572
52956 62382 63733 63809 88619
4th Prize Rs.200/-
0129 0930 2933 3258 4508 5363 5440
5586 9095 9521
5th Prize Rs.100/-
1358 1391 1864 3255 4246 5613 5818
6028 7328 8938
6th Prize Rs.50/-
0107 1858 3502 4844 5993 7700 8915
0202 1872 3530 4905 6030 7714 8978
0243 1912 3752 4990 6071 7825 9030
0333 1994 3824 5033 6135 7883 9296
0360 2261 3833 5042 6212 7917 9311
0412 2359 3846 5329 6561 7918 9344
0604 2491 4142 5337 6752 8044 9450
0885 2527 4202 5339 6772 8064 9554
0927 2534 4275 5406 6826 8184 9614
1166 2746 4300 5407 6827 8375 9646
1255 2764 4343 5502 6895 8630
1286 2788 4391 5576 6987 8719
1313 2906 4588 5723 7019 8796
1519 3127 4683 5804 7223 8840
1553 3427 4808 5935 7501 8873

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:14/05/24

DAY - KUMARAN SERIES Dr No:239
1st Prize Rs.50000/- 534342
2nd Prize Rs.7000/- 92648
3rd Prize Rs.3500/-
04025 15141 17467 24781 26265
26751 55005 75588 82563 92232
4th Prize Rs.200/-
2116 2332 3002 3016 3140 6759 6930
7771 8380 9512
5th Prize Rs.100/-
0714 2217 2369 3735 4253 6065 7495
8063 8663 8820
6th Prize Rs.50/-
0123 1165 2592 4917 6743 8284 8898
0161 1367 2755 4960 6814 8350 8945
0260 1376 2852 5020 6878 8440 8957
0263 1495 2911 5247 7099 8442 8958
0297 1666 2937 5419 7109 8447 8969
0360 1671 3158 5589 7238 8486 9310
0491 1687 3182 5661 7350 8505 9337
0574 1730 3208 5726 7380 8510 9785
0611 1814 3419 5905 7541 8544 9856
0617 2057 3879 5945 7556 8591 9889
0834 2118 3935 5958 7574 8596
0921 2129 4110 6385 7678 8650
0976 2373 4127 6412 7762 8678
1024 2439 4848 6498 7852 8765
1038 2448 4895 6659 8104 8777

DAY - VISHNU SERIES Dr No:239
1st Prize Rs.50000/- 756164
2nd Prize Rs.7000/- 28491
3rd Prize Rs.3500/-
23844 25541 31176 62515 66772
68698 82953 90094 93399 98397
4th Prize Rs.200/-
1242 4959 4998 5026 6514 7015 8113
9245 9325 9987
5th Prize Rs.100/-
0865 3081 3173 4099 4793 7521 8275
8932 9023 9547
6th Prize Rs.50/-
0034 1079 2967 4532 5608 7388 9258
0210 1158 2969 4574 5641 7554 9284
0232 1340 3128 4582 5946 7670 9319
0300 1535 3176 4610 6051 7822 9481
0467 1589 3254 4728 6194 8040 9486
0597 1716 3446 4741 6260 8242 9637
0618 1799 3452 4764 6425 8308 9658
0786 1938 3460 4768 6521 8353 9733
0876 1961 3765 5011 6576 8590 9782
0882 2004 3905 5195 6758 8904 9902
0888 2299 4058 5421 6939 8917
0985 2592 4150 5477 6991 8975
0986 2643 4205 5484 7013 9021
1003 2747 4220 5486 7199 9154
1047 2933 4349 5517 7238 9213

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:14/05/24

SWARNALAXMI SERIES Dr No:239
1st Prize Rs.50000/- 187496
2nd Prize Rs.7000/- 72849
3rd Prize Rs.3500/-
14764 25826 28465 37850 43232
51908 67854 71156 85895 96441
4th Prize Rs.200/-
0605 1363 2270 3244 3376 5981 6294
6782 7083 8293
5th Prize Rs.100/-
1771 3296 3923 5884 7168 7713 8291
8496 8986 9495
6th Prize Rs.50/-
0143 1243 2581 4534 5421 7072 9109
0166 1423 2720 4570 5555 7106 9124
0302 1454 2777 4598 5571 7300 9342
0417 1559 2913 4634 5730 7375 9572
0439 1570 2971 4766 6022 7569 9672
0565 1628 3058 4853 6030 7586 9707
0736 1713 3086 4890 6087 7937 9811
0805 1864 3309 4956 6162 7952 9896
0836 1879 3524 5052 6213 8260 9898
0868 1943 3890 5066 6307 8450 9961
0939 1966 4040 5113 6512 8486
0967 2031 4087 5178 6628 8574
1078 2297 4187 5184 6715 8607
1141 2423 4228 5278 6733 8718
1219 2445 4459 5350 6796 9068

DAY - LION SERIES Dr No:98
1st Prize Rs.50000/- 831457
2nd Prize Rs.7000/- 84658
3rd Prize Rs.3500/-
19946 25849 36479 48621 54286
65490 73471 83533 86398 94532
4th Prize Rs.200/-
0138 0248 1216 4443 6110 6338 7114
7554 9499 9739
5th Prize Rs.100/-
1174 1820 3022 3098 3421 3501 6151
7292 7824 8828
6th Prize Rs.50/-
0068 1267 2691 4402 5817 7499 9290
0159 1307 2741 4511 5835 7631 9299
0222 1374 2964 4523 5954 7750 9321
0231 1515 3272 4575 6090 7934 9549
0372 1550 3349 4754 6245 8334 9647
0445 1565 3428 4831 6340 8445 9711
0614 1614 3468 4932 6416 8588 9766
0707 1766 3661 4954 6450 8700 9815
0714 1888 3754 4980 6701 8853 9829
0781 1905 3761 5038 6826 9022 9937
0906 2294 3788 5176 7071 9174
0909 2369 4173 5178 7092 9179
1083 2435 4313 5287 7116 9187
1242 2560 4359 5486 7208 9188
1266 2568 4371 5664 7273 9287

# రోడ్డు ప్రమాదం

>> ట్రాక్టర్‌పై ధాన్యం బస్తాలు ఎగుమతి చేస్తుండగా ఆర్టీసీ బస్సు కూలీలను ఢీకొనడంతో అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగింది. రెక్కాడితే గాని డొక్కాడినే ఈ పేద కూలీలు మృతిచెందడంతో కోనసీమలో విషాద చాయలు అలముకున్నాయి.

# ప్రజల తీర్పు స్పష్టమే

>> తలెత్తకుండా కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తోందన్నారు.యువత,మహిళలు,రైతులకు తమ ప్రభుత్వం మంచిచేయబోతుందన్నారు.ఏపీలో సీఎం జగన్ ఇక అధికారంలోకి రాలేదన్నారు.ఇక జగన్ ఛాన్స్‌లేదన్నారు. బైబై జగన్ అన్నారు. మహాకూటమి మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించార న్నారు.జగన్ సంక్షేమంతా డొల్లతనంతో కూడు కుందని గ్రహించారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సుపరిపాలన అందించలా పాలన రాబోతోంద న్నారు. వారణాసి నుంచి పోటీ చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ..మంగళవారం నామినేషన్ దాఖలు చేసారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు పవన్ కల్యాణ్ సతీమేతంగా నిన్ననే వారణాసికి చేరుకున్నారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..మోదీ మూడోసారి ప్రధాని కావాలనే సంకల్పంతో ఆయనకు మద్దతు తెలిపేందుకు వచ్చినట్టు చెప్పారు. ఆయన హయాంలో దేశం అన్ని రంగాల్లోనూ ముందుకు దూసుకెళ్తోందన్నారు. రాష్ట్రంలోనూ ఎన్డీయే కూటమి ఆంధ్రప్రదేశ్ పురోగమనానికి తగిన విధంగా పనిచేస్తుందన్నారు. ప్రజాపాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో విజేతగా నిలుపుతామన్నారు.

# తెలంగాణలో 66.3శాతం పోలింగ్

## 2019 ఎన్నికల కంటే 3శాతం పెరిగిన పోలింగ్

## రాష్ట్ర వ్యాప్తంగా ఓటేసిన 2,20,24,086 మంది ఓటర్లు

## జూన్ 4న కౌంటింగ్, అదేరోజు ఫలితాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే14:** ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ 2019 లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే 3శాతం పెరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ వెల్లడించారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఓటింగ్‌లో 66.3 శాతం పోలింగ్ నమోదైనట్లు ఆయన తెలిపారు. మంగళవారం సాయంత్రం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాల ఎన్నికలు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుతంగా,సజావుగా జరిగాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం 3కోట్ల 32లక్షల 16వేల 348 మంది ఓటర్లు ఉండగా, అందులో రెండు కోట్ల 20లక్షల 24వేల 806 మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారని వివరించారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 66.3శాతం పోలింగ్ జరిగిందని తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... రాష్ట్రంలోని మొత్తం 35,809 పోలింగ్ కేంద్రాలలో 2 కోట్ల 20లక్షల 24వేల 806 మంది ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. అంటే కోటీ 11 లక్షల 91వేల 542 మంది ఓటర్లు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. వీరుకాకుండా హోమ్ వోటింగ్ ద్వారా వృద్దులు,వికలాంగులు, పోస్టల్ వోటింగ్ ద్వారా ఉద్యోగులు, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందితో పాటు ఇతరత్రా వీఎఫ్‌సీ ద్వారా కొందరు మొత్తం 2లక్షల 10వేల 771 మంది ఓట్లు వేశారు. కాగా, లోక్‌సభ స్థానాల వారీగా చూస్తే అత్యధిక ఓట్లు భువనగిరి నియోజకవర్గంలో 76.78శాతం పోలింగ్ జరిగింది. అత్యల్పంగా హైదరాబాద్ నియోజకవర్గంలో 48.48శాతం పోలింగ్ జరిగింది. లోక్‌సభ స్థానాల పరిధిలోని అసెంబ్లీ వారీగా చూస్తే నర్సాపూర్ అసెంబ్లీ నియోజక వర్గంలో అత్యధికంగా 84.25శాతం పోలింగ్ జరిగింది.

మలక్‌పేట అసెంబ్లీ సెగ్మెంట్‌లో అత్యల్పంగా 42.76శాతం పోలింగ్ నమోదైంది. మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానం పరిధిలోని మేడ్చల్ సెగ్మెంట్‌లో 3,85,149 మంది ఓట్లు వేశారు. మహబూబాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలోని భద్రాచలంలో లక్షా 5వేల 383 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. కాగా, జూన్ 4న రాష్ట్రంలోని 34 ఓటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరుగుతుందని వికాస్‌రాజ్ తెలిపారు. ఈవీఎంలతో పాటు ఎన్నికల సామాగ్రి అంతా స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రంగా ఉన్నాయని, స్ట్రాంగ్ రూమ్‌లకు సీలింగ్ చేశామని, వాటి చుట్టూ సాయుధ బలగాలతో పాటు సిసిటీవీలను ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తు కల్పిరామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-05-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
అష్టమి పూర్తి, ఆశ్లేష మ.3.24
వర్జ్యం తె.4.49-6.36
దు.ఉ.11.46-12.38
శుభసమయం ఉ.6.40-7.00,
సా.5.30-6.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** సన్నిహితుల నుండి ధనలాభం పొందుతారు. కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

**వృషభం :** అనుకోని ధనలాభం పొందుతారు. వ్యాపారాలలో మార్పులు సంభవిస్తాయి.

**మిథునం:** దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. వాహన యోగం పొందుతారు.

**కర్కాటకం :** ఋణ వత్తిడులు తొలగి ప్రశాంతత పొందుతారు. బంధువులను కలిసి సంతోషంగా గడుపుతారు.

**సింహం :** అనుకోని ప్రయాణాలు చేస్తారు. దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**కన్య :** నూతన విషయాలపై దృష్టి సారిస్తారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**తుల :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. నూతన విద్యలపై ఆసక్తి కలిగివుంటారు.

**వృశ్చికం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. సన్నిహితుల సహాయం అందుకుంటారు.

**ధనుస్సు:** ఋణ వత్తిడుల నుండి బయటపడతారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మకరం :** ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ది పొందుతారు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కుంభం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మీనం :** చేపట్టిన పనులలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. ఆకస్మిక ధనవస్తు లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

15-5pg3exHNWMJQE -ff.qxd:15-5pg3exHNWMJQE -ff.qxd 1/1/02 6:20 AM Page 1





ఇవిఎంల స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

# స్ట్రాంగ్ రూమ్‌లలో తీర్పు భద్రం

## అర్ధరాత్రి దాకా సాగిన పోలింగ్

## ఉంగుటూరులో 87.75శాతం ఓట్లు

## రికార్డు స్థాయిలో పోలింగ్ సరళి

**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:**రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఏలూరు,పశ్చిమ జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఓటింగ్ సరళి కాబడింది. అనేక గ్రామాల్లో రాత్రి 11 గంటలు వరకు క్యూలైన్‌లలో వుండి ఓట్లు వేసే పరిస్థితి కనబడింది.అధికారుల కృషి ప్రజల్లో ఓటు వేయాలనే భావం వెరశి పోలింగ్ శాతాన్ని పెంచాయి. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలో 83.20శాతం ఓట్లు నమోదు కాగా ఈ జిల్లాలో తక్కువుగా భీమవరంలో 79.35శాతం ఓట్లు నమోద య్యాయి. 7 నియోజకవర్గాలలోను 82. 60 శాతం సగటున పోలింగ్ జరిగింది. ఏలూరు జిల్లాలో 83.4శాతం పోలింగ్ జరిగింది. ఈ జిల్లాలో అత్యధికంగా ఉంగుటూరులో 87.75 శాతం ఓట్లు పోలయ్యాయి. నూజివీడు, కైక లూరులలో 87.5శాతం కాగా అతి తక్కువుగా ఏలూరులో 71.02శాతం ఓట్లు పోలయ్యాయి. ఏలూరు,పశ్చిమ రెండు జిల్లా ల్లోను దెబ్బాదెబ్బగా పోలింగ్ నమోదయ్యింది ఇంత పెద్దఎత్తున పోలింగ్ జరగటానికి కారణం ప్రభుత్వంపట్ల ప్రజల్లో పెరిగిన వ్యతిరేకత కారణమని చెబుతుండగా అధికార పార్టీమాత్రం ఇచ్చిన సంక్షేమంపట్ల ప్రజలచూపిన కృతజ్ఞతని అంటున్నాయి. నగర ప్రాంతాల్లో కూడా పలు వార్డుల్లో 85శాతం దాటి పోలవటం పట్ల ఇది ఎవరికి లాభం అని చర్చ జరుగుతుంది.

ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్నకుమార్ వెంకటేష్,పశ్చిమ జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించి సీల్ వెయించారు. ఇంత పెద్దఎత్తున జరిగిన లక్షల ఓట్ల పండుగలో ఎలాంటి అపశృతి లేకుండా జరిగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఎన్నికల్లో తీర్పు ఎలా ఉన్నా, ప్రజల మధ్యనే ఉంటాం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూట మిని ఆదరిస్తారనే నమ్మకం తమకు ఉందని ఏపీ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు.ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ లౌకికత్వ పరిరక్షణ కోసం ఎన్నికల్లో పోటీ చేసామన్నారు.ప్రజల తీర్పు ఏలా ఉన్న సీపీఎం జనసమస్యలపై నిరంతరం పోరుసాగిస్తూనే ఉంటామన్నారు.రాష్ట్ర ప్రజల తరపున సీపీఎం నిరంతరాయంగా నిలబడి భవిష్యత్తులో పోరాడుతుందన్నారు. కార్మిక, ఉద్యోగ, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, సచివా లయ ఉద్యోగులకు సంబంధించి సీపీఎం చేసిన పోరాటాలను ప్రస్తావించారు. ఈ ఎన్నికలో సీపీఐ.కాంగ్రెస్‌తో కలిసి ఇండియా కూటమిగా ప్రజల ముందుకు వెళ్ళామన్నారు.రాష్ట్ర ప్రజలకు, తమ భాగస్వామ్య పక్షాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.తమతో పాటు సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీలకు ఓటేసిన పనిచేసిన వివిధ ప్రజాసంఘాలు ప్రత్యేకించి కార్మికులకు,అంగన్‌వాడీ కార్యకర్తలకు ధన్య వాదాలు తెలిపారు. సీపీఎం అరకు ఎంపీ స్థానానికి ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసిందని తెలిపారు.పార్టీ విజయానికి కృషి చేసిన ప్రత్యేకించి రాజ్యాంగ పరిరక్షణ కోసం ,ప్రజల తరపున నిరంతరాయంగా పనిచేసిన పౌరసంఘాల నాయకులకు ప్రత్యేకించి రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, కె.విజయరావు,ప్రత్యేక హోదా నాయకులు చలసాని శ్రీనివాస్,మాజీ కేంద్రమంత్రి వైరిచర్ల కిశోర్ చంద్రదేవ్ తదితరలకు వారి బృందాలకు సీపీఎం రాష్ట్ర కమిటీ కృతజ్ఞతాభినందనలను తెలిపారు. రాష్ట్రంలో ఓటర్లను ఆకర్షించడానికి అధికార పార్టీ వైకాంగ్రెస్,మోడీ వంటి నిరంకుశునితో కలిసి టీడీపీ,జనసేన ఎన్నికల్లో ప్రజల ముందుకు వచ్చాయన్నారు. కూటమి,అధికార పార్టీకి ప్రజలు గట్టి బుద్ధి చెబుతారని నమ్ముతున్నామన్నారు.

## నేడు సికింద్రాబాద్-విశాఖల మధ్య ఎన్నికల ప్రత్యేక రైలు

**గుంతకల్లు రైల్వే మే 14 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన లోకసభ, శాసనసభ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న ప్రజలు, అనంతరం తమ జీవనోపాధి నిమిత్తం తమతమ ప్రాంతాలకు వెళ్లే ప్రజల సౌకర్యార్థం రైల్వే శాఖ సికింద్రాబాద్-విశాఖపట్నంల మధ్య ఎన్నికల ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08590 ప్రత్యేక రైలు

ఈ నెల 15న బుధవారం ఉదయం 10:30 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి అదే రోజు రాత్రి 11:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

# తిరుపతిలో పులివర్తి నానిపై దాడి

**- రాడ్లు, రాళ్లు, బ్యాట్స్, బీరు బాటిల్స్‌తో దాడి.. నాని కారు ధ్వంసం**

**- గన్‌మెన్ ధరణికి గాయాలు.. గాలిలో కాల్పులు**

**- అస్వస్థతకు గురైన ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి**

**- ప్రజలు, మీడియా ప్రతినిధులపై పోలీసులు లాఠీచార్జి**

**తిరుపతిరూరల్, మే 14 ప్రభాతవార్త:** తిరుపతి శ్రీపద్మావతి మహిళ విశ్వవిద్యాలయం వద్ద చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై వైసిపి నాయకులు ఇనుపరాడ్లు, బీరుబాటిల్స్ దాడి చేసారు. దాడిలో నాని కారును ధ్వంసం చేయడంతో పాటు, అడ్డువచ్చిన గన్‌మెన్ ధరణిని గాయపరిచారు. మంగళవారం మహిళా వర్సిటీలో ఈవిఎంల స్ట్రాంగ్ రూమ్ పరిశీలనకు వచ్చిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై వైసిపి నాయకులు విరుచుకుపడ్డారు. నాని మహిళ వర్సిటీ వస్తారనే ముందస్తు సమాచారంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అనుచరుడు, రామచంద్రాపురం జడ్పిటిసి భర్త భానుప్రకాష్‌రెడ్డి, అతని అనుచరులు ఉన్నఫలంగా మూకుమ్మడిగా నాని కారుపై దాడి చేసి, కారు అద్దాలను ధ్వంసం చేసారు. దీంతో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో భయాందోళనకర వాతావరణం నెలకొంది. ఆత్మరక్షణ కోసం గన్‌మెన్ ధరణి గాల్లోకి కాల్పులు జరిపారు. సమాచారం తెలుసుకున్న టిడిపి శ్రేణులు పెద్దఎత్తున మహిళ వర్సిటీకి చేరుకుని పులివర్తి నానికి మద్దతుగా ధర్నా చేపట్టారు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టిడిపి శ్రేణులతో పాటు, తిరుపతిలో ఉన్న టిడిపి శ్రేణులు కూడా మహిళ వర్సిటీకి చేరుకుని పులివర్తి నానికి ఆందోళన చేపట్టారు. ఓటమి భయంతోనే నానిపై దాడికి ప్రయత్నించారని ఆరోపించారు. పోలింగ్ ముగిసిన కొన్ని గంటలలోనే ఓటమి భయంతో పులివర్తి నానిపై హత్యాయత్నానికి వైసిపి నాయకులు పాల్పడ్డారని టిడిపి నాయకులు ఆరోపించారు.

**అస్వస్థతకు గురైన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని**

శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఈవిఎంల స్ట్రాంగ్ రూమ్‌లు పరిశీలనకు వచ్చిన పులివర్తి నానిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు హఠాత్తుగా దాడి చేయడంతో పులివర్తి నాని తీవ్ర అస్వస్థతకు గురైయ్యారు. తన కళ్ల ముందరే తాను ప్రయాణిస్తున్న కారును ధ్వంసం చేయడంతో పాటు, గన్‌మెన్‌ను ధరణిని గాయపరచడంతో స్పృహ కోల్పోయారు. స్పృహ కోల్పోయిన నానిని ప్రథమ చికిత్స నిమిత్తం స్విమ్స్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

ఈవిఎం స్ట్రాంగ్‌రూమ్స్‌కు పటిష్ట భద్రత... నిలకడగా నాని ఆరోగ్యం

**- తిరుపతి జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్**

చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోగ్యం నిలకడగా ఉందని, స్విమ్స్ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ వార్డులో చికిత్స అందిస్తున్నట్లు ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ తెలిపారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో భద్రపరిచిన ఈవిఎం స్ట్రాంగ్‌రూమ్‌లకు మూడు అంచెల పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ తెలిపారు.

# 16 నుండి వయోజనులకు బిసిజి టీకా

**సచివాలయం. మే 14. ప్రభాతవార్త.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2025 నాటికి టిబి కేసులను పూర్తిగా నిర్మూలించటంతో పాటు కేసుల సంఖ్యను గణనీయంగా తగ్గించే లక్ష్యంతో 18 ఏళ్ల పైబడిన వయోజనులకు బిసిజి టీకా అందించే కార్యక్రమాన్ని ఈ నెల 16వ తేదీ నుండి రాష్ట్రంలోని 12 జిల్లాలలో మొదటి విడతలో ప్రారంభించనున్నట్లు వైద్యఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, విజయనగరం, కృష్ణా, గుంటూరు, పల్నాడు, నెల్లూరు, చిత్తూరు, నంద్యాల, వైఎస్సార్ కడప, అన్నమయ్య, శ్రీ సత్యసాయి జిల్లాలలో ఆరు కేటగిరీలకు చెందిన అర్హులైన వ్యక్తులకు మూడు నెలల వ్యవధిలో ఈ బిసిజి టీకా అందించనున్నట్లు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా క్షయ నివారణ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారులు సంయుక్తంగా అమలు చేస్తారన్నారు. క్షేత్ర స్థాయిలో ఎఎన్‌ఎం, ఆశా, సిహెచ్‌ఓ, మరియు టిబి ఛాంపియన్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు 12 జిల్లాలకు ఇప్పటికే నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఐదేళ్ల క్రితం మందులు వాడి వ్యాధి తగ్గించుకన్న వారు 2021 సంవత్సరంలో టిబి మందులు వాడిన టిబి పేషంట్స్ యొక్క కాంట్రాక్ట్స్, మధుమేహ వ్యాధిగ్రస్తులు, ధూమపానం అలవాటు వున్న వారు, 60 ఏళ్ల పైబడిన వారు వున్న కేటగిరిలలోని వ్యక్తులకు బిసిజి టీకాను వేస్తారన్నారు. బిసిజి టీకా వయోజనులకు సురక్షితమైనదన్నారు. టీబి వ్యాధి రాకుండా ముందు జాగ్రత్త చర్యగా ఈ టీకా వేసుకోవాలని అధికారులు కోరారు. బిసిజి టీకాలు వేసే ప్రక్రియను 12 జిల్లాలకు నియమించిన నోడలాఫీసర్లు పర్యవేక్షిస్తారని అధికారులు ప్రకటనలో తెలిపారు.

# శ్రీకాళహస్తి, సత్యవేడుల్లో అత్యధిక పోలింగ్

## క్రాస్ ఓటింగ్‌తో పార్టీల అభ్యర్థుల గుండెల్లో గుబులు



ఓటు వేసేందుకు వేచి ఉన్న మహిళా ఓటర్లు

**శ్రీకాళహస్తి,మే 14 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో సోమవారం ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. పుణ్యక్షేత్రం అయిన శ్రీకాళహస్తి పట్టణంలో సాయంత్రం ఆరుగంటలకు పోలింగ్ బూత్‌లను ముసివేసారు. ఒకటి రెండు చోట్ల సాయంత్రం 7గంటల వరకు పోలింగ్ జరిగింది. కానీ కొన్ని గ్రామాల్లో రాత్రి పదిన్నర గంటల వరకు కూఆ పోలింగ్ జరిగింది. తిరుపతి జిల్లాలోని తిరుపతి, చంద్రగిరి,శ్రీకాళహస్తి, సత్యవేడు,సూళూరుపేట, వెంకటగిరి, గూడూరులలో పోలింగ్ సరళి గతంలో కన్నా మారింది.ఓటర్లు బారులు తీరి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. శ్రీకాళహస్తి,తిరుపతి నియోజకవర్గాల్లో భారీ ఎత్తున క్రాస్ ఓటింగ్ జరిగినట్లు సమాచారం. మరి ఈ క్రాస్ ఓటింగ్ ఎవరికి మేలు,ఎవరికి నష్టం అనే అంశంపై పరిశీలకులు ఓ కొలిక్కి రాలేకపోతున్నారు.

**సత్యవేడు, శ్రీకాళహస్తిలో అత్యధికం:** తిరుపతి జిల్లా లోని సత్యవేడు నియోజక వర్గంలో అత్యధిక పోలింగ్ జరిగింది,ఇక్కడ మొత్తం ఓటర్లు 2,15,385 కాగా అత్యధికంగా 85.28శాతం పోలైనట్లు ప్రకటించారు. కాగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఓటర్లు 2,48,536 ఉండగా 83.25 శాతం పోలైనట్లు సమాచారం.ఇక గూడూరు నియోజకవర్గంలో ఓటర్లు 2,45,205 మంది కాగా ఇక్కడ 78.89 శాతం అయ్యింది. ఇక సూళూరు పేట నియోజకవర్గంలో 1, 42,610 కాగా ఇక్కడ 82.92 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. వెంకట గిరి నియోజకవర్గం ఓటర్లు 2,43,582 కాగా 80.87శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో 3,15,159 మంది కాగా 79.89శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా తిరుపతి ఓటర్లు 3,92,503 కాగా 63.25 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు జిల్లా అధికారులు ప్రకటించారు.ఓటింగ్‌లో అధిక శాతం మహిళా ఓటర్లు ఓటు వేసారు కాబట్టి తమకే అనుకూలంగా ఉంటుందని వైకాపా ప్రతినిధులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఇంటికి కనీసం రూ.10లక్షలు తక్కువ కాకుండా పథకాలు అందించాము కాబట్టి తమకు తిరుగులేదని అంచనా కడుతున్నారు.అయితే పోలింగ్ శాతం పెరిగింది కాబట్టి ప్రజలు,ముఖ్యంగా మహిళలు 'సూపర్ సిక్స్'కు ఆకర్షితులై మహిళలు పాల్గొన్నారు.

**క్రాస్ ఓటింగ్‌తో గందరగోళం:** తిరుపతిజిల్లాలో రెండు స్థానాలు ఉమ్మడి అభ్యర్థులుగా తిరుపతి,శ్రీకాళహస్తి నియోజకవర్గాలు ఉన్నాయి. ఇక్కడ ఓటర్లు భారీ ఎత్తున క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినట్లు సమాచారం.శ్రీకాళహస్తిలో ఓటర్లు మొదటి ఓటును అధికార పార్టీ అభ్యర్థికి వేసినట్లు బహిరంగగానే చెప్పటం గమనించదగ్గ విషయం. తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో వైసిపి క్లీన్ స్వీప్ అని చెబుతున్నారు. ఈ మేరకు పోటీ చేసిన అభ్యర్థులు ధీమాగా ఉన్నారు.మరి ఈ ఉత్కంఠతకు తెర పడాలంటే జూన్ 4వ వరకు వేచి చూడాలి.

## అక్రమంగా ఓటు హక్కు తొలగించారు: ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన ఐపిఎస్ అధికారి

**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** తన ఓటు హక్కు అక్రమంగా తొలిగించారంటూ ఏపీ ప్రభుత్వ ఐపిఎస్ అధికారి ఏబి వెంకటేశ్వరరావు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసారు.తనకు విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలో ఓటు హక్కు ఉందని వెంకటేశ్వరరావు,ఆయన సతీమణి ఆలూరి కవిత ఫిర్యాదులో పేర్కొన్నారు.విజయవాడ లయోలా కళాశాల ప్రాంగణంలో 59వ నంబరు పోలింగ్ బూత్‌లో పరిధిలో తమ ఓట్లు ఉండేవని ఫిర్యాదులో వివరించారు.తమ దంపతులు ఇద్దరం సోమవారం ఓటు వేసేందుకు వెళ్ళగా ఓటర్ల జాబితాల్లో తమ పేర్లు తొలిగించారని,జాబితాలో తమ పేర్లు దగ్గర డిలిటెడ్ అని ఉందని వివరించారు.డిసెంబరు వరకు జాబితాలో ఉన్న తమ పేర్లు ఎటువంటి నోటీసులు లేకుండా తొలిగించడం దారుణమని వారు ఫిర్యాదులో అభియోగించారు.

ఈ వ్యవహారంపై తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని ఆలూరి కోరారు.



# ప్రజల రుణం తీర్చుకుంటాం!

## నియోజకవర్గంలో జనసేనను ప్రజలు ఆదరించారు

## ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి పిఠాపురాన్ని అభివృద్ధి చేస్తాం

## జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 14, ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్‌ను పిఠాపురం ప్రజలు గుండెల్లో పెట్టుకుని ఆదరించినందుకు రుణం తీర్చుకుం టామని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన పిఠాపురం మండలం కుమారపురం గ్రామం గోకులం గ్రాండ్‌లో నియోజకవర్గ ఇంచార్జ్ మర్రేడు శ్రీనివాసరావు అధ్యక్షతన నాయకులతో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ప్రజలు విసిగిపోయి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ఎన్నికల కోసం ఎదురు చూశా రన్నారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఉదయం 6గంటల నుండే ఓట్లు వేసేందుకు బారులు తీయడం ఇందుకు నిదర్శనమన్నారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిఠాపురంలో పూర్తి స్థాయిలో పర్యటన చేయకపోయినా, ప్రజలను కలిసే సమయంలో లేకపోయినా కళ్యాణ్‌ను గెలిపించి తీరుతారని నమ్మకంతో మిగతా నియోజకవర్గాల్లో ప్రచారం చేయాల్సి వచ్చిందన్నారు. పవన్ పిఠాపురం ప్రజలపై పెట్టుకున్న నమ్మకాన్ని తూచా తప్పకుండా పూర్తి స్థాయిలో మద్దతు తెలిపారన్నారు. నియోజక వర్గంలో ఎక్కడికక్కడ వయసుతో నిమిత్తం లేకుండా జనసేన హోరుతో జోరెక్కిం చార న్నారు. వచ్చే జూన్ నెలలో ఫలితాలు అనుకున్న దానికంటే మెజారిటీ ఎలా ఉన్నప్పటికీ గెలుపే లక్ష్యంగా టిడిపి, జనసేన, బిజెపి కూటమి సభ్యులందరూ కష్టపడి పనిచేశారన్నారు. అధినేత పిఠాపురం ఎమ్మెల్యే అయిన తర్వాత ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా పూర్తిచేస్తూ పిఠాపురాన్ని అభివృద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఎంతో ప్రేమతో ప్రజలు పవన్ కళ్యాణ్‌కు ఓట్లు వేశారని పిఠాపురం నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని ఎప్పటికీ మరువలేమని నాగేంద్ర బాబు తెలియజేశారు. పార్టీకి సహకరించి ముందుకు తీసుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే వర్మకు, జనసేన టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రాప్తాడులో మళ్లీ బంపర్ మెజారిటీతో గెలవబోతున్నాం..

**- అనంతపురం రూరల్, ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లి మండలాల్లోనే 30 వేల మెజార్టీ వచ్చే పరిస్థితి నెలకొంది**

**- రామగిరి మండలంలో వైఎస్సార్సీకే మెజార్టీ రాబోతోంది - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి**

**అనంతపురం మే 14 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా రాప్తాడులో మళ్లీ బంపర్ మెజార్టీతో తాను గెలవబోతున్నానని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం అనంతపురంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాప్తాడు నియోజకవర్గంలో ఏకపక్షంగా వైఎస్ఆర్‌సిపి అనుకూలంగా ఓటింగ్ జరిగింది. ఉదయం ను ంచే మహిళలు ప్రతి బూతు వద్ద బారులు తీరారు. 9 గంటలకే రాష్ట్ర వ్యాప్తంగా జగన్ ప్రభంజనం వీస్తోందనేది అర్థమైంది. వృద్ధులు, మహిళలు అత్యధిక సంఖ్యలో పోలింగ్ బూతుల వద్ద బారులు తీరడం, స్వచ్ఛందంగా ఓటర్లు ఇళ్ల నుంచి వచ్చి ఓట్లు వేయడం వంటివి గమనిస్తే జగన్‌మోహన్‌రెడ్డి అనే వ్యక్తి లేకపోతే తమకు పథకాలు ఇచ్చే దిక్కులేదని నిర్ణయం తీసుకున్నట్లు అర్థమవుతోందన్నారు. మాజీ మంత్రి పర ఇటాల సునీత ఆమె కుమారుడు, తమ్ముళ్లు పోలింగ్‌బూత్‌ల్లోకి వెళ్లే ప్రయత్నం చేశారు. రామగిరి మ ండలం కొండాపురంలో ప్రజలు తిరగబడ్డారు. ప్రశాంతంగా జరుగుతున్న పోలింగ్‌ను అడ్డుకునే ప్రయత్నాలు చేశారు. అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేం ద్రాల్లో పేలవమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. నా కుటుంబ సభ్యులు ఓటర్లు తొలగించారు. మైనార్టీ ఓట్లను పెద్ద ఎత్తున తొలగించారు అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. మెజార్టీ తగ్గించగలుగుతారేమోగాని ఫ్యాన్ ప్రభంజనాన్ని ఆపలేరు. పోలింగ్ రోజు మధ్యాహ్నానికే ప్రతిపక్ష పార్టీ చేతులెత్తేసింది. చాలా బూత్‌ల్లో పోలింగ్ సరళిని గమనించి టిడిపి ఏజెంట్లు బయటకు వచ్చిన పరిస్థితులు కనిపించాయి. అనంతపురం రూరల్, ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లి మండలాల్లోనే 30 వేల మెజార్టీ వచ్చే పరిస్థితి నెలకొంది. ప్రతి ఎన్నికలోనూ టి డ ఇపికి మెజార్టీ వచ్చే ర ఆమగిరి మండలంలో ఈ సారి వైఎస్ఆర్‌సిపికే మెజార్టీ రాబోతోంది అన్నారు. రాప్తాడు, కనగానపల్లి మండలాల్లోనూ ఎప్పటిలాగానే వైఎస్ఆర్‌సిపికి మెజార్టీ రాబోతోంది. ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. జగన్ ఐదేళ్ల కష్టానికి ప్రజలంతా ఆయనకు అండగా నిలిచారనేది పోలింగ్ సరళిని బట్టి చూస్తే అర్థమవుతోంది. ప్రతి సామాజిక వర్గమూ దన్నుగా నిలిచింది. రాప్తాడును జగన్‌కు కానుకగా ఇవ్వాలనే పట్టుదలగా పని చేశారు.

ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి పోలింగ్ కేంద్రాలకు వచ్చేలా చర్యలు తీసుకున్న వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు, నాయకులు, శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదేళ్లు తమకు సేవ చేసే అవకాశం కల్పించి, మరో ఐదేళ్లు అవకాశం కల్పించబోతున్న నియోజకవర్గ



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ప్రజలకు జన్మజన్మలా రుణపడి ఉంటానని చెప్పారు. రాబోయే ఐదేళ్లు కూడా జగనన్న నేతృత్వంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టబోతున్నం. రాప్తాడు నియోజకవర్గానికి ఏదైనా మేనిఫెస్టో ఇచ్చానో అవన్నీ అమలు చేస్తాం. ఇప్పటికే చేపట్టిన చేపట్టిన అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేస్తాం.

వైఎస్ఆర్‌సిపికి రాప్తాడు నియోజకవర్గం కంచుకోటలా మార్చేస్తాం. రాప్తాడు ప్రజల గళాన్ని మరోమారు అసెంబ్లీలో విని పించబోతున్నారు.

# షణ్ముఖునికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి,మే 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.మంగళవారం తెలుగు సంవత్సరాది సందర్భంగా పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభి షేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూప రులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు. షణ్ముఖ స్వామి శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం.

ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శన మిస్తున్నారు.

# తాడిపత్రిలో ఉద్రిక్తత..హింసాత్మకం

**- ఎమ్మెల్యే పెద్దారెడ్డి వర్సెస్ జెసి ప్రభాకర్‌రెడ్డి - టిడిపి, వైఎస్సార్సీ వర్గీయుల రాళ్ల దాడులు - బాష్పవాయువు ప్రయోగించిన పోలీసులు - అదుపులోకి వచ్చిన పరిస్థితి**

**అనంతపురం, మే 14 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో వైసీపీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, టిడిపి నేత మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వర్గాల మధ్య మంగళవారం హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇరు వర్గాలు రాళ్ల దాడికి పాల్పడటంతో వైఎస్ఆర్‌ఇసపి, టిడిపి వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుని ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సంఘటనలో వాహనాలు ధ్వంసం అయ్యాయి. వైసీపీ, టిడిపి కార్యకర్తలకు, పోలీసులకు, పోలీస్ అధికారులు కూడా గాయాలు అయ్యాయి. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆధ్వర్యంలో పోలీసు బృందాలు స్వయంగా పర్యవేక్షించి బాష్పవాయువు కూడా ప్రయోగించి ఉద్రిక్త పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం తాడిపత్రి పట్టణం ప్రశాంతంగా ఉంది. వివరాల్లోకి వెళ్తే.. తాడిపత్రి పట్టణంలోని చింతల వెంకటరమణ స్వామి వీధిలో ఉన్న సంజీవులు అనే కార్యకర్తలను టిడిపి నాయకుడు సూర్యమునితోపాటు మరికొంత మ ంది దాడి చేసి గాయపడినట్లు ఆరోపణలు ఉన్నాయి. గాయపడిన కార్యకర్తలను పరామర్శించేందుకు ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రి ప్రభుత్వ అసుపత్రి చేరుకుని పరామర్శించి టిడిపి నాయకుడు సూర్యముని ఇంటి వద్దకు వచ్చారు. ఆ సమయంలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి, ఆయన వర్గీయులపై సూర్యముని అనుచరులు దాడి చేశారు. ఈ సమయంలో సూర్యముని ఇంటిపై కూడా వైసీపీ క ఆర్యకర్తలు దాడి చేసినట్లు వర్గీయులకు సంబంధించిన ఐదు వాహనాలు ధ్వంసం అయ్యాయి.

రాళ్ల దాడిలో పట్టణ సీఎం మురళీ కృష్ణ తలకు గాయాలు అయ్యాయి. అనంతరం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి కూడా తన అనుచరులతో కలసి టిడిపి నాయకుడు సూర్యముని నివాసం వద్దకు చేరుకుని పరామర్శించి తాడిపత్రి పట్టణ పోలీస్‌స్టేషన్ సర్కిల్‌లో నిరసనకు దిగి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జెసి ప్రభాకర్‌రెడ్డి అనుచరులకు సూర్యముని అనుచరులు జతకావడంతో ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటిని ముట్టడించడానికి సిబిరోడ్డు మీదుగా ఎక్కువ మందితో బయల్దేరి వెళ్లారు.

15-5pg4.qxd:15-5pg4.qxd 1/1/02 5:54 AM Page 1



వార్త

కోపం తెలివి తక్కువ తనంతో ప్రారంభమై పశ్చాత్తాపంతో అంతం అవుతుంది.

-పైథాగరస్

# కష్టాల సాగులో కర్షకులు

తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల కోలాహలం ముగిసింది. దేశవ్యాప్తంగా కూడా వచ్చేనెలనాలుగో తేదీన ఫలితాల వెల్లడితో ఎన్నికల సంగ్రామం సమాప్తమవుతుంది. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు రైతుల చుట్టూ తిరుగుతూ వారికి బ్రహ్మరథం పట్టారు. అడిగినవే కాదు. అడగనివి కూడా ఇస్తామని హామీల వర్షం కురిపించారు. ఈ అంకం ఈ నెలాఖరుతో దేశవ్యాప్తంగా ముగిసిపోతుంది. అప్పుడు రైతులు నేతల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితులు వస్తాయి. ఇప్పుడేకాదు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి వారూవీరు అనే తేడా లేకుండా అందరు నాయకులు రాజకీయ పార్టీలు అంతా రైతుసంక్షేమం గురించి మాట్లాడేవారే. అధికారంలో ఉన్నవారు అయితే మరో అడుగు ముందుకు వేసి తమది రైతుల ప్రభుత్వమేనని, రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకునేవారే. అన్నింటికంటే ముఖ్యంగా గ్రామాల్లో ఉండి రైతు కుటుంబాల్లో జన్మించి నాయకులుగా ఎదిగినవారు సైతం అలా మాట్లాడి శాసనసభ్యులుగా, మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పదవుల్లోకి వచ్చిన తర్వాత రైతులను, గ్రామాలను విస్మరిస్తున్నారే మోననిపిస్తున్నది. ఎన్నికల ప్రణాళికల్లో కూడా రైతుల గురించి చేసే వాగ్దానాలు వింటుంటే, చూస్తుంటే అసలు రైతులకు ఇక స్వర్గమేననిపిస్తుంది. కానీ అధికారంలోకి రాగానే మరిచిపోవడం ఆనవాయితీ అయింది. ఎన్నికల ముందు ఈ నాయకులు చెప్తున్న మాటలు, చేస్తున్న వాగ్దానాలు పదవిలోకి వచ్చిన తర్వాత పట్టించుకోరనే విషయం రైతులకు కూడా తెలియంది కాదు. అంతేకాదు తాము వేదికలెక్కి ఇస్తున్న హామీలన్నీ అధికారంలోకి వస్తే అమలు చేయలేమని కూడా నాయకులకు సైతం తెలుసు. ఎన్నికల్లో పరాజయంపాలై ప్రతిపక్షంలో కూర్చుంటే పాలకపక్షాన్ని ఇబ్బంది పెట్టేందుకు తాము అధికారంలోకి వచ్చి ఉంటే రైతులకు ఎంతో చేసి ఉండేవారమని చెప్పుకునేందుకు మాత్రం ఉపయోగించుకుంటారు. గత ఏడు దశాబ్దాలుగా ఈ తంతు జరుగుతూనే ఉంది.ఇలా తమను ఎందరు ఎంతకాలం మోసం చేసినా రైతులు మాత్రం తమలో తాము కుమిలిపోవడం తప్ప నోరు విప్పలేరు. దీంతో వారికి కొంత బాధా, భారం తగ్గినట్లుగా భావన కలిగి ఊరట చెందుతారు. అలాగే మరికొన్ని సందర్భాల్లో బాగా నష్టం కలిగించినవారిపై ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. వారిని కొట్టడంతోనో, తిట్టడంతోనో లేక వారికి కూడా అంతకు రెట్టింపుస్థాయిలో నష్టం కలిగించడంతో కొందరు తృప్తి చెందడం పరిపాటి. అలాంటి వారిపై ప్రతీకార చర్యలు తీసుకోలేనని నిస్సహాయకస్థితి ఏర్పడితే మళ్లీ ఈ రోదనే శరణ్యం. అయితే కొందరు బయటపడకుండా తమలో తాము రోదిస్తుంటారు. ఏడుపుల ద్వారా తాత్కాలిక ఉపశమనం పొందినా సమస్య పరిష్కారానికి కనుచూపుమేరలో కన్పించని పరిస్థితి నెలకొంటే కొందరు ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో రైతుల పరిస్థితి ఆందోళనకరంగానే ఉన్నట్లు చెప్పొచ్చు. రోజూ ఒకరోఇద్దరో రైతులు బలవంతపు మరణాలకు పాల్పడుతున్నారు. రానురాను సమస్యలు పెరుగుతున్నాయి. ప్రకృతిపెట్టే ఇక్కట్లు కొన్ని అయితే తోటి మానవుడు పడుతున్న బాధలు మరికొన్ని. అయితే ప్రకృతి సిద్ధంగా పడుతున్న ఇబ్బందులు ఎదుర్కొనడానికి కొంతమేరకు సిద్ధమవుతున్నారు. ఇటీవల తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్న అకాల వర్షాలతో రైతులకు జరిగిన నష్టం అంతా ఇంతా కాదు. అవన్నీ ఏదో రకంగా ఎదుర్కొని ముందుకు అడుగువేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. కానీ తమకు సేవ చేస్తామంటూ తోటి మనుషులు చేస్తున్న మోసాలు భరించలేకపోతున్నారు. అలాగని వారిని ఎదిరించి నిలదీయలేకపోతున్నారు. విత్తనాల నుండే రైతుల కష్టాలు ఆరంభమవుతాయి. నకిలీ, నాసిరకంతో మోసపోయి పెట్టిన పెట్టుబడి సర్వం కోల్పోయినప్పుడు ఆగ్రహావేశాలు ఆపుకోలేక తమను మోసం చేసినవారిని నిలదీస్తే దాడిచేయడానికి వచ్చారని రైతులపై కేసులు పెట్టడానికి దళారులు వెనుకాడడం లేదు. ఏమి చేయాలనే నిస్సహాయకస్థితిలో మౌనవేదనకు గురవుతున్నారు. ఇప్పుడు ఖరీఫ్ సీజన్ ఆరంభం కాబోతున్నది. వానాకాలం సాగుకు సంబంధించి సమాయత్తం కావాల్సిన తరుణమిది. మరో పదిరోజుల్లో ఈ నెల ఇరవైఐదో తేదీన రోహిణికార్తె ఆరంభంతో వానాకాలం సాగు మొదలవుతుంది. విత్తనాలు, ఎరువులు, తదితర సాగుకు సంబంధించిన వాటి కొరకు సంసిద్ధం కావాలి. మరొకపక్క రైతులను దగాచేసేందుకు నకిలీ,నాసిరకం విత్తన వ్యాపారులు ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లోకి తమ సరుకులను చేర్చినట్టు సమాచారం. ప్రతియేడాది ఇలా నకిలీ, నాసిరకం విత్తనాలు పెద్దఎత్తున రైతులకు అంటగట్టడం మరి కొన్ని సందర్భాల్లో పోలీసులు, వ్యవసాయశాఖ అధికారులు దాడులు చేసి పట్టుకొని కేసులుపెట్టి జైళ్లకు పంపడం కూడా జరుగుతున్నది. అయినా ఇది ఆగడం లేదు. జైలుకు వెళ్లివచ్చిన వారు ఏదో ఒక పేరుతో మళ్లీ అదే వ్యాపారాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ దోపిడీ ఆగడం లేదు. ఇలాంటి కారణాలే వ్యవసాయ సంక్షోభానికి మూలం అవుతున్నది. లోపం ఎక్కడుంది? కారణాలు ఏమిటి? కారకులెవరు? ఇవన్నీ పాలకులకు తెలియని విషయాలు ఏమీ కావు. కానీ పరిష్కారంవైపు అడుగులు వేయలేకపోతున్నారు.మరొకపక్క పెట్టుబడితోపాటు ఇతర ఖర్చులన్నీ పెరిగి రైతులకు మోయలేని భారంగా తయారయ్యాయి. కానీ అందుకు అనుగుణంగా వ్యవసాయఆదాయం పెరగలేదు. ఈకోణంలో పరిశీలించి పరిగణనలోకి తీసుకోవాలి. ప్రపంచం మొత్తంలో ఎక్కడైనా ప్రజలను బతికించడానికి రైతులు పంటలు పండిస్తారు. అలాంటి రైతులు స్వయంగా ప్రాణాలు తీసుకునే పరిస్థితి వచ్చిందంటే అర్థం చేసుకోవాలి. మాటలు, హామీలతో కాలం గడపకుండా చేతల్లో పరిష్కారం చూపాలి.

పాఠకుల తక్కువ సమయం తీసుకుని ఎక్కువ విజ్ఞానం అందించే రచయిత ప్రతిభావంతుడు.



సి.సి. కోల్టన్

పనిని ఎందుకు తప్పుగా చేశారో తెలియచేయడానికి పట్టే కాలం కంటే ఆ పనిని సరిగ్గా చేయడానికి తక్కువ సమయం పడుతుంది.



లాంగ్ ఫెలో

# ప్రజావాక్కు



### బెంబేలెత్తిస్తున్న ఇరాన్

కోరి వైరాన్ని తెచ్చుకోవటమంటే ఇదే. గమ్మున ఉన్న ఇరాన్‌ను అనవసరంగా ఇజ్రాయెల్ గెలికినట్లుఅయింది. పాలస్తీనీయులపై ఇజ్రాయెల్ దాడులను ఇరాన్ వ్యతిరేకించింది. అందుకు సూచనగా ఇజ్రాయెల్ మండి పడింది. ఈదిశలో ఏప్రిల్ మాసంలో సిరియా రాజధానిలో ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇజ్రాయెల్ దాడి చేసింది. కేవలం ఇజ్రాయెల్‌ను వ్యతిరేకించిన నేపథ్యంలో ఈ దాడి జరిగింది. గాజాలో ఇజ్రాయెల్ చేసిన దాడి వల్ల ఎంతో మంది బలి కావాల్సి వచ్చింది. అనే విమర్శల వల్ల ఇజ్రాయెల్ ఇరాన్‌పై దాడి చేస్తామని హెచ్చరించింది. ఈ హెచ్చరికను ఇరాన్‌తీవ్రంగా ఖండించింది.మా భూభాగంపై ఎటువంటి కవ్వింపుచర్యలకు పాల్పడినా ఇజ్రాయెల్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని ముందుగానే హెచ్చరిక జారీ చేసింది.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

### ఎగుమతులను ప్రోత్సహించాలి

గ్లోబల్ ట్రేడ్ రిపోర్టు ప్రకారం ఇప్పుడు భారత్‌కి అతిపెద్ద ట్రేడ్‌పార్ట్‌నర్‌గా చైనాఆవిర్భవించింది. కానీభారత్‌తో వ్యాపారం చేసే చాలా దేశాలతో ఎక్కువ మొత్తంలో దిగుమతులు ఉండగా తక్కువ మొత్తంలో ఎగుమతులున్నాయి. అయితే భారత్‌లో తయారీ, ప్రొడక్ట్ లింక్డ్ ఇంసెంటివ్ ప్రోగ్రాం ద్వారా వివిధ రకాల ప్రోత్సాహకాలు అందించడం ద్వారా దేశంలో గ్రోత్ ఇంజన్‌గా పేరుగాంచిన ఫార్మా స్యూటికల్ లాంటి పరిశ్రమను ప్రోత్సాహకాలు ఇవ్వడం అలాగే దేశంలో సెమికండక్టర్ యూనిట్లను విరివిగా ఫామ్ చేసి అందులో ప్రోత్సహకాలు ద్వారా పెద్ద మొత్తంలో యువ జనానికి ఉద్యోగాల కల్పన దిశగా కృషిచేసి ఎగుమతులను ప్రోత్సహించి తద్వారా స్వయం సమృద్ధి భారత్ ఫామ్ చేయడం ముఖ్య విధానంగా ముందుకు సాగాలి.

-భారత అవినాష్, జనగామ

### ప్లాస్టిక్‌ను నియంత్రించాలి

రోజురోజుకు వాతావరణంలో ఉష్ణోగ్రతలుఅధికంగా ఉండటానికి ఎక్కడికక్కడ పెచ్చరిల్లుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలే కారణం. ప్లాస్టిక్ వ్యర్థాల మీద ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు సమరాన్ని ప్రకటించాలి.ప్లాస్టిక్ కవర్లు, పెట్టెలు, ప్యాకింగ్ వంటి వాటిని నియంత్రించడానికి గట్టి చర్యలు చేపట్టాలి.ప్రజల్లో అవగాహన పెంచడానికి కృషి చేయాలి.

-టి.రమణారావు, అక్కరాపల్లి

### కొత్త పంచాయతీలకు గూడు కరవు

పాలన సౌలభ్యం క్షేత్రస్థాయిలో గ్రామాల అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో 500 జనాభా ఉన్న తండాలు, గిరిజన ఆవాసాలను గత ప్రభుత్వం 2018లో కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. పంచాయతీల పునర్విభజనలో భాగంగా అన్ని జిల్లాలో పంచాయతీలుండగా వానికి గూడు లేదు. ఇందులో పంచాయతీలను కొత్తగా ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయతీలకు దేనికి పక్కాభవనం లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సర్పంచులకు మరోసీటు కేటాయించి పరిపాలన సాగిస్తున్నారు.ఇలా అంగన్‌వాడీ సెంటర్లు, పాఠశాలల్లోనే పంచాయతీ నిర్వహించడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా కొత్త పంచాయతీలకు శాశ్వత భవనాలు నిర్మించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### పెరుగుతున్న విద్యుత్ అవసరాలు

ప్రపంచంలో విద్యుత్ అవసరాలు పెరిగిపోయాయి. విద్యుత్ ఉత్పత్తికి వినియోగించే వనరులను మనం అత్యంత వేగంగా వాడేస్తున్నాం.కానీ ఆవనరులు తయారీకి కోట్లాది సంవత్సరాల సమయం పడుతుంది.విచ్చలవిడిగావిద్యుచ్ఛక్తి వినియోగించడం వల్ల భవిష్యత్ అవసరాలకు కొరత ఏర్పడబోతోంది అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. డబ్బు ఖర్చు చేయకుండా దాచుకుంటే అది రేపటి అవసరాలకు ఉపయోగపడుతుంది. విద్యుత్ వృధా చేయకపోతే అది మిగులుగా మారుతుంది. ప్రస్తుతం మనదేశ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 375 గిగావాట్లు. గరిష్ట డిమాండ్ 184 గిగావాట్లుగా ఉంటోంది. ఇప్పటికిప్పుడు తీవ్రమైన కొరత ఎదురయ్యే పరిస్థితి లేకపోయినా పెరుగుతున్న జనాభా అవసరాలు,ఉత్పత్తిపరంగా ఎదురవుతున్న నష్టాలు,పంపిణీల్లో లోపాలు తదితర పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే విద్యుత్ వినియోగంలో పొదుపుపాటించడం అవసరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రైల్వే ఛార్జీలు తగ్గించాలి

తాజావార్తల్లో మనదేశంలో పూర్తి ప్రైవేట్ యాజమాన్యంతో స్పెషల్ ట్రెయిన్ త్రివేండ్రం నుండి గోవాకి పట్టాలెక్కనుంది. ప్రీమియం తత్కాల్ రైల్ చార్జీలు కూడా క్లాస్ మూడు ఉద్యోగులకి ఆశ్చర్యం కలిగించాయి. ఇప్పుడు ఈ ప్రైవేట్ రైల్ ఛార్జీలు థర్డ్ ఎసి విషయానికొస్తే అది త్రివేండ్రం నుండి గోవాకి ఒక వ్యక్తికి వారం రోజులకు భోజనం, అల్పాహారం కలిపి ఒక వారం రోజుల ప్రయాణానికి సరి పడేదిగా ఉంది. ఇంచుమించు విమాన ఛార్జీలా ఉంది.

-బొల్లోజు మేఘానదాం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# వెనుకబడిన వర్గాలు ఇక వెనుకేనా?

*ప్రభుత్వం వెనుకబడిన వర్గాలవారికి విద్య,ఉపాధిలో వారి జనాభా దామాషా ప్రకారం సరైన ప్రాతినిధ్యం కల్పించి ఆర్థికంగా వీరిని ప్రోత్సహిస్తూ సంపద కొందరి చేతుల్లో పోగుపడకుండా అందరికీ అందేలా చూడాలని రాజ్యాంగంలోని 38,39 అధికరణలు చెపుతున్నాయి. వెనుకబడినవర్గాల వారి వెనుకబాటుతనం పోవాలంటే ప్రభుత్వాలు వారికోసం నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాలి. వారి ఆశయాలను నెరవేర్చుకునే అవకాశం కల్పించాలి. అధిక సంఖ్యాకులైన బడుగు బలహీనవర్గాలు బాగుపడిన నాడే దేశం బాగుపడుతుంది.*

డాక్టర్ కావలి చెన్నయ్య

భారత రాజ్యాంగంలో వెనుకబడిన వర్గాలను నిర్వచించకపోవడం వలన వెనుకబడిన వర్గాలు అనే పదానికి నిర్దిష్టమైన నిర్వచనం లభించడం లేదు. కనీసం రాజ్యాంగ రచయితలైనా లేదా సామాజికవేత్తలైనా వెనుకబాటుతనాన్ని నిర్వచించకపోవడం శోచనీయాంశం. 1956లో ప్రచురించిన వెనుకబడిన వర్గాల నివేదిక ఎస్సీలు,ఎస్టీలు,బిసిలను కలిపి వెనుకబడిన వర్గాలుగా పేర్కొన్నది. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి కోకా సుబ్బారావు నిర్వచించిన దాని ప్రకారం వెనుకబడిన వర్గం అంటే కులం, మతం, జాతి, భాష, వృత్తి, తదితర ప్రాతిపదికలపై నిర్ధారించదగిన గుర్తించదగిన వ్యక్తుల సమూహమై సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక,రాజకీయ అంశాలలో వెనుకబాటు లక్షణాలతో ఉన్నదే వెనుకబడిన వర్గం. తక్కువ అక్షరాస్యత, విద్యలేమి, పేదరికం, శ్రామిక దోపిడీ, అంటరానితనం వంటి లక్షణాలతో కూడిన సాంఘిక సమూహాలు వర్గాలు లేదా కులాలే వెనుకబడిన వర్గాలు. సాంఘికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా, రాజకీయంగా, వెనుకబడిన వర్గాలైనా కూలీలు తెగలు కలిసి ఏర్పడిన సామాజికవర్గమే వెనుకబడిన వర్గం.ఆర్టికల్ 15(4) సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గం గురించి చెప్పింది. ఆర్టికల్ 16(4) వెనుకబాటు వర్గం గురించి చెప్పి సేవా రంగాలలోవారికి సరైన ప్రాతినిధ్యం లేదని చెప్పింది. ఆర్టికల్ 45 ఉచిత నిర్బంధ విద్య గురించి చెప్పింది. ఆర్టికల్ 46 ఎస్సీలు, ఎస్టీలు అంతర్భాగంగా బలహీనవర్గాల అందరినీ కలుపుకొని వెనుకబడిన వర్గాలు అవుతారని చెప్పింది.పైన పేర్కొన్న అభిప్రాయాలు, ఆర్టికల్స్‌ను పరిశీలిస్తే ఎస్సీలు, ఎస్టీలు, బిసిలు కలిపి వెనుకబడిన వర్గాలుగా చెప్పవచ్చు. కానీ ఎస్సీ,ఎస్టీ విషయానికి వచ్చేసరికి రాజ్యాంగం వారికి రక్షణ కల్పించింది. కానీ అదే బిసిల విషయానికి వస్తే రాజ్యాంగ రక్షణ లేదు. నిర్దిష్టమైన నిర్వచనం లేదు. భారతదేశాన్ని బ్రిటిష్ వారు పరిపాలిస్తున్న సమయంలోనే కొన్ని కులాలకు రిజర్వేషన్లు ఉండేవి. కాలక్రమేణ 1882-91 ప్రాంతంలో కొల్హాపూర్ సంస్థానాధీషుడైనటువంటి ఛత్రపతి సాహుమహారాజ్ సాంఘికంగా వెనుకబడిన జాతుల ప్రజలకు మొదటిసారి రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు. 1918లో మైసూరు రాజు కృష్ణరాజు వడియార్ నల్వాడి సాంఘికంగా అణగారిన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించారు. కానీ దీనికి నిరసనగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య తన పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత 1921లో ప్రథమ జస్టిస్ పార్టీ ప్రభుత్వం మొదటి కమ్యూనల్ గవర్నమెంట్ ఆర్డర్ (జీవో నెంబర్ 613)నీ ఆమోదించి తద్వారా భారతదేశ శాసన చరిత్రలో రిజర్వేషన్లను చట్టబద్ధం చేసిన మొట్టమొదటి ఎన్నికైన ప్రభుత్వంగా చరిత్రలో నిలిచింది. ఈవిధానం అప్పటి నుండి దేశవ్యాప్తంగా ప్రామాణికతను సంతరించుకుంది. ఆనాటి కేంద్రప్రభుత్వం ఆర్టికల్ 340 అనుసరించి 30 జనవరి 1953లో కాకా కాలేల్కర్ ఆధ్వర్యంలో వెనుకబడిన వర్గాల సామాజిక ఆర్థిక స్థితిగతులను పరిశీలించేందుకు కమిషన్ వేసింది.ఇక్కడ వెనుకబడిన వర్గాలు అంటే ముఖ్యంగా బిసిల స్థితిగతులపై పరిశీలన ఈ కమిషన్ 30 మార్చి 1955న వెనుకబాటుతనాన్ని నిర్ణయించేందుకు ప్రమాణాలు నిర్ణయిస్తూ నివేదిక సమర్పించింది.

ఈ నివేదిక ప్రకారం హిందూ మతంలోని సాంప్రదాయక నిచ్చెన మెట్ల కులాల అమరికలో సాంఘికంగా అట్టడుగు స్థాయిలో ఉండటం. ఒక కుల సముదాయంలో అంతర్భాగంగా లేదా ఆ కులంలో అభివృద్ధికి ఆమడదూరంగా ఉండడం, ప్రభుత్వ సేవల్లో ప్రాతినిధ్యం లేకపోవడం,ఈ కొలమాన అంశాల పరంగా కాకా కాలేల్కర్ కమిషన్ 2399 సముదాయ సమూహాలను విద్యాపరంగా, సాంఘికంగా వెనుకబడినవిగా ప్రకటించింది.వీటిలో 913 సముదాయాల జనాభా 11.5 కోట్లుగా పేర్కొంది. ఎస్సీ,ఎస్టీల జాబితాలు తరువాత తిరిగి ప్రకటించింది. అప్పటి దేశ జనాభా సుమారు 398577992.మిగిలిన 1486 సముదాయాల జనాభా పరిగణనలోకి తీసుకోబడలేదు. అంటే వారి జనాభా ఇంకెంత ఉంటుందో ఊహించుకోవచ్చు. నాటి నుండి నేటివరకు బిసిల జనాభా 50 శాతానికిపైగా మాటే. కమిషన్ చేసిన కొన్ని సిఫారసులను పరిశీలించినట్లయితే 1961 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకుని వారిగా జనాభా లెక్కలు తయారు చేయాలి. కానీ కులాల వారి జనాభా లెక్కలు నేటి వరకు లెక్కించకపోవడం బిసిల దౌర్భాగ్యం, బిసిలపై పాలకులకు ఉన్న కుటీలనీతికి నిదర్శనం.సిక్కు, క్రిస్టియన్, ముస్లింలలోని కొన్ని సమూహాలను ఒబిసి వర్గాలుగా గుర్తించాలి. రాజ్యాంగపరంగా చట్టపరమైన రక్షణను కల్పించే పరిపాలన వ్యవస్థ మొత్తం కులతత్వంతో నిండిపోయింది.కనుక ఈ పరిస్థితిని వెంటనే చక్కదిద్దకపోతే దేశంలో కులవర్గ చెలరేగి జాతీయ సమైక్యతకు పెను విఘాతం కలుగుతుందని చెప్పింది. ఒబిసి విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వాలి. వృత్తి విద్య కళాశాలలో 70 శాతం సీట్లు కేటాయించాలి. ప్రభుత్వ ఆధ్వర్యంలోని స్థానిక సర్వీసుల్లో క్లాస్-1 ఉద్యోగాల్లో 25శాతం, రెండో తరగతి ఉద్యోగాల్లో 33.33 శాతం, మూడవ, నాలుగవ తరగతి ఉద్యోగాల్లో 40 శాతం ఒబిసిలకు కేటాయించాలి. వీటికి ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు చేర్చబడవు.అన్ని రిజర్వేషన్లు 49శాతం దాటవద్దని కోరింది. గమనించాల్సిన విషయం ఏమిటంటే కాకా కాలేల్కర్ కమిషన్ నివేదికను కేంద్రం తోసిపుచ్చింది. 70 సంవత్సరాల రిజర్వేషన్ చరిత్రలో అణగారిన వర్గాల బతుకులు పూరిగుడిసెల్లో పూట గడవని స్థితిలోనే కొనసాగుతున్నాయి. 2015 బీహార్ ఎన్నికల సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం చీఫ్ మోహన్‌భగవత్ రిజర్వేషన్ విధానంపై సామాజిక సమీక్ష జరగాలని అన్నారు. దాని పరమార్థం ఏమిటో నేటికీ అంతుచిక్కడం లేదు. ఎందుకంటే ఈ మధ్య కాలంలో అంటే 2024 పార్లమెంటు ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీవారు రిజర్వేషన్లు రద్దు చేస్తారు అని ఆరోపించడం జరిగింది. ప్రతిగా మోహన్ భగవత్ మళ్లీ రిజర్వేషన్ రద్దు అనేది జరగదు అనిసెలవిచ్చారు.ఎస్సీ,ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగాలతోపాటు చట్ట సభలలో సైతం రిజర్వేషన్ విధానం అమలవుతుంది. కానీ ఇప్పుడు వారి జనాభా సైతంపెరిగింది. వారి రిజర్వేషన్లను కూడా సరిచేయాల్సి ఉంది. రిజర్వేషన్లు 50శాతం దాటకూడదని సుప్రీంకోర్టు గీత గీసింది. కానీ గతంలో విపి సింగ్ ప్రభుత్వం, పివి నరసింహారావు ప్రభుత్వాలు అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు కల్పించడానికి ప్రయత్నించి విఫలమైనవి. 2019లో బిజెపి ప్రభుత్వంమాత్రం 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 15(6), ఆర్టికల్ 16(6)లను సవరించి అగ్రవర్ణ పేదలకు,పదిశాతం రిజర్వేషన్లు కల్పించారు.103వ రాజ్యాంగ సవరణ మొత్తం రిజర్వేషన్లను 59.50 శాతానికి నెట్టింది అనేది గమనార్హం. బిసిలకు కూడా రాజ్యాంగ సవరణచేసి 50 శాతం రిజర్వేషన్ కల్పించినట్లయితే సముచితంగాఉండేది. బిసిల విషయంలో క్రీమీలేయర్ పేరిట కాస్త అభివృద్ధి చెందిన ఎనిమిది లక్షలపైబడి ఆదాయం కలిగిన బిసిలందరికీ ఆ కొద్దిపాటి రిజర్వేషన్లు కూడా అందడంలేదు. ముఖ్యవిషయం ఏమిటంటే అగ్రవర్ణ పేదలకుఇచ్చే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఆదాయ పరిమితి కూడా ఎనిమిది లక్షలు మాత్రమే.క్రిమిలేయర్ అనేది బిసిల మధ్య అనైక్యతకు దారితీస్తుంది. ఎందుకంటే క్రిమిలేయర్‌లో ఉన్నబిసిలకుఎలాంటి రిజర్వేషన్లు వర్తించవు. నాన్ క్రిమిలేయర్‌లో ఉన్న బిసిలకు మాత్రమే రిజర్వేషన్ వర్తిస్తుంది. భారత రాజ్యాంగం ప్రభుత్వాలు సంక్షేమ రాజ్యం ఏర్పడేటట్లు చూడాలని నిర్దేశిస్తుంది. అందరికీ సమాన అవకాశాలు కల్పించి ఆర్థిక సామాజిక న్యాయం సమకూర్చాలని చెప్పింది. దేశంలో జాతీయ ప్రాముఖ్యత గల ప్రభుత్వ విద్యాసంస్థలలో, కొన్ని జాతీయ ప్రాముఖ్యమున్న సంస్థలలో నేటికీ వెనుకబడిన వర్గాలు రిజర్వేషన్లకు నోచుకోలేకపోతున్నవి. కానీ జరుగుతున్న పరిణామక్రమాన్ని పరిశీలించినట్లయితే ఆర్థిక అంతరాలే కాదు సామాజిక వెనుకబాటు తనంకూడా రోజురోజుకు పెరిగిపోతుంది. కారణం కొందరు ఉన్నత సామాజిక వర్గాల వారు మేము ఉన్నతులమని వెనుకబడిన వర్గాలు తక్కువ వారని భావిస్తున్నారు. ఫలితంగా సమాజంలో ప్రజల మధ్యలో శత్రుభావం పెరిగి అశాంతి రాజుకునే అవకాశం ఉంది. ఇది దేశ సమగ్రతను ప్రమాదంలోకి నెట్టుతుంది. ప్రభుత్వం వెను కబడిన వర్గాలవారికి విద్య ఉపాధిలో వారి జనాభా దామా షా ప్రకారం సరైన ప్రాతినిధ్యం కల్పించి ఆర్థికంగా వీరిని ప్రోత్సహిస్తూ సంపద కొందరి చేతుల్లో పోగుపడకుండా అందరికీ అందేలా చూడాలని రాజ్యాంగంలోని 38, 39 అధికరణలు చెపుతున్నాయి. ఆర్థికంగా కింది వరుసలో ఉన్న వెనుకబడిన వర్గాల వారి వెనుకబాటు తనం పోవాలంటే ప్రభుత్వాలువారికోసం నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాలి. వారి ఆశయాలను నెరవేర్చుకునే అవకాశం కల్పించాలి. అధిక సంఖ్యాకులైన బడుగు బలహీనవర్గాలు బాగుపడిన నాడే దేశం బాగుపడుతుంది.




# ప్రజా సమస్యలకు పరిష్కారమేది?

ఎం.సురేష్ బాబు

కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్, సంచాయిని యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన, మేక్‌ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా వంటి పథకాలేవి యువత ఉపాధికి తోడ్పడలేదు. పైగా పరిస్థితులు మరింత దిగజారిపోతున్నాయని ఇటీవల అధికారిక సర్వేలు చెప్తున్నాయి. 2014 ఎన్నికల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ అటకెక్కింది. నిరుద్యోగ సైన్యంలో 83శాతం మంది యువతేనని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్ మార్చి 26న వెల్లడించాయి. ఐఎల్ఓ ఐహెచ్‌డి సంయుక్తంగా రూపొందించిన 'ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్టు 2024'ను ప్రధాన ఆర్థిక సలహాదారు విడుదల చేశారు. దేశంలో ఎన్నడూలేనంతగా నిరుద్యోగం పెరిగిపోయింది. ఆందోళనకరంగా 25 యేళ్లలోపు నూతన గ్రాడ్యుయేట్లలో 45 శాతం మంది నిరుద్యోగులుగా ఉన్నారని సెంటర్ ఫర్ మానిటరింగ్ ది ఇండియన్ ఎకానమీ నివేదిక ప్రకటించింది. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ అమలు కాకపోగా 2017-22 మధ్య రెండు కోట్ల మంది మహిళా కార్మికులు ఉపాధి కోల్పోయి నిరుద్యోగులుగా మిగిలిపోయారు. 2023-24 స్థూల దేశీయ ఉత్పత్తి జిడిపి 2019-20 కంటే దాదాపు 18 శాతం ఎక్కువగా ఉంటుందని ప్రభుత్వగణాంకాలు అంచనా వేస్తుంటే ఉపాధి అవకాశాలు మాత్రం గత ఐదేళ్లలో ఎన్నడూ లేనంతగా 'సున్నా' వృద్ధిని సూచిస్తున్నాయని ఈ నివేదిక తేల్చింది. 2023-24లో నిరుద్యోగానికి కూడా కులం, లింగం, ఆర్థిక వివక్ష ఉంటుందని ప్రముఖ పారిశ్రామికవేత్త అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీ 'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా 2023' రిపోర్టు నిరుద్యోగంలోని మరో కోణాన్ని వెలుగులోకి తెచ్చింది. డిగ్రీలు, పిజి, రీసెర్చ్ చేసిన యువతకు ఏ చిన్నపాటి ఉద్యోగమైన చేయడానికి సిద్ధపడినా మార్కెట్‌లో ఉపాధి లభించని స్థితి నెలకొంది. కార్మికశక్తిలో ఉపాధి పొందుతున్న వారు దేశంలో



2016-17లో 46.2 శాతం ఉండగా, 2022-23 నాటికి 39.5 శాతానికి పడిపోయింది. ఈ సంవత్సరాల్లో శ్రమశక్తి ఉపాధి పట్టణ ప్రాంతాల్లో 44.7 శాతం నుండి 37.5 శాతానికి, గ్రామీణ ప్రాంతాల్లో 47శాతం నుండి 40.5 శాతానికి తగ్గిపోయింది. ఇదే సంవత్సరాల్లో మహిళల ఉపాధి 14.9 శాతం నుండి 8.7కు పట్టణాల్లో 14.6 నుండి 6.9కి గ్రామీణ ప్రాంతాల్లో 15.9 నుండి 9.7 శాతానికి పడిపోయిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ నివేదిక తెలిపింది. 25 సంవత్సరాలలోపు వయసు ఉన్న నిరుద్యోగులు పట్టణాల్లో 45.98 శాతం మంది, గ్రామీణ ప్రాంతాల్లో 43.79 శాతం మందిఉన్నారు. గత పదిసంవత్సరాల పాలన కాలంలో ప్రజల మధ్య మత విభజన తీసుకురావడానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. కశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు, ఢిల్లీ, మణిపూర్‌లో అల్లర్లు, ఉమ్మడి పౌరస్మృతి, అయోధ్యలో రామాలయం ఇలా అన్నింటిలోనూ మతతత్వ ఎజెండాను అమలు చేశారు.ఎన్నికల ముందు విద్య,వ్యవసాయం, ఆరోగ్యం, ఉపాధి,నీరు, పర్యావరణం,హక్కులు, జీవనశైలి, సంస్కృతి, కళలు అన్నీ తుచ్ఛమైనవి. పది సంవత్సరాల క్రితం ఇతర దేశాల్లో ఉన్న నల్లడబ్బు తెచ్చి ఒక్కోమనిషికి 15 లక్షలు ఇస్తానన్న సంగతి మరిచిపోయింది. సమాన విద్యావకాశాలు లేని నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి, వ్యాపారీకరణ, కేంద్రీకరణకు పెద్దపీట వేస్తున్నది. ఒక్కటంటే ఒక్క పరిశోధన సంస్థను స్థాపించింది లేదు.కేంద్ర విశ్వవిద్యాలయాల్లో పేరెన్నికగల సంస్థలలో ఉద్యోగ క్షీణత నలభైశాతం దాటింది. మూతపడుతున్న లక్షల ప్రభుత్వ రంగ సంస్థల గురించి ఏనాడూ చింతించలేదు. హిడెన్ బర్గ్ రిపోర్టు ద్వారా గత సంవత్సరం స్టాక్ మార్కెట్లో సామాన్య మదుపరుల ఆస్తి లక్షలకోట్లు ఆవిరైపోయినా పట్టించుకోలేదు.ఇరవై లక్షల కార్పొరేట్ ఎగవేతదారుల రుణాలను మాఫీచేసింది. గిట్టుబాటు ధరలు లేకప్రతిరోజూ రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా చీమకుట్టినట్లు లేకుండా రోజూ రాష్ట్రాల వెంట తిరుగుతున్నారు. పలు జాతీయ, అంతర్జాతీయ నివేదికలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి ఈ సమస్యకు తగిన పరిష్కారాన్ని కనుగొనాలని విద్యావేత్తలు, నిపుణులు, సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు.

# ఆర్థిక సంక్షోభంలో పశ్చిమాసియా దేశాలు!

డాక్టర్ కె. ఆసయ్య ఐఐఎస్

నేటి ప్రపంచ దేశాలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఏకైక అగ్రరాజ్యం తన ఆధిపత్యాన్ని చూపించడం లేదు. ఉగ్రవాద సంస్థలు పెరిగిపోయాయి. ఐక్యరాజ్యసమితి మాట ఎవరు వినడం లేదు. ఆయుధ నిల్వలు పెరిగి దేశాలు యుద్ధానికి కాలుదువ్వుతున్నాయి. ఆయుధ స్మగ్లర్లు యుద్ధ బలహీనతలను సొమ్ము చేసుకొంటున్నాయి. ఈ స్థితిలోనే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం రెండు సంవత్సరాల నుండి కొనసాగుతూ ఉంది. మరో రెండు దేశాలు పాలస్తీనీయుల హమాస్ ఉగ్రవాదులు హైతీయులపై దాడులు చేయడంతో పశ్చిమ ఆసియా దేశాలన్నీ ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా యుద్ధంలో పాలస్తీనీయులకు మద్దతుగా చేరాయి. ఇజ్రాయెలు, పాలస్తీనా, సిరియా, లెబనాన్, ఈజిప్టు, ఇరాన్, సౌదీ అరేబియా, ఖతార్‌లు ఇజ్రాయెల్ మీద యుద్ధం చేస్తున్నాయి. ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా, పశ్చిమదేశాలు ఇంగ్లాండు, ఫ్రాన్సులు, మద్దతునిస్తూ తమ నౌకయాన యుద్ధ నౌకలను మధ్యధరా సముద్రం, రెడ్ సముద్రంలో నిలిపాయి. దానితో అమెరికా, ఇరాన్ సౌదీ అరేబియాలతో యుద్ధం చేస్తుంది. ఇన్ని దేశాలు ఇజ్రాయెల్ మీద యుద్ధం ప్రకటిస్తున్నా ఎవరు ఇజ్రాయెల్‌ను ఓడించలేకపోతున్నాయి. లెబనాన్, సిరియా, ఈజిప్టు, సౌదీ అరేబియా, ఖతార్, ఇరాన్‌లు ఎవరుకూడా తమ ఉగ్ర సంస్థలు లెబనాన్, ఐఎస్ఐఎస్, సిరియా, హిజిబుల్లాలు హమాస్, పాలస్తీనా, ఈజిప్టులు, అల్‌ఖైదా, ఖతార్, హౌతీ, సౌది అరేబియా ఉగ్రవాద సంస్థలు కానీ ప్రైవేట్ ఆర్మీలు ఇజ్రాయెల్ మొస్సాద్‌ను ఓడించలేకపోతున్నాయి. ఇజ్రాయెల్ వద్దనున్న ఆయుధాలు మరే దేశం వద్ద లేవు. పెగసాస్ కమ్యూనికేషన్ నెట్‌వర్క్ పనిచేస్తున్న ఇజ్రాయెల్‌కు ఏ నష్టం కలుగకుండా మేనేజ్ చేస్తుంది. జయిషే మహ్మద్ మీద పాకిస్తానీయుల మీద సౌదీ అరేబియా కూడా దాడులు చేసింది. పశ్చిమ ఆసియా ఉగ్రవాద సంస్థల హమాస్ పాలస్తీనాను స్వతంత్ర దేశంగా చేయడానికి కృషి సల్పుతుంది. పాలస్తీనాకు చెందిన గాజా, వెస్ట్‌బ్యాంక్‌ల మీద ఇజ్రాయెల్ మొస్సాద్, ఐడిఎస్‌లు



మిగతా దేశాల దాడులను చాకచాక్యంగా ఎదుర్కొంటుంది. ఇజ్రాయెల్ దేశం 1948 మే 14 నుండి 16సార్లు యుద్ధం చేసింది. కాని ఏనాడూ ఇజ్రాయెల్ ఓడిపోలేదు. ఇజ్రాయెల్ ఏ దేశానికి కానీ, అంతర్జాతీయ సంస్థలకు కానీ తలొగ్గదు. పశ్చిమాసియా దేశాలు ఇజ్రాయెల్‌ను శిక్షించాలని పాలస్తీనా హమాస్‌లకు పూర్తి మద్దతును తెలియచేస్తున్నాయి. ఈ ఉగ్రవాద సంసకు ఆర్థికసహాయం, రాజకీయ మద్దతును ఏ దేశం తెలియచేయడం లేదు. ఒక్కో ఉగ్రవాద సంస్థ వద్ద ఆరు లక్షల డాలర్ల నుండి అరవై లక్షల డాలర్ల నిధులు సమకూర్చుకొన్నాయి. హమాస్ ఉగ్రవాదులు ఈజిప్టు, సౌదీ అరేబియా, లెబనాన్‌లలో తలదాచుకుంటుండగా వారికి హిజుబుల్లా ఉగ్రవాదులు, జయిషే మహ్మద్ ఉగ్రవాదులు తోడ్పడడంతో ఇజ్రాయెల్, లెబనాన్, సిరియా, ఈజిప్టులతో కూడా యుద్ధం చేయాల్సి వస్తుంది.ఖతార్‌కు చెందిన హౌతీ ఉగ్రవాద సంస్థ, సముద్ర దొంగల ముఠా మధ్యధార, రెడ్ సముద్రాలలో ఇజ్రాయెల్‌కు సహాయపడడానికి వచ్చినయుద్ధ నౌకల మీదదాడులు చేస్తూ అమెరికా సైన్యం యుకె సైన్యానికి నష్టం కలిగిస్తున్నాయి. అంతేకాక సూయాజ్ కాలువ నుండి వెళ్లే సరుకుల ఓడలను, ఆయిల్ ఓడలను నిలిపివేసి పశ్చిమ దేశాలలో ఆహారం, ఇంధనం కొరతను సృష్టించుటకు ప్రయత్నిస్తున్నాయి. వీటన్నింటినీ ఇజ్రాయెల్ మొస్సాద్ పసిగట్టి చిత్తు చేస్తుంది. కానీ అప్పుడప్పుడు హౌతీ ఉగ్రవాదులు, హిజుబుల్లా ఉగ్రసంస్థలు గెరిల్లా యుద్ధం చేసి ఇజ్రాయెల్‌కు నష్టం కలిగిస్తున్నాయి.ఇదే అదనుగా తీసుకొని అమెరికా ఇరాన్‌పై యుద్ధం చేస్తూ వారి ఆయుధాలను నాశనం చేస్తుంది. ఖతార్, ఇరాన్, సౌది అరేబియా, రష్యాకు ఆయుధాలను పరోక్షంగా సరఫరాచేస్తూ ఇజ్రాయెల్‌పై దాడులు కొనసాగించేటట్లు చేస్తుంది. పాలస్తీనా, వెస్ట్‌బ్యాంక్‌లలో నీరు, ఆహార పదార్థాల కొరత ఏర్పడి దాదాపు పది మిలియన్‌ల మంది ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. వీరికి యుఎన్ ఫుడ్ సెక్యూరిటీల వారు మందులు, ఆహారాన్ని అందిస్తున్నాయి. ఇజ్రాయెల్ పౌరులు కొంత మంది ఇప్పటికీ హమాస్ వద్ద బందీలుగానే ఉన్నారు. అందువలన ఇజ్రాయెలీలు యుద్ధాన్ని ఆపడం లేదు. ఇజ్రాయెల్‌కు అమెరికాపూర్తి మద్దతును ఇస్తూ ఆయుధాలు, సరుకులు సరఫరా చేస్తూ ఆదుకొంటుంది. పశ్చిమాసియాపై అమెరికా పట్టు సాధించే వరకు ఇజ్రాయెల్‌ను ప్రోత్సహిస్తూ ఉంటుంది.

15-5pg5.qxd:15-5pg5.qxd 1/1/02 5:56 AM Page 1



# 200పైగా విమానాల్లో చోరీలు



## 100రోజుల్లోనే వేలాది కిలోమీటర్లు ప్రయాణం
## దొంగతనాల్లో బయటపడిన నయాట్రెండ్

**న్యూఢిల్లీ, మే 14:** వందరోజుల్లో వేలాది కిలోమీటర్లు ప్రయాణించాడు. చాకచక్యంగా కనెక్టింగ్ విమానసర్వీసుల్లోని ప్రయాణీకులనే టార్గెట్‌చేసుకున్నాడు. విలువైన ఆభరణాలను చోరీచేయడం ప్రారంభించాడు. ఢిల్లీపోలీసులు పట్టుకున్న నిందితుడి వివరాలు చెపుతుంటే ఆశ్చర్యంగా ఉన్నాయి. వందరోజుల్లోనే 200 విమానాల్లో ప్రయాణించి దొంగతనాలుచేసి విలువైన వస్తువులు దోచుకుపోయాడు. కొత్త స్టైల్‌లోని దొంగతనాలను ఢిల్లీపోలీసులు ఒక మహిళ ఫిర్యాదుతో ఛేదించారు. హైదరాబాద్ నుంచి ఢిల్లీకివెళ్లేందుకు ఒక మహిళ విమానం ఎక్కింది. తన బ్యాగ్‌లో ఉన్న ఏడు లక్షల విలువైన ఆభరణాలు చోరీజరిగిందని ఫిర్యాదు చేసింది. అమెరికానుంచే మరో వ్యక్తికూడా ఫిర్యాదుచేసాడు. సుమారు 20 లక్షల విలువైన ఆభరణాలు కేబిన్‌బ్యాగ్ దొంగిలించారని ఫిర్యాదులో వివరించాడు.

పోలీసులు అమృత్‌సర్, ఢిల్లీ, హైదరాబాద్ ఎయిర్‌పోర్టుల్లోని సిసిటివి ఫుటేజిలను పరిశీలించారు. రాజేష్‌కపూర్ అనే వ్యక్తిని ఢిల్లీలోని పహార్‌గంజ్ ప్రాంతంలో అరెస్టుచేసారు. ఢిల్లీ పోలీస్ డిప్యూటికమిషనర్ ఉషా రాంగ్రాణి మాట్లాడుతూ హైలెవల్ ప్యాసింజర్లనే నిందితుడు టార్గెట్‌చేసాడని, ఎక్కువగా కనెక్టింగ్ ఫ్లైట్‌లలో వెళ్లేవారిని ఎంచుకునేవాడని తేలింది. హైదరాబాద్‌నుంచి ఢిల్లీవెళ్లి ఆతర్వాత అమెరికాకు వెళ్లేందుకు ఈమహిళ విమానంలో ఢిల్లీకి వచ్చింది. అలాగే అమెరికా నివాసి వర్జిందర్ జిత్‌సింగ్ ఢిల్లీమీదుగా అమృత్‌సర్‌నుంచి జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌కువెళ్లారు. పెద్దవయసు మహిళాప్రయాణీకులను మాటలతోమచ్చిక చేసుకుని వారి పక్కసీట్లలోనే కూర్చునేవాడు. అనంతరం వారు ఆదమరిచి ఉన్న సమయంలో బ్యాగ్‌లనుంచి విలువైన వస్తువులను దొంగిలించుకుపోయేవాడు. బ్యాగ్‌లను సర్దే నెపంతో విమానంలో తలపై ఉన్న బాక్స్‌ల్లో బాగ్‌లు సర్దుతున్నట్లు నటించి నగలను దొంగిలించేవాడు. ఎయిర్‌లైన్స్‌నుంచి ఈ నిందితుడి ఫోన్ నెంబరు సాధించిన పోలీసులు బోగస్ నెంబరు ఇచ్చినట్లు తేలింది. మరొకరి పేరుతో ఈ సిమ్ ఉంది. ఢిల్లీలోని పహార్‌గంజ్ ప్రాంతంలో రికీ డీలక్స్ గెస్ట్‌హౌస్‌కూడా ఉంది. న్యూఢిల్లీరైల్వేస్టేషన్‌కు సమీపంలోనే ఈ గెస్టు హౌస్ ఉంది. మూడో అంతస్తులో ఈతడు ఉండేవాడు.

పోలీసుల దర్యాప్తులో మని ఎక్ఛేంజి బిజినెస్ నిర్వహించేవాడని, మొబైల్‌రిపైర్‌షాపు కూడా ఉందని తేలింది. ఢిల్లీ, చెన్నై, హైదరాబాద్; ఛండీఘర్, బెంగళూరు, ముంబయి, అమృత్‌సర్ ఎయిర్‌పోర్టులనుంచి వందలాది విమానాలు మారి ప్రయాణాలుచేసేవాడు. గెస్టుహౌస్‌పై దాడిచేసి భారీ మొత్తంలో బంగారం, వెండి ఆభరణాలను రికవరీచేసారు. అనేక సందర్భాల్లో శరద్‌జైన్ అనే జ్యూయెలరీ వ్యాపారికి ఆభరణాలు అమ్మేసినట్లు కూడా అంగీకరించాడు. అంతకుముందు రైళ్లలో దొంగతనాలుచేసేవాడు. పట్టుబడినపుడు మాత్రం సైలెంట్‌గా ఉండేవాడు. ఆ విధానం విఫలం అవుతుండటంతో ఇపుడు విమానాలపై ఫోకస్‌పెట్టి సంపన్న మహిళల నుంచే ఎక్కువ తస్కరించినట్లు తేలింది.

## ప్రధాని మోడీ ఆస్తులు రూ.3.02 కోట్లే!
### నామినేషన్ అఫిడవిట్‌లో వివరాలు వెల్లడించిన ప్రధాని

**న్యూఢిల్లీ, మే 14:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మొత్తం ఆస్తులు అన్నీ కలిపి మూడు కోట్లరూపాయలుగా ఉన్నాయి. ఆయనకంటూ సొంతభూమి, సొంత ఇల్లు, సొంతంగా కారు కూడా లేదు. ఈసమాచారం మొత్తం ఆయన ఎన్నికల అఫిడవిట్‌లోస్పష్టంగా పొందుపరిచారు. వారణాసిలో బిజెపిఅభ్యర్థిగా ఆయన మంగళవారం నామినేషన్ దాఖలుచేసారు. ఎన్నికల అఫిడవిట్‌లో మోడీ తన మొత్తం ఆస్తులు 3.02 కోట్లుగా చూపారు. ఫిక్సెడ్ డిపాజిట్ 2.86 కోట్లు ఎస్‌బిఐలో ఉన్నాయి. చేతిలో ఉన్న మొత్తం నగదు 52,920 రూపాయలుగాఉంది. గాంధీనగర్, వారణాసిల్లో ఉన్న రెండు బ్యాంకు ఖాతాల్లో 80, 304 రూపాయలు నగదు ఉన్నట్లు తేలింది. ప్రధానమంత్రికి ఎన్‌ఎస్‌ఎస్ పత్రాల రూపంలో 9.12 లక్షల రూపాయలు పెట్టుబడులుపెట్టారు. నాలుగు బంగారు ఉంగరాలు 2.68 లక్షల విలువైనవి ఉన్నాయి. ఆయన ఆదాయ వనరులు 2018-19లో 11.14 లక్షలనుంచి ప్రస్తుతం 23.56 లక్షలకు పెరిగింది. ఇక విద్యాపరంగా ప్రధాని తాను ఢిల్లీయూనివర్సిటీలో 1978లో డిగ్రీచేసానని తెలిపారు. గుజరాత్ వర్సిటీ నుంచి 1983లో ఎంఎ పూర్తిచేసినట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు పెండింగ్‌లో లేవని అఫిడవిట్‌లో చూపించారు.

## పతంజలి కేసులో మెడికల్ బోర్డు చీఫ్‌పై సుప్రీం ఆగ్రహం!



**న్యూఢిల్లీ, మే 14:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.ఆర్‌వీ అశోకన్ చేసిన వ్యాఖ్యలపై సుప్రీం కోర్టు తప్పు పట్టింది. భావ ప్రకటన స్వేచ్ఛ కల్పించటంలో తాము అందరికంటే ముందు ఉంటామని మంగళవారం విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు ధర్మాసనం పేర్కొంది.పతంజలి తప్పుదోవ పట్టించే ప్రకటన కేసులో..సుప్రీం కోర్టు విచారణ సందర్భంగా వ్యవహరిస్తున్న తీరుపై ఓ ఇంటర్వ్యూలో అశోకన్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఆయన వ్యాఖ్యలపై జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ అమానుల్లా బెంచ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎందుకంటే పతంజలి నకిలీ ప్రకటన కేసులో అశోకన్ పిటిషన్‌గా ఉన్నాయరని గుర్తుచేసింది. 'మీ (అశోకన్) నుంచి మరింత బాధ్యతాయుతమైన వ్యాఖ్యలు ఆశిచాం. కోర్టు తీర్పుకు సంబంధించి ఇలాంటి వ్యాఖ్యలు చేయటం సరికాదు. ఇలా హఠాత్తుగా మారటానికి కారణం ఏంటి? అని సుప్రీం కోర్టు ధర్మాసనం ప్రశ్నించింది.ఈ విషయంలో సుప్రీం కోర్టుకు అశోకన్ క్షమాపణలు తెలియజేశారు. 'మీరు చేసిన వ్యాఖ్యలపై మీ క్షమాపణలను ఒక వేళ కోర్టు అంగీకరిస్తే.. మిమ్మల్ని కించపరిచారని కోర్టు ఆశ్రయించారు. అలాంటప్పుడు మీకు ఎలాంటి పరీక్ష పెట్టాలి? అని కోర్టు నిలదీసింది. క్షమాపణల అఫడవిట్‌పై కోర్టు అసతృప్తి వ్యక్తం చేసింది. బహిరంగంగా ఎందుకు క్షమాపణలు చెప్పలేదని ప్రశ్నించింది.

'మీరు నిజంగా క్షమాపణల చెప్పాలనుకుంటే మీ అఫిడవిట్‌ను ఎందుకు సరిదిద్దుకోలేదు? ఇంటర్వ్యూ అనంతరం మిమ్మల్ని మీరు ఏ విధంగా సరిదిద్దుకున్నారో చెప్పండ్డి అని ధర్మాసనం ప్రశ్నించింది. 'భావ ప్రకటన స్వేచ్ఛ కల్పించటంలో మేము ముందుంటాము. కానీ స్వీయ నియంత్రణ ఉండాల్సిన సందర్భాలు ఉంటాయి. మీకు నియంత్రణ ఉన్నట్లు ఆ ఇంటర్వ్యూలో మాకు కనిపించలేద్ను అని జస్టిస్ హిమా కోహ్లి అన్నారు. 'న్యాయమూర్తులుగా మేము విమర్శలు ఎదుర్కొంటున్నాం. మేము స్పందించము. ఎందుకంటే మాకు వ్యక్తిగతంగా అహం ఉండదు. మేము ఉన్నతస్థాయిలో ఉన్నాం. మేమ చర్యలు తీసుకోవడానికి అర్హులం. చాలా అరుదుగా మాత్రమే చర్యలు తీసుకుంట్నా అని జస్టిస్ అమానుల్లా అన్నారు. 'మీరు ఇలాంటి వ్యాఖ్యలతో కోర్టు గురించి ఏమి చెప్పలేరు. ఇలాంటి వ్యాఖ్యలే మీ పైనే చేస్తే చేసేవార్ను అని కోర్టు ప్రశ్నించింది.

అశోకన్ సమర్పించిన అఫడవిట్‌ను చాలా చిన్న, ఆలస్యంతో కూడినది కోర్టు పేర్కొంది. ఈ విషయంలో ఊరట కల్పించాలని అశోకన్ తరఫున న్యాయవాది కోరగా జస్టిస్ కోహ్లి స్పందిస్తూ.. మీరు ప్రతిదీ చెప్పడానికి లేదు. అశోకన్ ట్రాప్‌లో చిక్కుకున్నారని భావిస్తున్నారా? అని ప్రశ్నించింది.

ఈ కేసుపై విచారణను సుప్రీం కోర్టు జులై 9వ తేదీకి వాయిదా వేసింది. ఇక పతంజలి నకిలీ ప్రకటన కేసు విషయంలో బాబా రాందేవ్, బాలకృష్ణ ఇప్పటికే రెండుసార్లు క్షమాపణలు తెలిపినా కోర్టు తిరస్కరించిది.

## తీహార్ జైలును పేల్చేస్తామని బెదరింపు!




### సర్వత్రా ఆందోళనలు!

**న్యూఢిల్లీ, మే 14:** ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపులు పెరిగాయి. ఇదే నెలలో నాలుగుసార్లు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు కాల్స్ వచ్చాయి. పాఠశాలలు, ఐజిఐ ఎయిర్‌పోర్టుకి సైతం బెదిరిస్తూ గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్స్ పంపారు. తాజాగా మంగళవారం నగరంలోని నాలుగు హాస్పిటల్స్‌కు బెదిరింపులు వచ్చాయి. సాయంత్రం తీహార్ జైలును పేల్చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు అధికారులకు మెయిల్ పంపారు. ఈ మేరకు జైలు అధికారులు ఢిల్లీ పోలీసులకు సమాచారం అందించారు. బాంబు బెదిరింపుల నేపథ్యంలో ప్రముఖ రాజకీయ నాయకులు ఉన్న ఫెసిలిటీల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఇవాళ ఉదయం నాలుగు ఆసుపత్రులకు బాంబు బెదిరింపు ఈ మెయిల్స్ వచ్చాయని ఢిల్లీ ఫైర్ సర్వీస్ అధికారులు తెలిపారు. జిటిబి హాస్పిటల్, దాదాదేవ్ హాస్పిటల్, హెడ్గేవార్ హాస్పిటల్, దీప్‌చంద్ర బంధు హాస్పిటల్‌కు బాంబు బెదిరింపులు వచ్చినట్లు ఫైర్‌సర్వీస్ అధికారులు తెలిపారు. బెదిరింపుల నేపథ్యంలో అప్రమత్తమైన అగ్నిమాపక దళం, బాంబు డిటెక్షన్ టీమ్, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, స్థానిక పోలీసు బలగాలు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వస్తువులు ఏమీ గుర్తించలేదని హెడ్గేవార్ ఆసుపత్రి భద్రతా అధికారి వికె శర్మ చెప్పారు. ఢిల్లీలో పాఠశాలలు, ఆసుపత్రులు, విమానాశ్రయాలకు బెదిరింపులు రావడం ఇది నాలుగోసారి. మే 12న దాదాపు 20 ఆసుపత్రులకు బెదిరింపులు వచ్చాయి. అదే రోజు ఇందిరాగాంధీ విమానాశ్రయానికి సైతం బాంబు బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. అయితే అవన్నీ తప్పని తేలింది. మే 1న ఢిల్లీలోని వంద పాఠశాలలు, నోయిడాలోని రెండు, లక్నోలోని పాఠశాలలకు సైతం బెదిరింపులు వచ్చాయి. అయితే ఈ వ్యవహారంలో అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల వరుసగా వస్తున్న బాంబుబెదిరింపులతో సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## అవసరమైతే బైడెన్‌ను చంపాలనుకున్నా..
### వైట్‌హౌస్ దాడిలో నేరాన్ని అంగీకరించిన సాయివర్షిత్!

**వాషింగ్టన్, మే 14:** వైట్ హౌస్ పరిసరాల్లోకి ట్రక్కుతో దూసుకొచ్చి దాడి చేసిన కేసులో తెలుగు సంతతి కుర్రాడు సాయివర్షిత్ కుందుల నేరాన్ని అంగీకరించారు. తన లక్ష్యం కోసం అవసరమైతే బైడెన్‌ను చంపాలనుకున్నానని విచారణ చెప్పాడు. గతేడాది అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ వద్ద ఓ యువకుడు ట్రక్కుతో దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో నిందితుడైన భారత్ సంతతి కుర్రాడు 20 ఏళ్ల కుందుల సాయి వర్షిత్‌ను పోలీసులు అరెస్టు చేశారు. తాజాగా అతడు కోర్టులో తన నేరాన్ని అంగీకరించారు. బైడెన్ ప్రభుత్వాన్ని దించి నాజీ సర్కారును తీసుకొచ్చేందుకు తాను కోర్టులో తన నేరాన్ని అంగీకరించాడు. బైడెన్ ప్రభుత్వాన్ని దించి .. నాజీ సర్కారును తీసుకొచ్చేందుకు తాను దాడికి పాల్పడ్డానని చెప్పినట్టు అటార్నీ తెలిపింది. దీంతో ఈ కేసులో అతడిని ఆగస్టు 23న శిక్ష ఖరారు చేయనున్నట్టు యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు వెల్లడించింది.2023 మే 22న ఈ ఘటన చోటు చేసుకుంది. సాయివర్షిత్ అద్దె ట్రక్కుతో వైట్ హౌస్ వద్ద బీభత్సం సృష్టించారు. శ్వేత సౌధంలోకి వెళ్లి అధికారాన్ని స్వాధీనం చేసుకోవడమే లక్ష్యమని నిందితుడు విచారణలో అంగీకరించారు. ఇందుకోసం అవసరమైతే అధ్యక్షుడు జో బైడెన్ ఇతరులను కూడా చంపాలని ముందుగానే ప్లాన్ చేసుకున్నట్లు చెప్పాడు.

ఉద్దేశపూరితంగా ప్రజా ప్రభుత్వానికి హాని చేసేందుకు ఈ ఘటనకు పాల్పడినట్లు విచారణలో రుజువైందని యూఎస్ అటర్నీ తెలిపింది. కోర్టు పత్రాల ప్రకారం.. మే 22 సాయంత్రం మిస్సోరిలోని సెయింట్ లూయిస్ నుంచి సాయి వాషింగ్టన్ డీసీకిచేరుకున్నాడు. అక్కడ ఓ ట్రక్కును అద్దెకు తీసుకుని రాత్రి 9.35గంటల ప్రాంతంలో వైట్‌హౌస్ వద్దకు వెళ్లి సైడ్‌వాక్‌పై వాహనాన్ని నడిపారు. పాదచారులు భయాందోళనకు గురై పరుగులు పెట్టారు. అనంతరం శ్వేత సౌధం ఉత్తర భాగం వైపు భద్రత నిమిత్తం ఏర్పాటు చేసిన ట్రాఫిక్ బారియర్స్‌ను ఢీకొట్టాడు. ఆ తర్వాత ట్రక్కును రివర్స్ చేసి మరోసారి ఢీకొట్టారు. వాహనం నుంచి కిందకు దిగి నాజీ జెండాను పట్టుకుని నినాదాలు చేశారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడి కోసం చాలాకాలం నుంచే ప్లాన్ చేసుకున్నట్లు సాయి వర్షిత్ విచారణలో తెలిపారు. గతేడాది ఏప్రిల్‌లో వర్జీనియాలోని ఓ ప్రవేటు సెక్యూరిటీ సంస్థను సంప్రదించి 25 మంది సాయుధ సిబ్బంది, సాయుధ కాన్వాయ్ కావాలని కోరారు. అది సాధ్యం కాకపోవడంతో ఇతర కంపెనీలను సంప్రదించాడు. ఓ పెద్ద కమర్షియల్ ట్రక్‌ను అద్దెకు తీసుకునేందుకు యత్నించాడు. అవి కుదరకపోవడంతో చివరకు సంస్థ నుంచి చిన్నపాటి ట్రక్కును రెంట్‌కు తీసుకుని దాడికి పాల్పడ్డాడు.

మిస్సోరిలోని ఛెస్ట్‌ఫీల్డ్‌కు చెందిన సాయి వర్షిత్‌ది అమెరికాలోని శాశ్వత నివాసం పొందిన భారత సంతతికుటుంబం. 2022లో మార్క్వెట్ సీనియర్ హైస్కూలు నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ప్రోగ్రామింగ్, కోడింగ్ లాంగ్వేజీలపై పట్టున్న అతడు.. డేటా అనలిస్ట్‌గా కెరీర్‌ను ఎంచుకోవాలని చూస్తున్నట్లు అతడి లింక్డిన్ ప్రొఫైల్ ద్వారా తెలిసింది. కాగా.. నిందితుడిపై ఇంతకు ముందు ఎలాంటి క్రిమినల్ రికార్డ్ లేదని పోలీసులు గతంలో వెల్లడించారు.



## స్వాతి మలివాల్‌పై దాడి నిజమే
### అంగీకరించిన ఆప్ నేత

**న్యూఢిల్లీ, మే 14 :** మద్యం కుంభకోణం కేసుతో సతమతమవుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ మరోసారి వివాదాల్లోకెక్కింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్‌కుమార్ తనపై దాడి చేశారని ఆప్ రాజ్యసభ ఎంపి, ఢిల్లీ మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ స్వాతి మలివాల్ చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. దీనిపై తాజాగా పార్టీ సీనియర్ ఎంపి సంజయ్‌సింగ్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆమెపై దాడి జరగడం నిజమేనన్నారు. స్వాతి చేసిన ఆరోపణలపై సంజయ్ అధికారికి ప్రకటన విడుదల చేశారు. కేజ్రీవాల్ నివాసంలోని డ్రాయింగ్ రూంలో స్వాతి సిఎం కోసం ఎదురుచూస్తుండగా బిభవ్‌కుమార్ అక్కడి వెళ్లాడు. ఆమెతో అమర్యాదగా ప్రవర్తించాడు. దాడి చేశాడు. ఇది తీవ్రంగా ఖండించాల్సిన ఘటన. దీన్ని సిఎం తీవ్రంగా పరిగణించారు. బిభవ్‌పై కఠిన చర్యలు తీసుకుంటారు అని ఆప్ ఎంపి అందులో పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి నివాసం నుంచి ఉదయం తొమ్మిదిన్నర గంటలకు పోలీసులకు ఫోన్‌కాల్ వచ్చింది. కేజ్రీవాల్ సన్నిహితుడు బిభవ్‌కుమార్ తనపై దాడి చేశారని ఓ మహిళ ఫోన్‌లో చెప్పారు. అనంతరం కొద్దిసేపటికి ఎంపి స్వాతి మలివాల్ సివిల్ లైన్స్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. దాడి ఘటనపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలంటే తప్పనిసరిగా వైద్య పరీక్ష నిర్వహించాలని ఆమెకు పోలీసులు వివరించారు. అయిదు నిమిషాల పాటు స్టేషన్‌లో ఉన్న స్వాతి తాను మళ్లీ వస్తానంటూ ఎటువంటి ఫిర్యాదు చేయకుండా వెళ్లిపోయారు అని నార్త్ డిసిపి ఎంకెమీనా విలేకరులకు తెలిపారు. ఈ ఘటనపై బిజెపి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనిపై దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేసింది.

# 'పోల్' పదనిసలు



మంగళవారం వారణాసిలో ప్రధాని మోడీ ర్యాలీలో పాల్గొన్న జెపి నడ్డా, అమిత్‌షా, యోగి ఆదిత్యనాథ్ చంద్రబాబు తదితరులు

## వారణాసిలో ప్రధానిమోడీ నామినేషన్
### ఆఖరి విడతలో జరుగనున్న ఎన్నిక

**వారణాసి, మే 14:** ప్రధాని నరేంద్రమోడీ వారణాసి స్థానానికి తన నామినేషన్ పత్రాలను మంగళవారం దాఖలుచేసారు. వరుసగా మూడోసారి వారణాసి లోక్‌సభ స్థానంనుంచి పోటీచేస్తున్న ప్రధానికి ఈసారి మరింతగా రికార్డు మెజార్టీతో గెలుపొందేందుకు అనువుగా యూపి బిజెపి పావులు కదుపుతోంది. ప్రస్తుత ఎంపి బిజెపి అభ్యర్థిగా నరేంద్రమోడీ జిల్లామేజిస్ట్రేట్ కార్యాలయంలో తన నామినేషన్‌పత్రాలను అందచేసారు. ఏడోదశ ఎన్నికల్లో వారణాసి పోలింగ్‌జరుగుతుంది. శ్వేతవర్ణ కుర్తా,చురీదార్‌లతోపాటు బ్లూజాకెట్‌ధరించి ప్రధాని జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయానికి నామినేషన్ పత్రాలతో వచ్చారు. అంతకుముందు కాలభైరవాలయంలో ప్రధాని పూజలునిర్వహించారు. నామినేషన్‌కు ముందు ప్రధాని దశాశ్వమేధ్‌ఘాట్‌లో ప్రార్థనలుచేసారు. ఆ తర్వాత పెద్ద పడవలో నమోఘాట్‌కు చేరుకున్నారు. కాలభైరవ్ దేవాలయంలోపూజలునిర్వహించి భైరవునికి ఆరతి ఇచ్చారు. గంగా నది ఒడ్డున ప్రధాని గంగా ఆర్తికూడా నిర్వహించారు. గంగాసప్తమి కావడంతో మంచిరోజును పురస్కరించుకుని ప్రధాని పూజలుచేసారు. మొత్తం 25 మంది ఎన్డీయే నాయకులు నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్‌పూరీ తదితరులు వచ్చారు. మహారాష్ట్రముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, మేఘాలయ ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మాలు కూడా ప్రధాని మోడీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్డీయే మిత్రపక్షాలపరంగా టిడిపి చీఫ్ చంద్రబాబునాయుడు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్, లోక్‌జనశక్తి నాయకుడు చిరాగ్‌పాశ్వాన్, ఎన్సీపీ చీఫ్ ప్రఫుల్‌పటేల్,హిందూస్థానీ అవామి మోర్చా చీఫ్ జితేన్‌రామ్ మాంఝి, ఎస్‌బిఎస్‌పి చీఫ్ ఓంప్రకాష్ రాజ్‌భర్; రాష్ట్రీయ లోక్‌మోర్చా ఉపేంద్ర కుష్వాహా, యుపి మంత్రి నిషాద్‌పార్టీ చీఫ్ సంజయ్ నిషాద్; కేంద్ర వాణిజ్యశాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్, పసుపతికుమార్ పరాస్,భూపేంద్ర చౌదరి, ఆర్‌ఎల్‌డీ చీఫ్ జయంత్‌చౌదరి, తమిళ్ మానిల కాంగ్రెస్ జికె వాసన్, పిఎంకె చీఫ్ డా.అన్బుమణి రామ్‌దాస్‌లు జిల్లామేజిస్ట్రేట్ కార్యాలయానికి వచ్చారు. ముందురోజు ఐదు కిలోమీటర్లమేర భారీ రోడ్‌షోను నిర్వహించారు. కాషాయ దుస్తులు ధరించిన మహిళలు ప్రధాని కాన్వాయ్ వెంట నడిచి వచ్చారు. యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, బిజెపి రాష్ట్రచీఫ్ చౌదరి భూపేంద్రసింగ్ తదితరులు వాహనంపై మోడీ వెంట రాగా హర్‌హర్ మహాదేవ్,జైశ్రీరామ్ నినాదాలతో ర్యాలీ మొత్తం దద్దరిల్లింది. వారణాసి వీధులు మొత్తం కాషాయమయం అయిపోయాయి.

2014, 2019 ఎన్నికల్లో మోడీ రికార్డుస్థాయి మెజార్టీతో గెలిచారు. వారణాసి ఎంపి స్థానంలో రోహనియా, వారణాసి నార్త్, వారణాసి సౌత్, వారణాసి కంటోన్మెంట్; సేవాపురి స్థానాలున్నాయి. బిజెపికి, ప్రదానిమోడీకి మంచి పట్టున్న నియోజకవర్గంగా మారిపోయింది. ఈసారి కూడా కాంగ్రెస్ అభ్యర్థిగా యుపి కాంగ్రెస్ చీఫ్ అజయ్‌రాయ్ పోటీచేస్తున్నారు. 2014,2019 ఎన్నికల్లోకూడా అజయ్‌రాయ్ పోటీచేసారు. రెండుపర్యాయాలు మూడోస్థానంలో నిలిచారు. ఈసారి కూడా ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. 2019 ఎన్నికల్లో మోడీ 6,74,664 ఓట్లతో గెలిచారు. 63.6శాతం ఓట్లు సాధించారు. 2014లో మోడీ గుజరాత్‌లోని వడోదర, యుపిలోని వారణాసి స్థానాల్లోపోటీచేసారు. వారణాసిని కొనసాగిస్తూ వడోదరకు రాజీనామాచేసారు.

## కాశీతో పెనవేసుకున్న బంధం: మోడీ భావోద్వేగం

**వారణాసి, మే 14:** నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా నామినేషన్ వేసిన ప్రధానిమోడీ నియోజకవర్గంతో తనకున్న అనుబంధాన్ని సోషల్‌మీడియాలో పంచుకున్నారు. ఈ ప్రాంతంలో తనకు ముడిపడి ఉన్న జ్ఞాప కాలను గుర్తుచేసుకుంటూ ఒక విడియోను షేర్‌చేసారు. కాశీనగరంపై తనకున్న ప్రేమ, గంగానదితో ఏర్పడిన బంధం కాలక్రమంలో ధృఢమవుతూ వచ్చిందని ఈ విడియోలో మోడీ ఉద్వేగపూరితంగా చెప్పారు. ఈ ప్రాంతంలో నిర్వహించినరోడ్‌షోలు, ఆధ్యాత్మిక పర్యటనలు దానిలో మనకు కనిపిస్తాయి. 2014లో నేను కాశీకి వచ్చినపుడు గంగమ్మనది నన్ను ఈ నగరానికి ఆహ్వానించిందన్నట్లుగా అనిపించిందని, ఈపదేళ్లకాలం తర్వాత ఆ గంగమ్మ నన్ను దత్తత తీసుకుందని చెప్పగల నన్నారు. ఈసమయంలో కాశీతో నాబంధం దృఢంగా మారిందని, ఇపుడు ఈప్రాంతం నాది అని ఒక తల్లికుమారుడికి ఉన్న సాన్నిహిత్యంగా తాను ఫీలవుతున్నట్లు మోడీ చెప్పారు. ఒక ప్రజాస్వామ్య దేశంలో ప్రజల ఆశీర్వాదం ఉండాలన్నారు. నామినేషన్‌కు ముందురోజే వారణాసి చేరుకున్న మోడీ యుపి సిఎం ఆదిత్యనాథ్‌తో కలిసి ఆరుకిలోమీటర్లమేర భారీ రోడ్‌షో నిర్వహించారు. తర్వాత కాశీవిశ్వనాథుడి ఆలయంలో పూజలుచేసారు. అనంతరం మంగళవారం తన నామినేషన్ దాఖలుచేసారు. జూన్ ఒకటవ తేదీ ఇక్కడ పోలింగ్ జరుగుతుంది.

## కాంగ్రెస్ లాంటి బలహీన సర్కార్లతో దేశానికి చేటు: ప్రధాని

**రాంచి, మే 14:** కాంగ్రెస్ వంటి బలహీన ప్రభుత్వాలు ఉంటే దేశం కూడా బలహీనపడుతుందని ప్రధాని నరేంద్రమోడీ హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలోభాగంగా ప్రధానిమోడీ మంగళవారం కొడెర్మాలో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ వంటి బలహీన ప్రభుత్వాలు దేశానికి ఎన్నడూ మేలుచేయవని అన్నారు. జార్ఖండ్ ప్రజలు ఇలాంటి బలహీన ప్రభుత్వాలను చూసారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో దేశంలో తీవ్రవాదంపెచ్చుమీరిందని ఆందోళన వ్యక్తంచేసారు.నక్సలిజం దేశానికిచేటుచేయడమే కాకుండా ఎందరోతల్లుల కలలను చిదిమేస్తుందని మోడీ అన్నారు. తప్పుడు పనులుచేయడంలో జార్ఖండ్ ముక్తిమోర్చా, కాంగ్రెస్, విపక్ష ఇండియా కూటమి ఆదర్శప్రాయంగా ఉంటాయని మండిపడ్డారు.

## ఆయనేమన్నా జ్యోతిష్కుడా..?: మోడీపై ప్రియాంక ధ్వజం



**రాయ్‌బరేలి,మే 14:** యుపిలో కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోతుందని ప్రధాని నరేంద్రమోడీచేసిన వ్యాఖ్యలను ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తోసిపుచ్చారు. ప్రధాని ఏమైనా జ్యోతిష్కులా అని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. తాము లోక్‌షభ ఎన్నికల్లో 400స్థానాలకుపైగా సాధించాలనే లక్ష్యంతో ముందుకువెళుతున్నామని, కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఏమాత్రం ఆదరణ లేదని, యుపిలో కాంగ్రెస్‌కనుమరుగవుతుందని ప్రధానిమోడీ చేసిన వ్యాఖ్యలపై ప్రియాంక తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏపార్టీ ఏంచేసిందనేది ప్రజలు అర్థంచేసుకోవాలని అన్నారు. ముందు బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తామేం చేశామో కాషాయ పాలకులు తెలుసుకోవాలని హితవు పలికారు. ఆపై కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు ఏంచేస్తున్నాయనేది అర్థంచేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ కంచుకోటలు రాయ్‌బరేలి, అమేథిలనుంచి పోటీచేస్తున్న రాహుల్‌గాంధీ కిశోరిలాల్‌శర్మ ఘనవిజయం సాధిస్తారని అన్నారు. ఈరెండుస్థానాల్లో బిజెపి అభ్యర్థులు దినేశ్‌ప్రతాప్‌సింగ్, కేంద్రమంత్రి స్మృతి ఇరానిలకు భంగపాటు తపప్పదని అన్నారు.

## బాలివుడ్‌తరహాలోనే రాజకీయాల్లోను రాణిస్తా:కంగనా

**మండి,(హిమాచల్),మే 14:** బాలివుడ్‌లో రాణించిన తాను రాజకీయాల్లోకూడా రాణించగలనని మండి బిజెపి అభ్యర్థి కంగనా రనౌత్ పేర్కొన్నారు. మంగళ వారం ఆమె మండినియోజకవర్గానికిగాను బిజెపి అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను దాఖలుచేసారు. ఈసందర్భంగా కంగనా వెంట ఆమె తల్లి, సోదరి కూడా ఉన్నారు. మండి ప్రజల ప్రేమానురాగాలే తనను ఇక్కడకి రప్పించాయన్నారు. సినిమాల్లో తరహాలోనే రాజకీయాల్లోకూడా తనదైనముద్రవేస్తానని రనౌత్ చెప్పారు. దేశంలో అన్ని రంగాల్లో మహిళలు సత్తాచాటుతున్నారని, మండి మహిళలు సైన్యం, విద్య రాజకీయాల్లో రాణిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక వైఖరితో ముందుకెళ్లడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇక కంగనాకు మద్దతుగా ప్రజలు తరలివస్తున్నారని, ఇక్కడ తమ విజయం ఖాయమని నటి తల్లి ఆశారనౌత్‌పేర్కొన్నారు.

15-5p-6exHMNWJQE.qxd:15-5p-6exHMNWJQE.qxd 1/1/02 6:49 AM Page 1



# ఇవిఎంలలో అభ్యర్థుల భవితవ్యం

## - పోలింగ్ ముగిసినప్పటి నుండి అభ్యర్థులు, పార్టీల నేతల్లో స్తబ్ధత



జగ్గయ్యపేట నుండి ఇవిఎంలను స్ట్రాంగ్ రూమ్స్‌కు తరలిస్తున్న ఎన్నికల నిర్వహణ సిబ్బంది

**జగ్గయ్యపేట, మే 14, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మున్నెన్నడూ లేని విధంగా అంకితభావంతో గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా 'జగ్గయ్యపేట' నియోజకవర్గ పరిధిలో మొత్తం 222 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ గతంలో జరిగిన సంఘటనలతో పోలిస్తే సజావుగానే సాగింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డిల్లీరావు ఆదేశాలతో మంగళవారం ఆర్ఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది ఇవిఎంలను నిమ్రా కళాశాల ప్రాంగణంలోని స్ట్రాంగ్ రూమ్స్‌కు తరలించారు. కాగా జగ్గయ్యపేట పట్టణంలోని చెరువు బజార్‌లో మాత్రమే రెండు ప్రధానపార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. అధికారపార్టీ మున్సిపల్ కౌన్సిలర్ భర్త తన్నీరు నాగేంద్రం తనపై దాడి చేశారని ఆరోపిస్తూ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదును పరిగణలోకి తీసుకుని పోలీసులు కేసు నమోదుచేశారు. అయితే కూటమి టిడిపి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ చిన్న సోదరుడు శ్రీరాం ధనుంజయ ప్రోత్సహించటం వల్లనే దాడి జరిగిందన్న ఫిర్యాదుతో నిందితుల పేర్లలో ధనుంజయ పేరు కూడా పోలీసులు చేర్చారు. జగ్గయ్యపేట ఎన్నికల నిర్వహణ అధికారి జి వెంకటేశ్వర్లు 89.88 శాతం పోలింగ్ జరిగినట్లు ప్రకటించారు. ఒకపక్క నవరత్నాలు, మరోపక్క సూపర్ సిక్స్ పథకాలు, ఇంకో పక్క కరెన్సీ ప్రభావాల మధ్య హోరాహోరీగా జరిగిన ఈ ఎన్నికల్లో విజయం ఎవరిని వరిస్తుందనేది సహజమైన అంతుచిక్కని బేతాళ ప్రశ్నగానే మిగిలిపోయింది. అయితే ప్రభుత్వ వ్యతిరేకతను ఏవిధంగా ఎదుర్కొన్నారనే దానిపైనే అధికారపార్టీ భవితవ్యం ముడిపడి ఉన్నట్లు చెప్పుకుంటున్నారు. కోట్లాది రూపాయలు నేరుగా లిక్విడ్ క్యాష్‌గా పంపిణీ కావటం విశేషం. ఇందులోకూడా వైఎస్ఆర్‌సిపి అగ్రస్థానంలో ఉన్నట్లు వినికిడి. గతంలో గ్రామ సీమల్లో ఓటుకు రూ.500ల నుండి రూ.1 వెయ్యి వరకు నజరానాగా పంచేవారు. ఇప్పుడు ఒకపార్టీ రూ.2 వేలు, మరోక పార్టీ రూ.1,500ల వంతున పంపిణీచేసినట్లు గ్రామీణుల ద్వారా తెలిసింది. ఈదఫా పట్టణంలో రూ.3 వేల నుండి రూ.5 వేల వరకు, స్లమ్ ప్రాంతాల్లో (మురికివాడల్లో)ని కుటుంబాలకు ఫ్యామ్లీ ప్యాక్ కింద మరోక ఫైనల్ ప్యాకేజీ కూడా పటిష్టంగా పోటాపోటీగా పంచినట్లు సమాచారం. పరిశీలకుల అంచనా ప్రకారం రూ.45 కోట్ల నుండి రూ.55 కోట్ల వరకు ప్రధాన పార్టీల అభ్యర్థులకు వ్యయం అయినట్లు ద్వితీయ శ్రేణి నేతలు, నోట్ల పంపిణీ బాధ్యతలు స్వీకరించిన వారి వ్యాఖ్యల ద్వారా తెలుస్తోంది. అయితే పరీక్షలు రాసిన విద్యార్థులు ఫలితాల కోసం ఉత్కంఠభరితంగా ఎదురు చూసినట్లు అభ్యర్థులు, వారి అనుయాయులు నిరీక్షిస్తున్నారు. సహజంగా పోలింగ్ పూర్తయిన తర్వాత లేదా మరుసటి రోజు పోలింగ్ సరళిపై అభ్యర్థులు, ఆయా పార్టీల నేతలు విలేకరుల సమావేశాలు పెట్టి తమ అభిప్రాయాలను వెల్లడించేవారు. ఈదఫా రెండు పార్టీల వారు మౌనం వహించారు. మండుటెండల్లో తిరిగి తిరిగి, ముకుళిత హస్తాలతో ఓట్లు అభ్యర్థిస్తూ, విశ్రాంతి లేకుండా శ్రమించిన అభ్యర్థులు వారి అనుయాయులు పోలింగ్ ముగిసిన అనంతరం సుప్తావస్థలోకి వెళ్ళిపోయారు. పట్టణం గ్రామాల వారీ పోల్ అయిన ఓట్లు, గతం కంటే భిన్నంగా ఓట్లు ఎలా సాధించాం, ఎంత తేడాతో విజయం సాధిస్తాం అనే విషయాలపై తర్జనబర్జన పడుతూ గెలుపు ఆశలతో సేదతీరుతున్నారు. ప్రభుత్వంపైవున్న ప్రజావ్యతిరేకత గాఢతను తగ్గించాం కాబట్టి, ఏవిషయంలో కూడా రాజీపడలేదు కాబట్టి విజయం మనదే అవుతుందన్న ధీమా అధికార పార్టీ వారి నుండి వ్యక్తమవుతోంది. కూటమిలో తెలుగు తమ్ముళ్ళు, జనసేనకులు బాగా కష్టపడగా బిజెపి నేతలను మాత్రం కూటమి అభ్యర్థి పరిమితంగానే ప్రచారంలో వినియోగించుకున్నట్లు తెలుస్తుంది. కాగా 2024 సాధారణ ఎన్నికల్లో ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవటం అభినందనీయమని ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కో-ఆర్డినేటర్, సామాజికవేత్త కర్లపాటి వెంకటశ్రీనివాసరావు అన్నారు. ఓటర్లలో వచ్చిన చైతన్యం ముదావహమని ఆయన హర్షం వ్యక్తంచేశారు.

# ఐటిఐలలో ప్రవేశం కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు: డైరెక్టర్ డాక్టర్ బి.నవ్య

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే14:** వచ్చే విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐలలో వివిధ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్‌లలో ప్రవేశం కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ ఉపాధి, శిక్షణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ బి.నవ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి,అర్హతగల విద్యార్థులు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం పోర్టల్ ఐటిఐడాట్ ఏపీడాట్‌గవ్‌డాట్ఇన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం ఆఖరు తేదీ జూన్ 10వ తేదీలోగా నిర్ధారిం చామన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు పూర్తి చేసే క్రమంలో ఎటువంటి తప్పులు లేకుండా సరిచూసుకుని ఆన్‌లైన్ ద్వారా పంపించాలన్నారు. ఇతర వివరాల కోసం దగ్గరలోని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని ప్రభుత్వ ఉపాధి, శిక్షణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ బి.నవ్య తెలిపారు.



# ఎపిఆర్‌జెసి ఫలితాల్లో తిరుమల విద్యార్థుల హవా

## - ఎంపిసిలో స్టేట్ మొదటి, రెండవ ర్యాంకులు - బైపిసిలో స్టేట్ రెండవ ర్యాంక్ - తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 14, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఏపీఆర్‌జెసి ఎంట్రన్స్ పరీక్షా ఫలితాల్లో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని కాతేరు తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఎంపిసి విభాగంలో మొదటి, రెండవ ర్యాంకులు మరియు బైపిసి విభాగంలో రెండవ ర్యాంకులతో పాటు టాప్‌టెన్‌లో 8 ర్యాంకులను సాధించి అత్యుత్తమ ఫలితాలను అందించారని తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిసి విభాగంలో జే.యశ్వంత్ సాయి స్టేట్ మొదటి ర్యాంకును, బి.ప్రభవ్ తేజ స్టేట్ రెండో ర్యాంకును, బైపిసి విభాగంలో ఎం.మారుతి సత్య శ్రీకర్ స్టేట్ రెండో ర్యాంకును, పివిఎన్ సూర్య ధావన్ ఐదవ ర్యాంకును, బిఎస్ఎస్ భవ్య స్టేట్ ఆరవ ర్యాంకును, ఎంకెఎస్ సాకేత్ స్టేట్ ఆరవ ర్యాంకును, డి.శ్రీవేద్ స్టేట్ ఏడవ ర్యాంకును, సిహెచ్ త్రివేణి స్టేట్ పదో ర్యాంకును కైవసం చేసుకున్నారని తెలిపారు.

రాష్ట్ర స్థాయిలో ఎంపిసి మరియు బైపిసి విభాగాల్లో 1, 2, 2, 3, 4, 5, 6, 6, 7, 7, 8, 9, 10 పదిలోపు 13 మంది, 50లోపు 44 మంది, 100లోపు 72 మంది ర్యాంకులు సాధించారని ఆయన తెలిపారు.

ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ సరోజినీ దేవి, అకాడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపాల్ వి.శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.

# మరో పర్యాయం సిఎంగా జగన్ ప్రమాణ స్వీకారం చేస్తారు : సజ్జల



**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మరో పర్యాయం సీఎంగా జగన్ జూన్ 4 తరువాత ప్రమాణస్వీకారం చేయనున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి దీమా వ్యక్తం చేసారు.మేము ప్రజలను నమ్ముకున్నాం, గెలుస్తున్నామన్నారు.ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఇప్పటికి దింపుడు కల్లెం ఆశలతో వ్యవహరిస్తోందన్నారు.ఎన్ని సీట్లయితే నిర్దేశిత లక్ష్యంగా పెట్టుకున్నామో ఆ దిశలో విజయాలు సాధిస్తామన్నారు.మహిళలు,వృద్దులు అధికంగా పాల్గొన్న ఈ ఎన్నికల పోలింగ్‌లో తమ పార్టీ విజయం ఖాయమన్నారు.ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రభుత్వం ఎంతో శ్రద్దపెట్టిందన్నారు.అనేక చోట్లు టీడీపీ కార్యకర్తలు తమ పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారన్నారు.ప్రజలు ఓటింగ్‌పై ముందుగానే నిర్ణయించుకున్నారన్నారు.దాదాపు మంగళవారం వేకువ జాము వరకు క్యూలైన్లల్లో నిలబడి ఓట్లు వేసారన్నారు.జగన్ వదులుకునే దిశలో ప్రజలు లేరన్నారు.అందుకే కసితో ఓట్లు వేసారన్నారు.గతంలో ఈ ట్రెండ్ ఎప్పుడు లేదని తెలిపారు.సీఎం జగన్ పేదల కోసం చేసిన కృషి ఫలితంగానే వారు ఉప్పెనలా ఓటు వేసేందుకు ముందుకు వచ్చారన్నారు.సీఎం జగన్ ఈ ఎన్నికల్లో ఒక్కటే విజ్ఞప్తి చేసారు.తనపై విశ్వసనీయత ఉంటే.మీకు మంచి చేసానని అనుకుంటేనే ఓటు వేయమని అడిగారన్నారు. తనకు ప్రజలే ప్రచారకర్తలను,లబ్దిదారులే స్టార్ క్యాంపెనయిర్‌లను స్పష్టం చేసారన్నారు.అందుకే జనం తమ ప్రియతమ నాయకుడిని గెలిపించుకోవడానికి పోలింగ్ బూత్‌లకు తరలివచ్చారని తెలిపారు.టీడీపీ ఓటమి భయంతో సంది ప్రేలాపనలు చేస్తుందన్నారు. తమ ఎన్నికల ప్రణాళికను జనం విశ్వసించారన్నారు.నవరత్నాలు ప్లస్‌కు మంచి ఆదరణ ఉందన్నారు.చంద్రబాబు ఎన్నికల ప్రణాళిక ప్రజలను చేరలేదన్నారు.

# నడి రోడ్డుపై హత్యాయత్నం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 14, ప్రభాతవార్త :** అమలాపురం పట్టణంలోని మోబరీ పేట వద్ద మంగా బాలయోగిపై కోం ద్రు కోటేశ్వరరావు కత్తితో హత్యాయత్నంకి పాల్పడ్డాడు. పట్టణంలో ఈ ఘటన జరిగింది. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నడిరోడ్డుపై జరుగుతున్న ఈ సంఘటనలో స్పందించిన స్థానికులు అడ్డుకోవడంతో మంగం బాలయోగి, ఆయన మనవరాలు చొప్పెల గుణశ్రీ స్వల్ప గాయాలతో బయటపడింది. హత్యాయత్నానికి పాల్పడిన కోంద్రు కోటేశ్వరరావుకు స్థానికులు దేహశుద్ది చేశారు. కొంతకాలంగా సమనస గ్రామానికి చెందిన కోంద్రు వెంకటేశ్వరరావు, మంగా బాలయోగి కుటుంబాల మధ్య సరిహద్దు వివాదం నడుస్తోంది. గతంలో కోంద్రు వెంకటేశ్వరరావు భార్యను అమలాపురం కాటన్ పార్కు రోడ్డులో హత్య చేసినట్లు మంగా బాలయోగిపై పోలీసు కేసు నమోదైంది.ఈ పాత కక్ష్యలు నేపథ్యంలోనే ఇప్పుడు ఈ దాడికి దారితీసింది. క్షతగాత్రులను అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు విచారణ చేపట్టారు.మెయిన్‌రోడ్డు మీద రెండు వర్గాల వారు కత్తులతో దాడి చేసుకున్నారనే సమాచారం తెలుసుకున్న అమలాపురం డిఎస్పి ఎం.మహేశ్వరరావు, అమలాపురం టౌన్ సబ్ - ఇన్‌స్పెక్టర్ కిషోర్, సిబ్బంది హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకుని గాయాలతో ఉన్న వారిని స్వయంగా తమ పోలీసు వాహనంలో ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించారు. ఈ సంఘటనపై మానవత్వం చాటుకున్న అమలాపురం డిఎస్పి మహేశ్వరరావు, పోలీసు సిబ్బందిని ప్రజలు అభినందించారు. కాగా విషయం మీద అమలాపురం టౌన్ పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్రంలో భారీగా పోలింగ్ శాతం నమోదు


**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ అనుహ్యంగా జరిగింది.నిన్న 13వ తేది పోలింగ్ ఆరుగంటలకే ముగిసినా క్యూలైన్స్‌లో ఉన్నవారికి ఓటింగ్‌కు అనుమతినివ్వడంతో తేది మారిదాకే పోలింగ్ జరిగింది.14వ తేది ఉదయం 2గంటల వరకు పోలింగ్ సాగింది.ప్రాథమిక సమాచారాన్ని అనుసరించి 81.30శాతం పోలింగ్ జరిగింది.ఇంకా లెక్కలు వేస్తున్నందున ఇది పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి 82శాతం దాటే అవకాశం ఉందని ఎన్నికల అధికారులు తెలుపుతున్నారు.ఆయా జిల్లా పోలింగ్‌శాతాన్ని జిల్లాల వారిగా అప్డేట్ ఎన్నికల అధికారులు వెల్లడివస్తున్నారు.ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్న నివేదికలను అనుసరించి పోలింగ్ శాతం పెరుగుతూ వస్తుంది.ఈ రాత్రి 7గంటల ప్రాంతంలో ప్రాథమికంగా అందుబాటులోకి వచ్చిన సమాచారాన్ని అనుసరించి పోలింగ్ శాతం జిల్లా వారిగా ఇలా ఉంది కోనసీమ అంబేద్కర్ జిలా 83.19శాతం తూర్పుగోదావరి జిల్లా 79.31 శాతం పశ్చిమగోదావరి జిల్లా 81.12శాతం ఏలూరు జిల్లా 83.04శాతం కాకినాడ జిల్లా 76.7శాతం విజయనగరం జిల్లా 80.33శాతం పార్వతీపురం మన్యం జిల్లా 75.24శాతం విశాఖజిల్లా 72.13శాతం శ్రీకాకుళం జిల్లా 74.99శాతం చిత్తూరు జిల్లా 84.87శాతం తిరుపతి జిల్లా 76.73 శాతం కృష్ణాజిల్లా 82.20శాతం ఎన్టీఆర్ జిల్లా 78.76 శాతం గుంటూరు జిల్లా 75,74శాతం అనంతపురం జిల్లా 74.01శాతం వరకు పల్నాడుజిల్లా 72.5శాతానికి పైగా అన్నమయ్య జిల్లా 72శాతానికిపైగా అనకాపల్లిలో జిల్లాలో 75.97శాతం కర్నూలు జిల్లాలో 80శాతం వరకు కడప జిల్లాలో 82.4శాతం వరకు అరకు పార్లమెంటు పరిధిలో 72శాతం వరకు నెల్లూరు జిల్లాలో 78.5శాతం వరకు ఒంగోలు జిల్లాలో 76.5శాతం వరకు పోలింగ్ నమోదైంది. గతంలో పోల్చుకుంటే ఈ పర్యాయం ఎన్నికల్లో రాష్ట్రంలో పోలింగ్ శాతం 5శాతం వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు.కొన్ని జిల్లాలనుంచి ఇంకా ఫైనల్‌గా నివేదికలు పోలింగ్‌శాతాన్ని అనుసరించి రావాల్సివుందని.ఈ రాత్రికే వీటి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

# ఓటేసి,తిరిగి ఇళ్లకు బయలు దేరిన తెలంగాణ సెటిలర్స్

**విజయవాడ,మే14,ప్రభాతవార్తప్రతినిధి:** సొంత ఊరిలో ఓట్లేసెందుకు ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణా సెటిలర్స్‌గా ఉంటూ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన వారు నిన్న పనిపూర్తికావడంతో తిరుగుముఖం పట్టారు. సొంత కార్లు, బస్సులు..ఏ వాహనం దొరికితే అది పట్టుకొని హైదారాబాద్‌కు బయల్దేరారు. హైదరాబాద్ వైపు వచ్చే రహదారుల్లో మంగళవారం వేకువ జాము ఏపీలో జాతీయ రహదారులు,కీలకంగా 65వ జాతీయ రహదారిపై వాహనాలు ఇరుకుఇరుకుగా ముందుకు సాగాయి.వాస్తవానికి పోలింగ్ పూర్త కావడంతో నిన్న 5 గంటల సాయంత్రం నుంచే జాతీయ రహదారులపై రద్దీపెరిగింది. రాత్రంతా ఇదే పరిస్థితి కొనసాగింది.నేటి మధ్యాహ్నం కుడా జాతీయరహదారిపై వాహనాల రద్దీ కొనసాగుతుంది.ఎన్టీఆర్ జిల్లా కీసర,చిల్లకల్లు టోల్‌ప్లాజాల వద్ద సాధారణంగా 24 గంటల వ్యవధిలో 20 వేలకు పైగా వాహనాలు హైదరాబాద్ వైపు వెళ్తుంటాయి.

అయితే నిన్నటి సాయంత్రం 6:30 గంటలకు వీటి సంఖ్య 35 వేలకు పైగా చేరింది. నేడు ఆ సంఖ్య మరింతగా పెరిగింది.నిజానికి పాస్ట్‌ట్యాగ్ ఉంటే వాహనాలు పెద్దగా జాప్యంలేకుండా టోల్‌ప్లాజాల నుంచి ముందుకు సాగుతాయి. అయితే ట్యాగ్ రికార్డయ్యే కొద్ది నిమిషాల వ్యవధిలోనే రద్దీ ఎరుగుతోంది.

# భిన్న సామాజిక వర్గాలనుంచి మోడీకి నలుగురు ప్రతిపాదకులు



**వారణాసి, మే 14:** సార్వత్రిక ఎన్నికల్లో వారణాసి బిజెపి అభ్యర్థిగా ప్రధానినరేంద్రమోడీ మంగళవారం గంగా సప్తమి పుష్యనక్షత్రం కలగలిసిన శుభముహూర్తంలో తన అఫిడవిట్‌పత్రాలు సమర్పించారు. అయితే నామినేషన్‌ప్రక్రియలో మోడీపేరును నలుగురు సామాన్యులు ప్రతిపాదించారు. ఇందుకోసం భిన్న సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులనుప్రధాని ఎంచుకున్నారు. బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన పండిత్ గణేశ్వర్‌శాస్త్రి ప్రముఖ జ్యోతిష్కుడు. అయోధ్యలో కొత్తగా నిర్మించిన భవ్యమందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్టకు ముహూర్తాన్ని నిర్ణయించింది ఆయనే. ఇక రెండో వ్యక్తి వారణాసి పరిధిలోని సేవాపూరి ప్రాంతానికిచెందిన బైజ్‌నాథ్‌పటేల్. ఒబిసి వర్గానికి చెందిన పటేల్‌ఆర్ఎస్ఎస్ కార్యకర్త. సుదీర్ఘకాలంగా జన్‌సంఘ్, బిజెపిలతో కలిసి పనిచేస్తున్నారు. కుర్మీపటేల్ వర్గానికి చెందిన సేవాపురి రోహానియాలో గట్టిపట్టు ఉంది. లాల్‌చంద్ కుశ్వాహా మూడో వ్యక్తిగా బలపరిచారు. ఆయన కూడా ఒబిసి వర్గానికి చెందిన వ్యక్తే. కంటోన్మెంట్ పరిధిలోని సిగ్రా ప్రాంతానికి చెందిన 65 ఏళ్ల కుశ్వాహా సుదీర్ఘకాలంగా బిజెపిలో ఉన్నారు. స్థానికంగా టెక్స్‌టైల్ దుకాణం నడుపుతున్నారు. ఇకనాలుగో వ్యక్తి దళిత సామాజిక వర్గానికి చెందిన సంజయ్ సోంకర్. వాణాసి జిల్లా బిజెపి అధ్యక్షుడుగా ఉన్నారు. ఎస్సీ కమ్యూనిటీలో ఆయనకు మంచి పేరు ఉంది. ఎన్నికల్లో పోటీచేసే వ్యక్తినికొందరు ప్రతిపాదించాల్సి ఉంటుంది. వారు తప్పనిసరిగా అభ్యర్థి పోటీచేస్తున్న అసెంబ్లీ లేదా పార్లమెంటునియోజకవర్గ పరిధిలో నమోదిత ఓటరు అయి ఉండాలి.

నామినేషన్ పత్రాల్లో అభ్యర్థి సంతకంతోపాటుప్రతిపాదకులు కూడా సంతకం చేయాలి. ప్రజాప్రాతినిధ్య చట్టంప్రకారం గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీలనుంచి పోటీచేసే అభ్యర్థులకు ఒక ప్రతిపాదకుడు ఉండాలి. అదే గుర్తింపులేని పార్టీలు లేదా స్వతంత్రులైతే పదిమందిప్రతి పాదించాలి. ఒక అభ్యర్థి గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చు.

# ఎమ్మెల్సీ స్థానాన్ని తిరిగి దక్కించుకునేందుకు బిఆర్‌ఎస్ వ్యూహం

## నేడు తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో అధినేత కెసిఆర్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే14:** నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలను అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై బిఆర్ఎస్ దృష్టి పెట్టింది. దీనిలో భాగంగా బుధవారం తెలంగాణ భవన్‌లో నల్లగొండ,వరంగల్,ఖమ్మం జిల్లాల ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలతో సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖరరావు హాజరై దిశా నిర్దేశం చేయనున్నారు. తమకు సిట్టింగ్ స్థానంగా ఉన్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీని తిరిగి దక్కించుకునే యోచనలో బిఆర్ఎస్ ఉంది. ఈ క్రమంలోనే కెసిఆర్ వ్యూహ రచనకు సిద్ధమయ్యారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఎన్నికైన పల్లరాజేశ్వర్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయం తెలిసిందే. దీంతో ఆయన ఎమ్మెల్సీకి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. కాగా, ఈ నియోజకవర్గంలో 4,61,806 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి, బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి బరిలో ఉన్నారు. ఇండిపెండెంట్‌గా అశోక్(అశోక్ సర్) అనే వ్యక్తి పోటీ చేస్తున్నారు. ఆయన విడుదల చేసిన కరపత్రాలు చర్చనీయాంశంగా మారాయి. ఉప ఎన్నిక జరిగే సెగ్మెంట్ పరిధిలో మొత్తం 12 జిల్లాలు ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే కాంగ్రెస్,బిఆర్ఎస్ అభ్యర్థులు తమ ప్రచారాన్ని మొదలు పెట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఇప్పటికే వివిధ సంఘాలు మద్దతు ప్రకటించాయి. గతంలో ఆయన ఇండిపెండెంట్‌గా పోటీ చేసి రెండో స్థానంలో నిలిచారు. ప్రైవేటు టీచర్లు,టీచర్ల సంఘాలు,యువజన సంఘాలతో అభ్యర్థులు చర్చలు చేస్తూ తమకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తులు చేస్తున్నారు.బిజెపి నుంచి ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి క్రితంసారి పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఆయనకే బిజెపి అధిష్ఠానం మరోసారి అవకాశం కల్పించింది. బిఆర్ఎస్ తరఫున రాకేశ్‌రెడ్డి మొదటిసారి పోటీ చేస్తున్నారు. మొత్తగా కాంగ్రెస్, బిజెపి,బిఆర్ఎస్ అభ్యర్థులు కూడా జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ స్థానంలో స్వతంత్ర అభ్యర్థులతో కలిపి మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈనెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. జూన్ 5న ఎన్నికల కౌంటింగ్ ఉంటుంది. అదే రోజున ఫలితాల వెల్లడి అవుతాయి.

# నిందితుల జాబితాలో ఆప్‌ను చేరుస్తామన్న ఇడి

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి నింది తుల జాబితాలో ఆప్ పార్టీని చేరుస్తామని ఈడీ అధికారులు మంగళవారం నాడు ఢిల్లీ హైకోర్టుకు తెలిపారు. ఇదే జరిగితే దేశ చరిత్రలో ఒక కేసులో ఒక ప్రధాన పార్టీ నిందితుల జాబితాలో చేరడం మొదటిసారి అవుతుంది. ఆప్ నేత, ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా ఈడీ అధికారులు తమ న్యాయవాదులతో కలిసి ఢిల్లీ హైకోర్టుకు పలు విషయాలను వెల్లడించారు. లిక్కర్ స్కాంలో అరెస్టయి ఏడాదిన్నరగా తీహాడ్ జైల్లో వున్న సిసోడియా దాఖ లు చేసిన బెయిల్ పిటిషన్‌పై మంగళవారం ఢిల్లీ హైకోర్టులో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా సిసోడియా తర పున డిఫెన్స్ న్యాయవాది వాదిస్తూ తన క్లయిం ట్‌ను ఏడాదిన్నరగా అన్యాయంగా జైల్లో నిర్బంధించారని వాపోయారు. ఈ కేసుతో సిసోడియాకు ఎలాంటి సంబంధం లేకున్నా ఆయనను అన్యాయంగా అరెస్టు చేయ దంతో పాటు సుధీర్ఘ కాలంగా జైల్లో వుంచారని, ఆయనకు వెంటనే బెయిల్ మంజూరు చేయాలని డిఫెన్స్ న్యాయవాది కోరారు. దీనికి ఈడీ తరపు న్యాయవాదులు బదులిస్తూ లిక్కర్ స్కాంలో సిసోడియా కీలక నిందితుడని, ఆయనకు బెయిల్ ఇవ్వడం సరైందికాదని వారు వాదించారు. ఈ కేసుకు సంబంధించి త్వరలో అనుబంధ ఛార్జిషీట్‌ను దాఖు చేస్తామని, ఇందులో ఆప్ పేరును చేరుస్తామని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. మద్యం కుంభకోణంలో ప్రధాన లబ్దిదారు ఆప్ పార్టీ అని గతంలోనే ఈడీ పేర్కొనడం తెలిసిందే. దీనిపై సుప్రీం కోర్టు స్పందించి అలాంటపుడు నిందితుల జాబితాలో ఆప్‌ను ఎందుకు చేర్చలేదని గత అక్టోబర్ నెలలో ప్ర శ్నించడం విదితమే. దీనిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని అప్పట్లో ఈడీ అధికారులు వెల్లడించగా దీని అనుసారం తాజాగా లిక్కర్ స్కాంలో ఆప్‌ను నిందితుల జాబితాలో చేర్చేందుకు భారీ కసరత్తులు మొదలు పెట్టింది. ఈ స్కాంలో వివిధ వ్యక్తుల నుంచి అందిన వంద కోట్ల రూపాయల ముడుపులను ఆప్ 2022 గోవా అ సెంబ్లీ ఎన్నికల ప్రచారానికి విని యోగించినట్లు ఈడీ ఆరోపించగా ఇప్పుడు ఇందుకు సంబంధించిన సాక్ష్యాలను, ఆధారాలను సేకరించి వీటిని ఢిల్లీ హైకోర్టుకు సమర్పిం చేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే సిసోడియా బెయిల్‌ను ఈడీ తీవ్రంగా వ్యతిరే కిస్తోంది. గోవా ఎన్నికల ప్రచారంలో వెళ్లిన 100 కోట్ల రూపాయల నిధుల విష యంలో సిసోడియా సిసోడియా కీలక పాత్ర వహించినట్లు ఈడీ ఆరోపిస్తూ ఈ క్రమంలోనే ఆయనకు బెయిల్ ఇవ్వరాదని కోరుతోంది.

# ప్రభుత్వ కంపెనీలన్నింటినీ ప్రైవేటీకరిస్తాం:పాక్ ప్రధాని షెహబాజ్

**న్యూఢిల్లీ, మే 14:** దేశంలోని వ్యూహాత్మక కంపెనీలు మినహా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తామని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక సమస్యల నుంచి బయటపడేయటానికి ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించారు. నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలపై సమావేశం నిర్వహించిన అనంతరం ఈ ప్రకటన చేశారు. ఐఎంఎఫ్‌తో దీర్ఘకాలం సాయంపై చర్చించిన అనంతరం ప్రైవేటీకరణ దిశగా ప్రధాని నిర్ణయం వెలువడటం గమనార్హం. ఇప్పటి వరకు తీవ్ర నష్టాల్లో ఉన్న సంస్థలు మాత్రమే పాక్ ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి. ఇక ఐఎంఎఫ్ సుదీర్ఘ కాలంగా ఆ దేశాన్ని ప్రైవేటీకరణ దిశగా నిర్ణయం తీసుకోవాలని ఒత్తిడి చేస్తోంది.

ఈ నేపథ్యంలో ప్రధాని కార్యాలయం నుంచి కీలక ప్రకటన వెలువడింది. లాభాల్లో ఉన్నా నష్టాల్లో ఉన్నా సరే ప్రభుత్వ రంగ కంపెనీలు మొత్తాన్ని ప్రైవేటీక రిస్తాం అని దానిలో పేర్కొన్నారు.

# హోర్డింగ్ కూలిన ఘటనలో 14కు చేరిన మృతులు

**ముంబయి, మే 14:** బలమైన ఈదురు గా లులు ధాటికి ముంబ యిలోని భారీ హోర్డింగ్ ఒకటి కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 14 మంది మృతి చెందారు.ఈ సంఖ్య మరింత పెరగొచ్చని అధికారులు ఆందోళన చెందుతున్నారు. మరో 74 మంది తీవ్రంగా గాయపడ్డారు.ఈ ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలుంటాయని ముంబయి పోలీస్ కమిషనర్ వివేక్ ఫన్సాల్కర్ తెలిపారు. ఇప్పటికే 'ఇగో మీడియా ప్రైవేట్ లిమిటెడ్' యాడ్ ఎజెన్సీ యజమాని భవిశ్ భిండేపై కేసు నమోదు చేసినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. కూలిన హోర్డింగ్ కింద నుజ్జునుజ్జన కార్లలో ఇంకా కొంతమంది చిక్కుకొని ఉండొచ్చని అనుమానిస్తున్నారు. బలమైన ఈదురు గాలుల ధాటికి ఘట్‌కోపర్‌లోని సమతా నగర్‌లో 100 అడుగుల ఎత్తైన ఇనుప హోర్డింగ్‌కు అనుమ తులు లేవని పోలీసులు గుర్తించడం గమనార్హం. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.





## రాష్ట్ర ప్రజలు ప్రజాస్వామ్యాన్ని రక్షించారు

ఎలమంచిలి నియోజకవర్గ కూటమి అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్



8లో

## 22న సింహాచలంలో స్వాతి హోమం



9లో

## రాష్ట్రంలో మళ్లీ ఫ్యాన్ గాలివీచింది

- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ధీమా



8లో

## భీమిలిలో వైసిపి గెలుపు ఖాయం

వైసిపి నాయకుల సమావేశంలో భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి



10లో



సార్వత్రిక ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో అనకాపల్లి కూటమి అభ్యర్థి సిఎం రమేష్ మంగళవారం మాజీమంత్రి దాడి వీరభద్రరావును, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్‌ను గవరపాలెంలోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

- అనకాపల్లి, ప్రభాతవార్త

## వార్ వన్ సైడ్.. వైసిపి విజయం తథ్యం

ఉత్తర నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కెకె రాజు



10లో

## రాష్ట్రంలో కూటమిదే విజయం



9లో

ఓటింగ్‌లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం శుభపరిణామం

వైసిపి ప్రభుత్వానికి మరో కొద్దిరోజుల్లో తగిన గుణపాఠం

ఓటింగ్ శాతం పెరగడంతో వైసిపి నేతల్లో గుబులు

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్

### గెలుపునకు సహకరించిన

## ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు : పల్లా



గాజువాక, మే 14, ప్రభాతవార్త

గాజువాక కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ప్రకటించి, నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి నేడు జరిగిన ఎన్నికల వరకు ప్రజలతో మమేకమై వార్డుల్లో తిరిగి, ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొడుతూ, ప్రజలను మోటివేట్ చేసి, అహర్నిశలు నా గెలుపే లక్ష్యంగా పనిచేస్తూ నా వెన్నంటే నడిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలని జనసేన, బీజేపీ, తెదేపా కూటమి గాజువాక అసెంబ్లీ పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యంగా గత 10 రోజుల నుంచి నన్ను సొంత కుటుంబ సభ్యునిగా భావించి, నా గెలుపే లక్ష్యంగా పనిచేసిన గాజువాక మిగతా 8లో

## భీమిలిలో రికార్డు విజయాన్ని నమోదు చెయ్యబోతున్నాం

-పోలింగ్ సరళిని సమీక్షించిన గంటా శ్రీనివాసరావు



8లో

## 50 కేంద్రాల్లో అర్ధరాత్రి వరకు పోలింగ్

ఓపికతో క్యూలో నిల్చొని ఓటును వినియోగించుకున్న ప్రజలు



8లో



ఎలమంచిలి నియోజకవర్గంలో జరిగిన పోలింగ్ సరళిని పరిశీలించిన వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకుడు రొంగలి జగన్నాథం, తదితరులు

- ఎలమంచిలి, ప్రభాతవార్త

## తొమ్మిది మంది ట్రైనీ ఐపిఎస్‌లకు సత్కారం





9లో

# స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల పటిష్ట భద్రత

ఏర్పాట్లను పరిశీలించిన

పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్







10లో

## చెట్టును ఢీకొట్టిన ఇన్నోవా

ఘటనా స్థలంలోనే ఒకరు మృతి - మరో ఐదుగురికి గాయాలు

చింతూరు మండలం కాటుకపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై ఘటన



9లో

## తెలుగు రాష్ట్రాలకు చల్లని కబురు

- మరికొద్ది గంటల్లో పలు జిల్లాల్లో వర్షాలు - వాతావరణ శాఖ హెచ్చరిక జారీ



8లో

## రాష్ట్ర ప్రజలు ప్రజాస్వామ్యాన్ని రక్షించారు

**ఎలమంచిలి, మే 14, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రజాస్వామ్య రక్షణకు ప్రజలే నడుం బిగించారని ఎలమంచిలి నియోజకవర్గం కూటమి జనసేన పార్టీ అసెంబ్లీ అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. మంగళవారం అచ్చుతాపురం లోనే ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో సుందరపు విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఓటు వేసేందుకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా ఎలమంచిలి నియోజకవర్గంలోని ఎలమంచిలి రాంబిల్లి, అచ్చుతాపురం , మునగపాక ప్రాంతాలలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుని ఎక్కువ పోలింగ్ శాతం నమోదయిందని తెలిపారు. ఎలమంచిలి రూరల్ ప్రాంతంలో అత్యధికంగా ఓటింగ్ నమోదయిందని ప్రజలు మార్పును కోరుకుంటున్నారని జూన్ 4వ తారీఖు మార్పు ఖాయమని తెలిపారు. ప్రజలంతా కూటమి అభ్యర్థుల వెంటే ఉండి తమ ఓటు హక్కు వినియోగించుకోవడం గొప్ప విషయం అన్నారు. మండే ఎండను సైతం లెక్కచేయకుండా పోలింగ్ కేం ద్రాలు ప్రారంభానికి ముందు నుంచే ఓటు వేసేందకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు అన్నారు. స్వచ్ఛందంగా ఓటు వేసేందుకు తరలివచ్చిన మహిళలు ప్రధానంగా యువతకు అని వర్గాల ప్రజలకు ఆయన శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు ఎన్నికల అధికార సిబ్బంది పోలీస్ అధికారులు విశేషమైన సేవలువ అందించారన్నారు. ఎలమంచిలి నియోజక వర్గంలో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఎలమంచిలి నియోజకవర్గాన్ని అన్ని విధాల అబివృద్ధి దశలో పయనించేటట్లు తను కర్తవ్యం నిర్వహిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ శాఖ చల్లని కబురు

**విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త:**

వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాల ప్రజలకు మరోసారి చల్లటి కబురు చెప్పింది. మరి కొద్ది గంటల్లో తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. తెలంగాణలోని వికారాబాద్, సంగారెడ్డి, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, సిరిసిల్ల, పెద్దపల్లి, భువనగిరి జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురవనున్నట్లు తెలిపింది. అలాగే ఏపిలోని విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, ప్రకాశం, అనకాపల్లి జిల్లాల్లో ఈదురు గాలులు, పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఐఎండీ అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే మంగళవారం తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసాయి. హైదరాబాద్ మహానగరంలో కురిసిన భారీ వర్షానికి పట్టణం జలమయమైంది. దీంతో రాష్ట్రంలో వాతావరణం చల్లబడినప్పటికీ మళ్లీ ఎండలు దంచికొట్టాయి.

## భీమిలిలో రికార్డు విజయాన్ని నమోదు చెయ్యబోతున్నాం

**విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త**

భీమిలి నుంచి భారీ మెజారిటీతో గెలవబోతున్నట్లు భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంగా శ్రీనివాసరావు చెప్పారు భీమిలి పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ నియోజకవర్గంలతో పోలింగ్ సరళిని ఆయన సమిక్షించారు. పద్మనాభం ఆనందపురం, భీమిలి జివిఎంసీ వార్డుల వారీగా పోలింగ్ ఏజెంట్లు ముఖ్య నాయకులతో మెజారిటీ గురించి ముఖాముఖిగా చర్చించారు. అనంతరం గంటా మాట్లాడుతూ 2014లో తనకు వచ్చిన 37,500మెజారిటీతో రికార్డును 2024ఎన్నికల్లో బ్రేక్ చేయనున్నానని ప్రకటించారు. సిటీ గ్రామీణ ప్రాంతాలు రెండిటిలో ఊహించన దానికంటే ఓటర్ల నుంచి మంచి స్పందన వచ్చిందని కూటమి అత్యధిక స్ధానాలతో ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని తెలిపారు. మోడీ నాయకత్వం చంద్రబాబు విజన్ పవన్ కళ్యాణ్ చరిష్మా వైసీపీ ప్రభుత్వంతో పాటు అధికార పార్టీ అభ్యర్థి పట్ల తీవ్ర వ్యతిరేకత, తన పట్ల సానుకూలత అన్నీ కలిపి భారీ మెజారిటీకి కారణమవుతున్నాయని వెల్లడించారు రాష్ట్రంలో నమోదైన భారీ పోలింగ్ కూటమి ఘన విజయానికి సూచిక అని వైసీపీ ఈ సారి రెండెంకల స్ధానాలు కూడా దక్కవని పేర్కొన్నారు. జూన్ 4న జగన్మోహన్‌రెడ్డి రాజీనామా జూన్ 9న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం ఖాయమన్నారు. అధికార పార్టీ చాలాప్రాంతాల్లో కవ్వింపుచర్యలకు పాల్పడినప్పటికి పార్టీ శ్రేణులు సంయమనం పాటించి ఎన్నికలను శాంతియుతంగా జరగడానికి సహకరించారని ప్రశంసించారు. మొదటినుంచి కోరుతున్నట్లు రాష్ట్ర మంతా రీసౌండ్ వచ్చే మెజారిటీ ఇస్తున్నందుకు ఓటర్లకు టిడిపి నేతలు కార్యకర్తలు మిత్రులు శ్రేయభిలాషులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి భీమిలి ఇంచార్జి కోరాడ రాజబాబు జనసేన నాయుడు శాఖారి శ్రీనివాస్, బీజేపీ ఇంచార్జి రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మళ్లీ ఫ్యాన్ గాలి వీచింది

**విశాఖపట్నం,మే 14 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఆయన లాసన్స్ బే కాలనీలో గల వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అంతా వైసీపీ ఫ్యాన్ గాలి వీచిందని అని ధీమా వ్యక్తం చేశారు. జగన్ సంక్షేమం , అభివృద్ధి చేశారని రాష్ట్రంలో మహిళలు 74 శాతం మంది పలు పథకాల్లో లబ్ధి పొందారని చెప్పారు. తిరిగి వైసీపీకే పెద్ద ఎత్తున ఓట్లును ఓటర్లు వేశారని అయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జగన్ పది కాలాలు వుండాలని అని - తీర్పు చెప్పారు. టీడీపీ ఎన్నో అబద్దాలు చెప్పిందని మోసాలు చేసిందన్నారు. పథకాలు ఆపించారని అని మండి పడ్డారు. ఏ నాయకుడు అయినా ప్రజా జీవితంలో నిజాయితీ ముఖ్యమని ఈ ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ విజయం సాధించిన తరువాత విశాఖలో సీఎంగా జగన్ ప్రమాణస్వీకారం చేస్తారని తెలియజేశారు. విశాఖ అభివృద్ధికి కట్టుబడి వున్నామని కూటమి ప్రలోభాలకు లొంగకుండా ప్రజలు వైసీపీ కి ఓట్లు వేశారని అన్నారు. కూటమి ఈ ఎన్నికల్లో సామదాన దండోపాయాలు సృష్టించారని చివరకు టీడీపీ కుట్రలు పన్ని తాను వైసీపీ కి రాజీనామా చేస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. దీనిపై సీపీకి ఫిర్యాదు చేశారని స్పష్టం చేశారు. జగన్ చేసేదే చెప్పుతారని రైతులు , పేదలు సంక్షేమం కోసమే సీఎం జగన్‌పని చేశారని రాష్ట్రంలో ప్రజలు తాను మంచి చేశానని నమ్మితేనే ఓటు వేయండి అని చెప్పిన ఏకైక సీఎం జగన్ అని తెలియజేశారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీ అవినీతి నిర్మూలనకు సచివాలయం వ్యవస్థ తీసుకువచ్చారని గుర్తు చేశారు. దేశానికే వాలంటీర్ వ్యవస్థ దిక్సూచి అని అభివర్ణించారని రానున్న రోజుల్లో కూటమి ఎంత రెచ్చ గొట్టినా వైసీపీ శ్రేణుల సంయమనం పాటించాలని సూచించారని తెలిపారు. టీడీపీ దే కూటుంబ పాలన అని బదులిచ్చారని ఈవిఎం లమీద కూటమి ఎంపి అభ్యర్థి భరత్ అవగాహన లేకుండా వ్యాఖ్యాలు చేశారు అని ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ కు ఉన్న నమ్మకమే వై నాట్ 175 అన్న నినాదం సరైనదే అని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ కి వైసీపీ గతంలో అంశాల వారీగా మాత్రమే మద్దతు ఇచ్చిందని ఒక ప్రశ్నకు సమాదానంగా స్పష్టం చేశారు. వైసీపీ పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ గత 35 రోజులుగా ఎన్నికల ప్రచారం చేశామని ఈ ఎన్నికల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం చైతన్యానికి చిహ్నం అన్నారు. ఇది శుభపరిణామం అని ఈ ఎన్నికల్లో సీఎం జగన్ విజయంఖాయం అన్నారు. వైసీపీ మేనిఫెస్టో ద్వారా ఇచ్చిన హామీలు అమలుకి వైసీపీ కట్టుబడి వుందని ఆమె స్పష్టం చేశారు. వైసీపీ విశాఖ పార్లమెంటు అధ్యక్షుడు కోలా గురువులు మాట్లాడుతూ సీఎం జగన్ నాయకత్వంలో పథకాలు అమలు చూసిన ప్రజలు తిరిగి జగన్ నే కోరుకుంటున్నారని ఎన్నికల్లో ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేశారని అని తెలిపారు. జూన్ 4న వైసీపీ విజయం ఖాయమని అన్నారు. మీడియా సమావేశంలో ఎస్. కోట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడు బండి శ్రీనివాసరావు , తదితరులు పాల్గొన్నారు.

## గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

7వ పేజీ తరువాయి..

నియోజకవర్గం బీజేపీ, జనసేన నేతలకు కార్యకర్తలకు, మహిళలకు, తెదేపా వార్డు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు ఇన్‌చార్జులు పార్టీ సీనియర్ నాయకులు, సోషల్ మీడియా సిబ్బంది, కార్యకర్తలు, యువత, అభిమానులు, పత్రిక విలేకరులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రజలు అందరికీ ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ ఎన్నికల్లో సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పొరపాట్లు ఉంటే పెద్ద మనసుతో క్షమించాలని వేడుకున్నారు. తాను తప్పక విజయం సాధిస్తానని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తారని అన్నారు.


## 50 కేంద్రాల్లో అర్ధరాత్రి వరకు పోలింగ్

**విశాఖపట్నం,మే 14 ప్రభాతవార్త**

విశాఖలో సోమవారం రాత్రి 10.30 గంటలు దాటిన తర్వాత కూడా పోలింగ్ కొనసాగింది. మొత్తం 1991 పోలింగ్ కేంద్రాలు ఉండగా 1,716 కేంద్రాల్లో నిర్దేశ సమయం 6 గంటలకే పోలింగ్ ముగిసింది. మిగిలిన 275 275 కేంద్రాల్లో 50 తప్ప మిగితా బోట్ల రాత్రి 10 గంటలకు ఓటింగ్ ముగిసింది. 50 కేంద్రాల్లో అర్ధరాత్రి వరకు కొనసాగింది. రాత్రి 7 గంటలకు వర్షం పడడంతో ప్రక్రియకు ఆటంకం కలిగింది. 8 గంటలకు వర్షం తగ్గిన తర్వాత తిరిగి కొనసాగించారు.



# అత్యంత రమణీయం.. భీమునిపట్నం..



**విశాఖపట్నం, ప్రభాతవార్త**

భీమునిపట్నం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం జిల్లా, మహా విశాఖ నగరపాలక సంస్థ చెందిన పట్టణప్రాంతం. విశాఖపట్నం నగరపాలక సంఘంలో విలీనం కాక ముందు భారతదేశంలో ఇది రెండవ పురపాలక సంఘం (మునిసిపాలిటీ) ఆంధ్రప్రదేశ్‌లోని మొట్టమొదటి పురపాలక సంఘం. (భారత దేశంలో మొట్టమొదటి



మునిసిపాలిటీ గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ నగరం). ఇప్పటికి కుడా పూర్వపు మునిసిపాలిటీ కార్యాలయం పెంకులతో నిర్మించబడి ఉంది. ప్రాంతీయులు ఈ గ్రామాన్ని భీమిలి అని పిలుస్తారు. భీమిలి విశాఖపట్టణానికి 24 కి.మీ. దూరంలో విశాఖ - భీమిలి బీచ్ రోడ్డుపై చివరన ఉంది. భీముని పట్టణం పశ్చిమం వైపు ఎత్తుగా ఉండి క్రమంగా తూర్పు వైపు సముద్రతీరానికి వచ్చేటప్పటికి పల్లం కావడం వల్ల పశ్చిమం నుండి తూర్పుకు సముద్రతీరం వైపు చూస్తే కనిపించే పకృతి దృశ్యం అత్యంత రమణీయంగా ఉంటుంది. ఈ పట్టణంలోని లాటిరైటు శిలలపై ప్రాచీనమైన బౌద్ధకేత్రం




పావురాళ్ళకొండ ఉంది. ఈ కొండ దిగువన తూర్పునకు నరసింహ స్వామి దేవాలయం ఉంది. ఇంకో విశేషం ఇక్కడ ఇప్పటికీ డచ్ వారి వలస స్ధావర అవశేషాలు ఉన్నాయి. భీమిలీ బీచ్ లోతు ఉండదు కాబట్టి ఈత కొట్టడం క్షేమదాయకం.

### చరిత్ర..

బుద్ధుని అవశేషాలలోని ఎనిమిదవ భాగం భీమిలి సమీపంలోని



తిమ్మాపురం బావికొండ బౌద్ధకేత్రంలో లభ్యమైందట. 1641వ సంవత్సరంలో హైదరాబాదు నవాబు మహమ్మద్ కులీకుతుబ్ షా నుండి అనుమతి పొందారు డచ్ దేశస్థులు. 1754లో జరిగిన మరాఠీ దాడుల్లోనూ, 1781లో ఫ్రాన్స్, బ్రిటన్‌ల మధ్య జరిగిన యుద్ధంలోనూ డచ్‌కోట పాక్షికంగా ధ్వంసమైంది. 1825లో భీమిలి రేవు పట్టణం బ్రిటిష్‌వారి వశమైంది. 1854లో రిప్పన్ కంపెనీని ప్రారంభించారు.యాత్రా చరిత్ర, రచయిత మండపాక పార్వతీశ్వర శాస్త్రి తన గ్రంథంలో.... పుట 6లో భీముని పట్నం గురించి ఇలా వ్రాసి యున్నారు. సముద్రతీరమందు భీముని పట్టణమున్నది.



ఇందులో మునసబు వగైరాల ఖచేరీలున్నవి. దొరలు సైతమున్నారు. రేవుస్థలమైనందున ధనిక వర్తక భూయిష్టమైయున్నది. ఇది కొండదిగువనున్నందున నిమ్నోన్నతముగా నున్నది. భీమిలి



ఆకర్షణలు... భీమిలి సాగరతీరం వద్ద పడవలు.. పావురాళ్ళకొండ బౌద్ధ విహారం వద్ద రాతిలో తొలచబడిన తొట్లు.. భీమిలి బీచ్‌లో జీవ సందీప్తి (బయోల్యూమినిసెన్స్) కారణంగా వెలుగులీనుతున్న కెరటాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి.

పావురాళ్ళకొండ లేదా పావురాళ్ళబోడు భీమునిపట్నం వద్ద నరసింహస్వామి కొండగా ప్రసిద్ధమైన కొండ స్థానికనామం. ఈ కొండ సముద్రమట్టానికి 150 మీటర్ల ఎత్తున ఉంది. పావురాళ్ళకొండ, ఆంధ్ర ప్రదేశ్ బౌద్ధమత క్షేత్రాల్లో అవశేషపు ధాతువుల దొరికిన ముఖ్య క్షేత్రం, ఇక్కడ బౌద్ధ విహారం యొక్క శిథిలాలు ఉన్నాయి. ఇక్కడ క్రీ.పూ మూడవ శతాబ్దం నుండి సా.శ. రెండవ శతాబ్దం వరకు జనవాసాలు ఉండి ఉండవచ్చని అంచనా. ఉత్తర తీరాంధ్రలోని అతిపెద్ద బౌద్ధ విహార క్షేత్రాల్లో ఇది ఒకటి. ఈ కొండపై నున్న క్షేత్రంలో హీనయాన బౌద్ధం ప్రభవించి ఉండవచ్చు.



### పావురాళ్లకొండపైన ఉన్న భీమిలి నరసింహస్వామి ఆలయం..

1226 శాలివాహన శకంలో ఈ దేవస్థాన పునరుద్ధరణ మింది రామ రమజోగి చేత జరిగింది. ఆ తరువాత ముగుగప్ప శెట్టి, అలగప్ప శెట్టి స్వామి వారికి కాంస్య కవచాన్ని బహుకరించారు. నారాయణుని దశావతారాలలో నర, మృగ మిశ్రమ రూప అవతారం ఇదొక్కటే. మన రాష్ట్రంలో నారసింహ మూలక్షేత్రాలు, 32 క్షేత్రాల పరంపరలో, చివరిదిగా విరాజిల్లుతున్న క్షేత్రం, భీమునిపట్నంలోని ప్రహ్లాద వరద శ్రీకాంత నృసింహస్వామి దివ్యసన్నిధి. లక్ష్మీనారాయణ స్వరూపంగా



నృసింహుడు అలరారే ఈ దేవస్థానంతోపాటు, భీమసేన ప్రతిష్ఠిత భీమేశ్వరాలయం గూడా ఇక్కడే ఉంది. 16-18 శతాబ్దాల మధ్య ఐరోపా ఖండం వారు భారతదేశానికి వర్తకం చేసుకోవడానికి వచ్చిన భాగంగా భీమిలిలో డచ్ వారు దిగారు. 1624 డచ్ వారు ఇక్కడ మొదట వలస వచ్చినప్పుడు ప్రాంతీయులకు డచ్ వారికి మధ్య ఘర్షణలు జరిగాయి. ఆ ఘర్షణలలో 101 మంది డచ్ సైనికులు 200 మంది ప్రాంతీయులు మరణించారు (విశాఖ శాసనాల వల్ల తెలుస్తోంది). ఆ తరువాత ప్రాంతీయులకు డచ్ వారికి సంధి కుదిరి వర్తకం చేసుకోవడానికి 1661లో 4కొమంలతో ఒక కోట 234ఏ400 వైశాల్యంతో నిర్మించుకొన్నారు. ఈ కోట ఇప్పుడు శిథిలమై పోయి అవశేషాలు మిగిలాయి. ఈ కోటలో గడియార స్తంభం, టంకశాల ఉన్నాయి. పట్టణ మధ్యలో ఉన్న ఈ గడియార స్థంబాన్ని ప్రతి పర్యాటకుడు దర్శించి తీరాలి...

### భీమిలి సాగరతీరం...



1855-1864 సంవత్సరాల మధ్య ఈ చర్చి నిర్మాణం రాయి రెవరెండు జాన్ గ్రిఫిన్స్ ద్వారా అప్పటి జిల్లా కలక్టరు, జిల్లా మెజిస్ట్రేటు రాబర్ట్ రీడ్ ఆధ్వర్యంలో జరిగింది. తరువాత 17-3-1864 న భిషప్ గెల్ చేత ఈ చర్చి తెరువబడింది. ఈ చర్చి నిర్మాణ



శైలి, లోపలి వస్తువులు, తూర్పు కిటికి మీద ఏసుక్రీస్తుని శిలువ వేస్తున్న సంఘటను చిత్రించిన విధానం చాల విశేషంగా ఉంటుంది. ఈ చర్చిలో ఎంతో కాలం ముందు నిర్మించిన పాలరాతి శిల్పాలు నేత్రానందాన్ని అందిస్తాయి. పట్టణానికి పశ్చిమంగా నిర్మించబడిన ఈ శ్మశానవాటిక డచ్ వారి ఈ పట్టణంలో నివసించారని చెప్పడానికి, వారి జీవితం ఇక్కడే పూర్తి చేసారని చెప్పడానికి ఋజువు. ఈ శ్మశానంలో వారిని ఖననం చేసిన ప్రదేశంలో వారి మరణానికి కారణాలను తెలుపుతూ రాతి ఫలకాలు ఉన్నాయి. ఈ అతిథి గృహం చిట్టివలస జూట్ కర్మాగారం ఆధీనంలో ఉంది. పూర్వం ఈ అతిథి గృహంలో ఇంపీరియల్ బ్యాంకు ఉండేది. ఆ తరువాత ఈ గృహాన్ని చిట్టివలస ఝూట్ మిల్లు వారు దత్తత



తీసుకొని ఈ గృహం చెక్కు చెదరకుండా కాపాడుతున్నారు. ఈ పట్టణ వైభవాన్ని చెప్పడానికి ఈ అతిథి గృహం ఒక తార్కాణం. భీమిలి దర్శించడానికి వచ్చిన ప్రతి సందర్శకుడు ఈ అతిథి గృహాని



చూసి తీరవలసిందే. మునిసిపాలిటీ సత్రం రెండు రాళ్లపై మద్రాసు పెంకులతో కట్టబడింది... పురపాలక సంఘ కార్యాలయము, నౌకాశ్రయ రవాణా కార్యాలయం ఒకే సముదాయములో ఉన్న ఈ



రెండు భవనాలు ఇక్కడి నౌకాశ్రయము యొక్క ఎగుమతులు, దిగుమతుల పూర్వవైభవాన్ని గుర్తు చేస్తాయి. ఈ విశాల భవనాలలో ఎత్తైన పైకప్పుతో ఇక్కడ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది.



### భీమిలి దీపస్తంభం..

కాకినాడకు శ్రీకాకుళానికి మధ్య నిర్మించబడిన ఎనిమిది దీప స్తంభాలలో (లైటు హౌసు) ఇది ఒకటి. ఈ దీప స్తంభం 18వ శతాబ్దపు భీమిలి నౌకాశ్రయ వైభవాన్ని తెలుపుతుంది. పట్టణ ముఖ్య రహదారిపై ఉన్న దేవాలయ సముదాయంలో ఉన్న ప్రాచీన దేవాలయం



1170 శాలివాహన శకంలో ఈ ఆలయ నిర్మాణం జరి గింది. దీనికి అనుబంధంగా చోళేశ్వరాలయం చోళులచే నిర్మించబడింది.

### చేరుకొను విధానం..

భీమిలీ నుండి విశాఖకు తరచూ, ఆర్.టి.సి. సిటి బస్సులు 999, 900 టి, 900 కే నడుస్తుంటాయి. 24 కి.మీ.ల పొడవున్న ఈ బీచ్ రోడ్డు భారతదేశంలోని పెద్ద బీచ్ రోడ్డులలో ఒకటిగా చెబుతారు. ద్విచక్రవాహనాల పైన కూడా విశాఖ నుండి భీమిలికి చేరు కొవచ్చు. విశాఖ నుండి తరచు అద్దె కారులు అందుబాటులోవుంటాయి.



# యువత పెద్ద సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనడం

## ప్రజలు ప్రస్తుత ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో వున్నారు-తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్



విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త

యువత పెద్ద సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనడం ప్రజలు ప్రస్తుత ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతో భారీగా పోలింగ్ కేంద్రాలను తరలిరావడం తదితర పరిణామాలు తెలుగుదేశం పార్టీ జనసేన, బీజేపీ విజయాన్ని సూచిస్తున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ తెలిపారు మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటనలో రాష్ట్రంలో దాదాపు 125నుంచి 140అసెంబ్లీ సీట్లు కూటమి గెలుస్తుందని 20నుంచి 23పార్ల మెంటు స్థానాలు గెలుస్తామని తెలిపారు. విదేశాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి లక్షల సంఖయయలో ఓటర్లు రావడం తమకు శుభపరిణామమని, ఐదేళ్ళుగా రాష్ట్రంలో అస్తవ్యస్తపాలనతో విసిగి పోయిన ప్రజలు కూటమి వైపు మొగ్గుచూపారని తెలిపారు ప్రజా స్వామ్యాన్ని తిరిగి రక్షించుకోవాలానే దృక్పధంతో ఉదయంనుంచి భారీ సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలిరావడం ఎంతో ఆనందంగా ఉందని విశాఖ పరిదిలో వార్ వన్‌సైడ్ అని కూటమి అభ్యర్ధులదే విజయమని తెలిపారు. స్వచ్చందంగా నిర్భయంగా ఓటు వేసిన ఓటరు మహాశయులకు నజీర్ కృతజ్ఞతలు తెలిపారు.

# పెదగదిలిలో మజ్జిగ పంపిణీ

ఆరిలోవ, మే 14, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు పెదగదిలి శ్రీ కృష్ణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళ వారం కడుపు కోట్ల అప్పారావు ప్రథమ వర్ధంతి సందర్భంగా మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం పాదచారులకు, వాహనదా రులకు చల్లటి మజ్జిగను అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండే ఎండల్లో ప్రజలు దాహం తీర్చేందుకు ఇటువంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం శుభపరిణీయ మన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలపైనే 'భారం'..అందుకున్న నేతలు'దూరం'..!

## పోలింగ్‌రోజు శిబిరాలవద్ద కానరాని ఆర్దిక'రాయుళ్లు'

కొయ్యూరు, మే14, ప్రభాతవార్త



జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో హడావుడి చేసిన కొన్నిరా జకీయపార్టీల నేతలు, తీరా పోలింగ్ రోజున మాత్రం దూరమై, ఆ భారం కార్యకర్తలపైనే మోపినట్టు కనబడింది. సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు నియోజకవర్గానికి సంభందించి వైసి పి, టిడిపి తదితర పార్టీలకు చెందిన అభ్య ర్ధుల 'ఆర్ధిక' సహాయసహకారాలతో నామినేషన్ ప్రక్రియ నుండి నామినేషన్ ముగిసేవరకు కొంతమంది నేతలు ఎంతో హడావుడి చేసారు. ఈ హడావుడి అంతా ఆయా పార్టీలను గెలిపించుకోవడా నికని ఆ పార్టీల కార్యకర్తలు భావించారు. కానీ అభ్యర్థులనుండి అందుకోవడానికని మాత్రం గుర్తించలేక పోయారు. తీరా పోలింగ్‌రోజు వచ్చేసరికి ప్రధాన పార్టీలకు చెందిన అందుకున్న కొందరు నేతలు ఎక్కడా బయట కనబడలేదు. దీనితో చేసేదిలేక కార్యకర్తలే తమపై భారం వేసుకుని ఓటరులను పోలింగ్‌కేంద్రా లకు రప్పించడం దగ్గరనుండి వారికి ఓటరుస్లిప్‌లు అందించడం, పోలింగ్‌కేంద్రాలలోనికి పంపించడం, అటుపై ఓటేసి బయటకు వచ్చిన ఓటర్లకు తాగునీరు అందించడంవంటి మంచిచెడ్డలను చూసే భారాన్ని మోసారు. పోలింగ్‌రోజు ముఖ్యభూమిక పోషించాల్సిన కొందరునేతలు మాత్రం ఆ దరిదాపులకు రాలే దు. దీనికి కారణం వారు 'అందుకున్న' దాంట్లోది ఖర్చుపెట్టాల్సి వస్తుందనే భయమే. దీనితో పోలింగ్ రోజు కొన్ని గ్రామాల్లో ప్రధానపార్టీలకు చెందిన శిబిరాలవద్ద కనీస తాగునీరు కూడా కరువైంది. గ్రామాల్లో ఉండిపోయిన వృద్ధులను, అనారోగ్యంతో బాధపడుతున్న ఓటర్లను పోలింగ్‌కేంద్రాలకు రప్పించడానికి ఆ నేతలు కనీసచర్యలు కూడా తీసుకోలేదు. ఈ కారణంగానే పోలింగ్ శాతం కూడా గణనీయంగా తగ్గిందన్న వాదనలు కూడా వినబడుతున్నాయి. తమపార్టీల గెలుపుకోసం ప్రత్యర్థిపార్టీల ఎత్తులకు పైఎత్తులు వేయడంలో నిమగ్నమై ఉండాల్సిందిపోయి ఇటువంటి నేతలు ఇందుకు భిన్నంగా తమ స్వపార్టీలోని అభ్యర్థులనుండి తమపార్టీనేతలే ఎవరెంత అందుకున్నారు? అనే లెక్కలువేయడం లోనే నిమగ్నమయ్యారన్న విమర్శలు వినబడుతున్నాయి. ఇటువంటి ఆర్థికనేతల వైఖరితో విసిగిపోయిన కార్యకర్తలు చేసేదిలేక వారే పోలింగ్‌రోజు భారాన్ని తమ భుజాన వేసుకోక తప్పలేదు.

# 'మార్పు'కై మారారు..సంక్షేమం కోరారు..!

## ఓటింగ్‌సరళిపై కూటమి,వైసిపి-ఎవరి అంచనాలు వారివే

కొయ్యూరు, మే14, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈనెల13న జరిగిన పోలింగ్‌సరళి రాష్ట్రంలో 'ప్రజలు అధికారమార్పు' ను కోరుకుంటున్నారంటూ టిడిపి, జనసేన, బిజెపినేతలు అంచనాలు వేస్తుండగా, ప్రజలు మరలా సంక్షేమప్రభుత్వాన్ని కోరుకుంటున్నారంటూ వైసిపినేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. సోమవారం జరిగిన పోలింగ్‌లో మండలంలోని 56పోలింగ్‌బూత్‌ల్లో 43178మంది ఓటర్లకుగాను 29001మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. గతంకంటే మండలంలో పోలింగ్‌శాతం తగ్గినట్లు కనబడుతోంది. అయితే కొన్ని బూత్‌లకు చెందిన ఓటర్లు పేర్లు మరోబూత్‌లకు బదిలీకావడంతోను, అలాగే మారుమూల బూత్‌లకు వెళ్లడానికి ఓటర్లకు వాహన సౌకర్యం లేకపోవడంతోనూ పోలింగ్‌శాతం తగ్గినట్టు అంచనా. ఇదిలా ఉండగా పోలైన ఓట్లలో అధికశా తం తమకేనంటూ తమకేనంటూ వైసిపి,టిడిపినేతలు ఆశావాదులుగా ఉన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి, క్రిస్టియన్‌లు గంపగుత్తగా వైసిపికి ఓటేసారని, అయితే ఈదఫా స్వతంత్ర్యఅభ్యర్థి వంతలసుబ్బారావు పివిజిల ఓట్లను గణనీయంగా చీల్చడం జరిగిందని, అలాగే ఇక క్రిస్టియన్‌ఓట్లు రెండుగా చీలాయని. దీనితోపాటు వైసిపి రెబల్‌అభ్యర్థిగా ఉన్న కాంగ్రెస్‌అభ్యర్థి శతకబుల్లిబాబు చీల్చినట్లు కూడా గతంలో వైసిపివేనని, వీటన్నింటితోపాటు మాజీమంత్రి బాలరాజు సహదరుడు కొంతమంది టిడిపిలోచేరడంతోనూ ఈ పరిణామాలు పరోక్షంగా తమకు లాభిస్తాయని కూటమినేతలు భావిస్తున్నారు. అయితే జగన్ అమలుచేసిన సంక్షేమపథకాలే తమకు శ్రీరామరక్షగా నిలుస్తాయని, ప్రజలంతా సంక్షేమంకోరుకుని ఓటేసారని, అలాగే కొయ్యూరు మండలంలోని టిడిపినేతల మధ్య నెలకొన్న గ్రూపురాజకీయాలు పరోక్షంగా తమకు అనుకూలంగా మారాయని వైసిపినేతలు అంచనాలు వేస్తు న్నారు. మండలంలో తమకు మెజార్టీ అంటే కాదు తమకే అంటూ రెండు పార్టీల ఎవరికివారు అంచనాలు వేసుకుంటూ ధీమాగా ఉన్నారు. కొంతమంది రహస్యంగా పందాలకు సిద్ధపడుతున్నట్టు వినికిడి. ఈ క్రమంలో ఇరుపార్టీలనేతలు పందాలుపేలావారిగా, బూత్‌వారీగా పోలైన ఓట్లను లెక్కలువేస్తూ అంచనాలు వేయడంలో నిమగ్నమయ్యారు. మరి ఎవరి అంచనాలు నిజమో? ఎవరి అంచనాలు అబద్ధమో? తెలియాలంటూ జూన్4 లెక్కింపు వరకు వేచిచూడాల్సిందే.

# 9 మంది ట్రైనీ ఐపిఎస్‌లకు సత్కారం

## భూటాన్, మాల్దీవ్స్ దేశాలకు చెందిన అధికారులు ఎన్నికల పోలింగ్ పూర్తి - వారిని జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ ఘన సత్కారం

అనకాపల్లి, మే 14, ప్రభాతవార్త



నేషనల్ పోలీస్ అకాడమీ చెందిన 9మంది ట్రైనీ ఐపిఎస్‌లు, భూటాన్, మాల్దీవ్స్ దేశాలకు చెందిన అధికారులు సార్వత్రిక ఎన్నికలు పోలింగ్ పూర్తి అయ్యి తిరిగి వెళుతున్న సందర్భంగా వీరిని జిల్లా పోలీస్ కార్యాల యంలో ఎస్పీ కె వి మురళీకృష్ణ సత్కరించారు. పోలీస్ ఎన్ని కల పరిశీలకులు మోహన్ ఎం దహీకర్ తో శిక్షణ పొందుతున్న ఐపిఎస్ అధికారులకు కలిసి విలువైన సలహాలు సూచనలు పంచుకు న్నారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ అదనపు ఎస్పీ బి విజయభాస్కర్ వారి ఆధ్వర్యంలో నేషనల్ పోలీస్ అకాడమీ చెందిన 9మందికి అనకాపల్లి జిల్లా పరిధిలో జరిగే ఎన్నికల ప్రక్రియ ప్రత్యక్షంగా పాల్గొని అవగాహన పొందారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సార్వ త్రిక ఎన్నికల్లో బందోబస్తు విధులలో భాగంగా పోలింగ్ రోజు జరిగే వివిధ బందోబస్తు ఏర్పాట్లను గమనించి నేర్చుకున్నారు. బలగాల సమీకరణ, మొహరింపు భద్రత సమస్యలను పరిష్కరించడం, సివిల్ పోలీస్ పరిపాలన సమర్ధవంతంగా నిర్వహించడం వంటి విషయాలతో పాటు జిల్లాలో పోలీసులు పారా మిలటరీ దళాలతో కవాతు నిర్వహించడం సెక్టర్ మొబైల్ ఫ్లయింగ్ స్క్వాడ్ నిఘా బృందాలతో పనిచేయడం, కంట్రోల్ రూమ్, చెక్‌పోస్టుల ను పోలింగ్ బూత్ కౌంటింగ్ సెంటర్ ఈవీఎం నిల్వ కేంద్రాలను సందర్శించడం, ఎన్నికల అబ్జర్వర్ వ్యయపరిశీలక అధికారులతో సమావేశం అయ్యి విలువైన సలహాలు సూచనలు పొందారు. 2024 సార్వత్రిక ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడంలో భాగంగా పనిచేసిన ట్రైనీ ఐపిఎస్ అధికారులను అభినందించి జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎన్నికల పోలీస్ పరిశీలకులు మోహన్ ఎం దహీఖర్, అదనపు ఎస్పీ విజయభాస్కర్ పాల్గొన్నారు.

# అల్లూరిసీతారామరాజు జిల్లాలో 70.20 శాతం పోలింగ్

## పాడేరులో 63.91 శాతం - అరకులోయలో71.12 శాతం - రంపచోడవరంలో75.01 శాతం పోలింగ్ నమోదు



పాడేరు,మే14,ప్రభాతవార్త



జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అల్లూ రిసీతారామరాజు జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించడంతో ఎన్నికల అధికారులు సఫలీకృతులయ్యారు. ఎక్కడా ఎటువంటి సంఘటనలు జరగ కుండా సజావుగా ఎన్నికలు జరిగాయి. అల్లూరి జిల్లాలో 70.20 శాతం మంది ఓటర్లు తమోటు హక్కును వినియోగించుకున్నారు.ప్రతీ ఒక్కరూ ఓటు వేయడానికి పోలింగ్‌కేంద్రాలకు ఉదయాన్నే చేరుకుని ఓటేయ్యడానికి బారులు తీరడంతో అల్లూరి జిల్లా పరిధిలో ఓటింగ్ శాతం గణనీయంగా పెరింది.అల్లూరి జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద మహిళలు ఓటు హక్కును వినియోగించుకోవడానికి బారులు తీరారు.దీంతో ఈ ఎన్నికల్లో ఓటు హక్కుపై ప్రజలు ఎంతో చైతన్య వంతులుగా కాగా మహిళలు అయితే రెట్టింపు ఉత్సాహంతో ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాలు వద్ద బారులుతీరిఉండటంతో ఈ పరిణామం ఏ పార్టీ పై పడుతుందో తెలియదుగానీ ఓటర్లు మాత్రం ఓటు వేయడానికి పోటెత్తడంతో ఎన్నికల అధికారులు సైతం ఆశ్చర్యపోయారు. గతంలో కంటే పోలింగ్ శాతం ఈ ఎన్నికల్లో పెరిగింది.అల్లూరి జిల్లాలో 70.20 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో 2లక్షల 48 వేల387 మంది ఓటర్లు ఉండగా 1లక్ష 58 వేల 747 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 63.91 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు.పాడేరు నియోజకవర్గంలో పురుషులు 78127 మంది తమ ఓటు హక్కును వినియోగించు కోగా,80,618 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే అరకు అసెంబ్లీ నియోజకవర్గంలో 2లక్షల45వేల 480 మంది ఓటర్లు ఉండగా 1లక్ష 74 వేల 588 మంది ఓటర్లు తమ ఓటు హక్కునేఉ వినియోగించుకోగా ఈ నియోజకవర్గంలో 71.12 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఇందులో ఈ నియోజకవర్గంలో 87491 మంది పురుషులు తమోటు హక్కును వినియోగించుకోగా,87,096 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలో 2లక్షల 77వేల,317 మంది ఓటర్లు ఉండగా 2లక్షల8వేల25 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ నియోజకర్గంలో అత్యధికంగా 75.01 శాతంమంది ఓటర్లు తమోటు హక్కుఉ సద్వినియోగం చేసుకున్నారు.ఈ నియోజకవర్గంలో 1లక్ష450 మంది పురుష ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, 1లక్ష 7వేల572 మంది ఓటర్లు మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా రిటర్నింగ్ ఎన్నికల ఎం.విజయసునీత పేర్కొన్నారు.అల్లూరి జిల్లాలో 2లక్షల 66వేల68 మంది పురుషులు,275286 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అల్లూరి జిల్లాలో 7లక్షల 71 వేల193 మంది ఓటర్లు ఉండగా 5లక్షల 41 వేల 360 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సంబందించిన ఈవిఎంలు పాడేరు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో పాడేరు,అరకు అసెంబ్లీ నియోజక వర్గాలకుచెందిన ఆయా పార్టీల ప్రతినిధులు సమక్ష్యంతో ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్‌రూంకు షీల్డ్ వేసారు.ఈ స్ట్రాంగ్ రూంలో ఉన్న ఈవిఎంలకు ప్రత్యేక బలగాలతో బందో బస్తును ఎన్నికల అధికారులు ఏర్పాటు చేసారు.మళ్లీ ఈ స్ట్రాంగ్ రూంలోభద్రపరిచిన ఈవిఎంలను జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు రోజున అభ్యర్ధులు వివిద పార్టీల ప్రతినిధుల సమక్షంతో తెరవనున్నారు.పాడేరు డిగ్రీకళాశాలలో ఏర్పాటు చేసిన ఈవిఎంల స్ట్రాంగ్ రూంలో 22 రెండు రోజుల తర్వాత తెరుచుకోనున్నాయి. అంతవరకూ స్ట్రాంగ్ రూంకు పటిష్ట భద్రత కల్పించనున్నారు.

# అల్లూరి జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్

పాడేరు,మే14,ప్రభాతవార్త



జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అల్లూరిసీతారామరాజు జిల్లాలో ఎక్కడా ఎటువంటి అవాంఛ నీయ సంఘటను జరగకుండా ప్రశాంతంగా ముగిసాయి. పాడేరు పట్టణం పాతపాడేరు పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం ఓటుహక్కును వినియోగించుకు న్నారు.ఓటు వేసి సిరా వేలు చూపుతూ అందరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని అలాగే పాడేరులో కూటమి అభ్యర్థి ఘన విజయం సాధించనున్నారని కొట్టగుల్లి సుబ్బారావు ధీమా వ్యక్తం చేసారు.అలాగే పాడేరు సమాచార శాఖ ఎపిఐపి,రాములు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.అనంతరం సిరా వులును చూపుతూ అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని రాములు పిలుపు నిచ్చారు.

# మండల పోలింగ్‌లో మారేడుబాక మొదటిస్ధానం

## ఆరుప్రాంతాల పోలింగ్ వద్ద కేంద్ర పోలీస్ బలగాలు





రాజవొమ్మంగి, మే 14, ప్రభాతవార్త

13 తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మండలంలో 152 మారేడుబాక పోలింగ్ కేంద్రంలో 89.27 శాతంతో మొదటి స్ధానంలో నిలిచింది. ఈపోలింగ్ కేంద్రంలో 373 మంది ఓటర్లు కు 333 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. రెండో స్ధానంలో 151 బలిజిపాడు పోలింగ్ కేంద్రంలో 428 మంది ఓటర్లుకు 382 మంది ఓటుహక్కును వినియోగించుకోవడంతో 89.25శాతం, మూడోస్ధానంలో వాతంగిలో గల 57 పోలింగ్ కేంద్రంలో 397 మందికి 352 ఓటుహక్కుతో 88.66 శాతం నమోదు అయ్యింది, అత్యల్పంగా రాజవొమ్మంగిలో గల 71 పోలింగ్ కేంద్రంలో 714 మంది ఓటర్లుకి 460 మంది ఓటుహక్కు వినియోగించుకోవడంలో 64.42 శాతం నమోదు అయ్యింది, మండలంలో 32 వేల మంది ఓటర్లుకు 24,154 మంది ఓటు వేయడంతో 75.48 శాతం నమోదు కావడం జరిగింది. గొబ్బిలమడుగు కేంద్రంలో 250 మందికి 211 మంది, తాళ్ళపాలెం పోలింగ్ కేంద్రంలో 756 మందికి 516 మంది ఓట్లును వేసారు. మండలంలో 52 పోలింగ్ కేంద్రాలు వద్ద రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు, ఎస్ఐలు వెంకయ్య, టి.రఘునాధరావులు పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు. లాగరాయి, బడదనాంపల్లి, రాజవొమ్మంగి, జెడ్డంగి,అమీనాబాద్, లోదొడ్డి గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాల వద్ధ కేంద్ర పోలీసు బలగాలు విధులను నిర్వహించారు.

# అమీనాబాద్‌లో 104 వైద్యశిబిరం

రాజవొమ్మంగి, మే 14, ప్రభాతవార్త



అమీనాబాద్‌లో మంగళవారం 104 వైద్యశిబిరం జరిగింది. జెడ్డంగి పిహెచ్‌సి డా.నాగార్జున 65 మంది రోగులకు వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. వర్షాలు కురిసిన నేపద్యంలో ప్రతీ ఇంటి పరిసరాలులో మురు కునీరు, పిచ్చిమొక్కలు లేకుండా చూసుకోవాలని డా.నా గార్జున అన్నారు. దోమలు పెరు గటం వలన వివిధ వ్యాధులకు సోకే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున, యం.యల్.హెచ్.పి.కుమారి, ఎఎన్ఎమ్ మల్లేశ్వరి, 104 డిఇఒ శ్రీనివాస్,పైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు పాల్గొన్నారు. బుధవారం దాకరాయి గ్రామంలో 104 వైద్యశిబిర ం జరుగుతుందని డిఇఒ శ్రీనివాస్ వెల్లడించారు.

# జాతీయ రహదారిపై అదుపుతప్పి చెట్టును ఢీకొన్న ఇన్నోవా

## ఘటన స్థలంలోనే ఒకరి మృతి - మరో ఐదుగురికి గాయాలు



చింతూరు ఎప్రిల్ 14ప్రభాతవార్త

చింతూరు మండ లం కాటుకపల్లి సమీ పంలో జాతీయ రహ దారి యన్. హెచ్. 30పై మంగళవారం మధ్యా హ్నం ఇన్నోవా కారు అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ ఘటనలో లక్ష్మి(50) అనే మహిళ మృతిచె ందగా సాధినేని నవీన్ కుమార్, నాగలక్ష్మి, చారి, సూరి శెట్టి సురేష్, సిద్ధు అనే ఐదుగురికి గాయాలు అయ్యాయి. క్రిష్ణాజి ల్లా గంపలగూడెం పట్టణానికి చెందిన కుటుంబం టియస్ 11,యుఎ7214 నెంబరుగల ఇన్నోవా కారులో మారే డుమిల్లి వచ్చి చింతూరు మీదుగా భద్రా చలం వైపు తిరుగు ప్రయాణంలో ఉండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదాన్ని చూసిన వాహన చోదకులు 108కు సమాచారం అంది ంచటంతో క్షతగాత్రులను ఏడుగురాళ్ళపల్లి పిహెచ్ సికి తరలించి ప్రాథమిక చికిత్స అనం తరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలించారు.

# ఈ నెల 22న స్వాతి హోమం

విశాఖపట్నం,మే 14 ప్రభాతవార్త



శ్రీ వరాహలక్ష్మినరసింహ స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 22వ తేదీన స్వామివారి నక్షత్రంరోజున అత్యంత వైభవంగా స్వాతి హోమం, నృసింహ జయంతి వేడుకలు నిర్వ హిస్తున్నాట్లు ఈవో ఎస్. శ్రీనివాస మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం స్వాతినక్షత్రంతోపాటు సాయం త్రం 4 గంటలకు నరసింహ జయంతి ఒకే రోజన వచ్చినందున వైదిక కమిటీ వారు నిర్ణయించిన ప్రకారం పాత కళ్యాణ గ్రౌండ్స్‌లో స్వాతి హోమం ఉదయం 7 గంటలకు నిర్వహిస్తున్నామని సాయంత్రం 4 గంటలకు నృసిం హ జయంతి కార్యక్రమం జరుగుతుందని అవసరమగు ఏర్పాట్లు విషయమై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు సహాయ కార్యనిర్వ హణ అధికారులు రమణమూర్తి ఆనంద్‌కుమార్ రాజేంద్ర కుమార్ నరసింహ రాజు నరసింగరావు డి.ఈ నాగేశ్వరరావు హరిరాజు ఏఈ ఎల్కక్టికల్ తాతాజీ పర్యవేక్షణ అధికారు లు రమణ అప్పారావు అప్పలనాయుడు రాజ్యలక్ష్మి పంతం శ్రీనివాస్ పిఆర్‌ఓ నాయుడు తదితరుల సమక్షంలో కళ్యాణ మండప ం నందు సమావేశం ఏర్పాటు చేసామని అన్నారు. ఈ యజ్ఞశాలలో స్వాతిహోమం నిర్వహించుటకు తగు ఏర్పాటు చేయవలసిందిగా తెలియజేశారు. ఈ నెలలో ఒకే రోజు స్వామి వారి నరసింహ జయంతి స్వాతి నక్షత్రం రావడం గొప్ప విశేషమని ఆలయ స్థానాచార్యులు టి.రాజగోపాల్ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్యులు, రమణాచార్యులు తెలియజేశారు. భక్తులు ఈ నెల 22న జరిగే స్వాతి హోమం లోపాల్గొని భక్తులు ఆన్ లైన్‌వెబ్ సైట్ ద్వారా గాని కొండపైన పీఆర్‌ఓ కార్యాలయంలో నందు టికెట్లు లభ్యమగు అని తెలిపారు. రూ 2500 టికెట్‌లు కొనుగోలు చేసి పరోక్షంగా పాల్గొవ చ్చునని ఆదే రోజు సాయంకాలం నాలుగు గంటల నుండి కృష్ణాపురం గోశాలలో అత్యంత వైభవంగా జరిగే నృసింహ జయంతి వేడుకలులో గ్రామ ప్రజలను భక్తులను పాల్గోనవసిందిగా కార్యనిర్వహ ణాధికారి ఎన్. శ్రీనివాస్‌మూర్తి తెలియజేశారు.

# నిక్కిల్ ఆద్వానీ రాబోయే సిరీస్ ఫ్రీడం ఎట్‌మిడ్‌నైట్‌లో

## ఆర్‌జె మలిష్కా, రాజేష్‌కుమార్, కేసీశంకర్

విశాఖపట్నం,మే 14 ప్రభాతవార్త

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న షో ఫ్రీడం ఎట్ మిడ్‌నైట్‌కి కొత్త తారాణంం జోడింపులను సోనీ ఎల్ఐవి ఎమ్మే ఎంటర్‌టైన్‌మెంట్ ప్రకటించాయి. ఈ పొలిటికల్ థ్రిల్లర్‌లో సరోజినీ నాయుడు మలిష్కా మెండోన్సా, లియాఖత్ అలీఖాన్‌గా రాజేష్‌కుమార్, విపి మీనన్‌గా కె.సి.శంకర్ నటిస్తు న్నారు. సరోజనీ నాయుడు, వీపీనీ నాయుడు, వీపీ మీనన్, లియాఖత్ ఆలీఖన్ స్వాతంత్ర్య పోరాట శకంలో కీలక పాత్ర పోషించారు. ముహ్మద్ ఆలీ జిన్నా సన్నిహితుడు లియాఖత్ విభజన చర్యల సమయంలో కీలక నేతగా ఉన్నప్పటికీ ప్రధానమంత్రిగా విషాదకరమైన ముగింపును చవిచూశారు. వీరిలో ప్రతి ఒక్కరూ భారతదేశం, పాకిస్తాన్ రాజకీయ యవనికలపై శాస్వత ప్రభావాన్ని చూపించారు. సరోజిని నాయుడు పాత్ర గురించి మలిష్క మాట్లాడుతూ ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్‌లో నైటింగేల్ ఆఫ ఇండియా సరోజనీ నాయుడు పాత్రను పోషించడం తనకు నిజంగా గర్వకారణం అన్నారు. ఆమె పాత్రను పోషించడం ఒక సవాలు, గౌరవం అని ఎందుకంటే తాను ఆమె గురించి చదివానని తమ డైరెక్టర్‌తో ఆమె గురించి చర్చించాని తెలిపారు. ఎటువంటి పరిమితులకులోనుకాని భారతదేశ ఆధునిక మహిళలకు ఆమె నిజమైన ప్రాతిని ధ్యం అని తాను భావిస్తున్నానని తెలిపారు. ఆమె ప్రముఖ కవయిత్రి అని స్వాతంత్ర్య సమరయోధురా లిగా మాత్రమే కాకుండా రాజకీయాల్లో మహిళలకు బాటలు వేసిందని చెప్పారు. మన దేశ చరిత్రలో అటువంటి పరివర్తన సమయంలో ఆమె పాత్ర సంక్లిష్టతలనులోతుగా పరిశీలించి ఆమె ప్రయాణాన్ని అర్థం చేసుకోవడం మనోహరమైనదని ఈసిరీస్‌లో లియాఖత్ ఆలీఖన్ పాత్ర కోసంసిద్ధం కావడ గురించి రాజేష్‌శర్మ మాట్లాడుతూ లియాఖత్ ఆలీఖాన్ పాత్రలీనమవడం తన కెరీర్‌లో కీలకమైన క్షణం అని తెలిపారు.

# గ్లోబల్ బిజినెస్ యాక్సిలరేటర్ ప్రకటించిన ఆమెజాన్

విశాఖపట్నం,మే 14 ప్రభాతవార్త

వినోయోగదారుల ఉత్పత్తుల రంగంలో స్టార్టప్‌ల కోసం గ్లోబల్ బిజినెస్ యాక్సిలరేటర్ అయిన ప్రొపెల్ యొక్క నాల్గవ సీజన్‌లను ప్రారంభించినట్లు ఆమెజన్ ఇండియా ప్రకటించింది. అభివృద్ధి చెందుతున్న భారతీయ బ్రాండ్‌లు స్టార్టప్‌లు ఈ కామర్స్ ఎగుమతులను ఉపయోగించి ప్రపంచవ్యా ప్తంగా కస్టమర్‌లను చేరుకోవడానికి పూర్తిస్థాయి మద్దతును అందించడానికి తీర్చిదిద్దబడిన వినూత్నమైన ప్రోగ్రామ్ ఇది. ప్రొపెల్ ఎస్4 అంతర్జాతీయ మార్కెట్‌లలో 50 స్టార్టలప్‌ల ప్రారం భానికి మద్దతు ఇస్తుందని భారతదేశం నుండి గ్లోబల్ బ్రాండ్‌లను సృష్టించనుంది. దీనిలో పాల్గొనే స్టార్టప్‌లు ఏడబ్ల్యు ఎస్ యాక్టివేట్ క్రెడిట్‌లు, ఆరు నెలల ఉచిత లాజిస్టిక్స్ అకౌంట్ మేనేజ్‌మెంట్ సపోర్ట్ అలాగే టాప్ 3 విజేతల కోసం ఆమెజాన్ నుండి ఎస్ 100 కే గ్రాంట్‌తో సహాఎస్1.5 మిలియన్లుకు పైగా విలువైన మొత్తం రివార్డ్‌లను గెలుచుకుంటాయి. పాల్గొనే స్టార్టప్‌లు భారతీయ ఆదాయ-ఆధారిత ఫైనాన్సింగ్ సంస్థలైన క్లబ్, వెలాసిటీ గెట్‌వాస్టేజ్‌లతో కనెక్ట్ అవ్వడానికి కూడా అమెజాన్ సహాయం చేస్తుంది. ఇవి పాల్గొనే స్టార్టప్‌లకు తమ వ్యాపారాన్ని విస్తృత స్థాయిలో విస్తరించడానికి క్యూరేటెడ్ ఆఫర్‌లను అందిస్తాయి. ప్రోగ్రామ్ కోసం అప్లికేషన్‌లు మంగళవారం తెరవబడతాయి జూన్ 14 న ముగుస్తాయి. ఇదిడెమో డేతో ముగుస్తుంది. దీనిలో పాల్గొనేవారు తమ వ్యాపార ప్రతిపాదనలను ప్రముఖ విసి సంస్థలకు అందించడానికి వారి కార్యకలాపాలను విస్తరించడానికి నిధులను పొందే అవకాశాన్ని పొందితారు. ప్రొపెల్ ఎస్4లో భాగంగా, ఆమెజాన్ లీడర్‌లు, విసి భాగ స్వాములు సీని యర్ ఇండస్ట్రీ లీడర్‌లతో కూడిన మెంటార్ షిప్ బోర్డును ఆమెజాన్ ఏర్పాటు చేసింది. వారు అభివృద్ధి చెందుతున్న బ్రాండ్లతో కలిసి పనిచేయడంతోపాటుగా వారికి తగిన వనరులు 1:1మె ంటార్‌షిప్ వర్క్‌షాపులను గ్లోబల్ డిమాండ్ ప్యాటర్న్‌లు ఈ కామర్స్ ద్వారా విజయవంత మైన ఎగుమతుల వ్యా పారం నిర్మాణం పై తగిన పరిజ్ఞానం అందిస్తారు.

# నేడు 'ప్రేమా నువ్వెక్కడ' ఫిల్మ్ రిలీజ్

జగదాంబ, మే 14,ప్రభాతవార్త

ఈనెల 15వ తేదీ సాయంత్రం6 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్ హాల్లో కథ-మాటలు-స్క్రీ న్‌ప్లే-దర్శకత్వ భాధ్యతలు నిర్వహించిన అక్షర సారథి బిఎస్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 'ప్రేమా నువ్వెక్కడ' ఫిల్మ్ రిలీజ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు దర్శకుడు బిఎస్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు, అతిధులుగా మాజీ మేయర్ దాడిసత్యనారాయణ సినీ దర్శకుడు యాద్‌కుమార్,సినీ నటులు,జబర్ధస్త్ ఫేమ్ అప్పారావు, క్రియేటివ్ కామెడీక్లబ్ అధ్యక్షులు మేడా మస్తాన్‌రెడ్డి తదిత రులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్య క్రమానికి సీనియర్ పాత్రికేయుడు ఎన్ఎన్ఆర్ (నాగబోయిన నాగేశ్వరరావు సభాధ్య క్షతవహిస్తారని తెలిపారు. కార్యక్రమానికి అందరూ విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.


VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, undersigned Adari V Vijaya Kumar/Adari Venkata Vijay Kumar/ Adari Venkat Vijay Kumar (Old Names) S/o A Suri Babu residing at Flat No 102, A S Paradise, Narsimha nagar 3rd Lane, Visakhapatnam 530024, have changed my name to ADARI VENKATA VIJAYA KUMAR (New Name) vide affidavit dated 16-02-2024 at Visakhapatnam.

(Ro.No.6498)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## భద్రతా చర్యలను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ అన్నారు. విశాఖలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయిన తర్వాత బూత్ నుండి బ్యాలెట్ బాక్సులను భద్రంగా పోలీసు ఎస్కార్ట్‌తో సోమవారం రాత్రి ఏ.యూ స్ట్రాంగ్ రూమ్‌లకు చేర్చారు. ఈ మేరకు మంగళవారం ఉదయం నగర పోలీసు కమిషనర్ రవిశంకర్ స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. మౌలిక సౌకర్యాలు, చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించి, పోలీస్ అధికారులకు బ్యాలెట్ బాక్స్‌ల భద్రత గుర్చి పలు సూచనలు చేశారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. పోలీసు ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలని ఆదేశించారు. నగర పోలీసు కమిషనర్ ఆదేశాలను అనుసరించి నగర పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి సమర్థతతో విధులు నిర్వహించి, సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించిన నేపథ్యంలో సిపి రవిశంకర్ నగర పోలీసు సిబ్బందితో పాటుగా కేంద్ర పోలీసు బలగాలకు, నగర ప్రజలకు తమ అభినందనలు తెలిపారు.

# బార్ అసోసియేషన్ బాధ్యతల స్వీకరణ

అనకాపల్లి, మే 14, ప్రభాతవార్త



అనకాపల్లి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షులు ఎంజెవి ఎస్ కుమార్ అధ్యక్షతన ఎన్నికల అధికారి ప్రభాకర్ నేతృత్వంలో ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన బార్ ఎన్నికల్లో అధ్యక్షులుగా కుమార్, సెక్రెటరీగా దుర్గా రావు, ఉపాధ్యక్షులుగా రోజా, కోశాధికారిగా సందీప్, జాయింట్ సెక్రెటరీగా తులసి, స్పోర్ట్స్ సెక్రెటరీగా మోహన్, లైబ్రేరియన్ గా జగతి, మహిళా ప్రతినిధిగా కుసుమతో పాటు ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పలువురు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కుమార్ మాట్లాడుతూ బార్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కొత్త కోర్టు బిల్డింగ్ నిర్మాణం కోసం సీనియర్ లను అందరిని సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తానన్నారు. కార్యక్రమములో గత సెక్రెటరీ శ్రీనివాస్ పాల్గొని బాధ్యతలు అప్పగించారు.

# పేటలో తెల్లవారుజాము వరకు కొనసాగిన పోలింగ్...

## పేటలో 82.41.. జిల్లాలోనే లేటుగా ముగిసిన పోలింగ్..

నక్కపల్లి, మే 14, ప్రభాతవార్త



పాయకరావుపేట అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించిన 252 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన పోలింగ్ రికార్డ్ స్థాయిలో నమోదయింది 82.41 శాతం పోలింగ్ నమోద యింది. ఎన్నడూ లేని విధంగా పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం దోసలపాడు గ్రామంలో ఒక పోలింగ్ కేంద్రంలో జరిగిన ఓటింగ్ మంగళవారం తెల్లవారుజాము వరకు ఓటింగ్ జరుగుతూనే వచ్చింది జిల్లాలోనే ఎక్కడ కూడా ఇటువంటి పరిస్థితి లేదు ఒక్క దోసలపాడు లోనే తెల్లారి జాము మూడు గంటల వరకు పోలింగ్ కొనసాగుతూనే వచ్చింది. అక్కడ ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరు ఉండడం ఆశ్చర్యమే పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో 2 లక్షల 66 వేల 26 మంది ఓటు హక్కును వినియోగించుకొనగా ఎక్కువ శాతం మహిళలు ఓటును వినియోగించుకున్నారు. 1,4161 మంది ఓటు హక్కు వినియోగించుకొనగా 1,24,64 మంది పురుషులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. దోసలపాడులో పోలింగ్ తెల్లవారు 3:00 వరకు కొనసాగడంతో అప్రమత్తమైన అధికారులు ఆర్వో కే.గీతాంజలి ఆదేశాల మేరకు హుటా హుటిన చేరుకొని సజావుగా జరిగేటట్లు చర్యలు చేపట్టారు. 291 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పోలింగ్ ఒకసారి గా చేరినప్పటికీ ఆ ఒక్క పోలింగ్ కేంద్రం లేట్ అవ్వడంతో అధికారులు తెల్లవారులు నిరీక్షించారు. ఎప్పుడు కూడా ఈ విధంగా పోలింగ్ చూడలేదని ఆ గ్రామంలో ఓటు వేసేవారు తెలిపారు. ప్రజలు ఓటు వేసేవారు ప్రశాంతంగా వారివారి ఓటు హక్కును వినియోగించుకున్నందుకు ఎంత చైతన్యవంతులుగా భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముందుకు వచ్చినందుకు వారందరికీ ఆర్.ఓ కే. గీతాంజలి అభినందనలు తెలిపారు.

# ఎన్నికలపై సమీక్ష.. ప్రజలకు అభినందనలు: వంగలపూడి అనిత

నక్కపల్లి, మే 14, ప్రభాతవార్త



పాయకరావుపేట అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి జరిగిన పోలింగ్‌లో ఓటు వేసేవారు చూపించిన చైతన్యాన్ని మర్చిపోలేనిదని ప్రశాం తంగా జరిగేటట్లు సహకరించిన వారందరికీ టీడీపీ అభ్యర్థి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత అభినందనలు తెలిపారు. క్రిష్ బేజెట్ వద్ద ఉన్న తన ఇంటిలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున కష్టపడి పనిచేశారని వారి కష్టానికి తగ్గట్టు ప్రతిఫలం దక్కబోతుందని ఇటువంటి మంచి నాయకత్వాలు దొరకడం అదృష్టంగా భావిస్తున్నాను ఆమె అన్నారు. ముందుగా పాయకరావుపేట నియోజకవర్గంలో జరిగిన ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సరళిపై మండల పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు, కూటమి బాధ్యులతో సమీక్ష జరిపారు. పాయకరావుపేటలో విజయం సాధిస్తున్నామని రాష్ట్రంలో విజయం సాధిస్తున్నామని, జూన్ 4న ప్రజలు ఇచ్చిన తీర్పుతో అభిమానుల రుణం తీర్చుకుంటా మని, ముందుకు కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరు వారికి సేవకులుగా పనిచేసేందుకు సిద్ధమై ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. ఆమెతోపాటు ఆయా మండల పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన, టీడీపీ,బీజేపీ నాయకులు ఉన్నారు.

# సార్వత్రిక ఎన్నికల్లో సహకరించిన వారికి కృతజ్ఞతలు

మునగపాక, మే 14 ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ కూటమి తరపున బలపరిచిన యలమంచిలి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నిలిచిన తనకు ఎన్నికలలో సహకరించిన తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ముఖ్యనాయకులు, అభిమానులు, కార్యకర్తలకు ముఖ్యంగా యలమంచిలి నియోజకవర్గ ఓటర్లకు ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి నాయకులకు, కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక నమస్సుమాంజలి తెలిపారు. తన వెన్నంటే నిలిచిన వారికి ఎల్లవేళలా అండగా, అందుబాటులో ఉంటానన్నారు.

# ఎండ తీవ్రతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న పట్టణవాసులు

యలమంచిలి, మే 14, ప్రభాతవార్త

భానుడు ప్రతాపానికి పట్టణవాసులు విలవలాడుతున్నారు. మంగళవారం ఉదయం నుంచి ఎండ తీవ్రంగా ఉండటంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దీంతో రోడ్లు నిర్మానుషంగా దర్శనమిస్తున్నాయి ప్రజలు ఇళ్లకే పరిమితం అవుతున్నారు. సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి మంగళవారం ఉదయం తీవ్ర స్థాయిలో ఎండ తీవ్రత కొనసాగుతుంది. పట్టణ ప్రజలు వర్షం ఎప్పుడు పడుతుందని ఆశగా ఎదురుచూస్తున్నారు.

# మే 19, 20, 21 తేదీలలో రక్తదాన శిబిరం

## గిరిజనులలో రక్త కొరత పరిష్కారానికి చర్యలు : సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి

పాడేరు,మే14,ప్రభాతవార్త



గిరిజనులలో రక్త కొరత సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొంటున్నామని, అందులో భాగంగా మోదకొండమ్మ పండుగ సమయంలో మే 19, 20, 21 తేదీలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి ప్రకటించారు. ఈ రక్తదాన శిబిరం ఆ తేదీలలో పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తామన్నారు. ప్రతి రక్తదానం మూడు ప్రాణాలను కాపాడగలదని, అందువలన అందరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని సూచించారు. ప్రతి ఏటా మన ప్రాంతంలో రక్త కొరత వలన అత్యవసర వైద్య సేవలు ప్రభావితమవుతున్నాయని, మోదకొండమ్మ పండుగ సమయంలో మన సముదాయమంతా ఒక్కటిగా చేరి గొప్పగా వేడుకలను జరుపుకుంటున్న సమయంలో, జీవనదానం అందించడానికి ఆశక్తి గల రక్తదాతలు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని సబ్ కలెక్టర్ కోరారు. వివరాలకు 94409 33450 నంబర్లో సంప్రదించవచ్చన్నారు.

# రంపచోడవరం నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

రంపచోడవరం, మే 14, ప్రభాతవార్త



ఈనెల 13వ తారీకున జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన అధికారులకు సిబ్బందికి రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానని రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్.ప్రశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక గిరిజన సంక్షేమ శాఖ బాలికల జూనియర్ కాలేజీలో అసెంబ్లీకి, పార్లమెంటుకు వేరువేరుగా 399 ఈవీఎంలు, వివి ప్యాడ్లు వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూములో భద్రపరిచి ఎన్నికల పరిశీలకులు పంకజ్ సింగ్, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్ వారి సమక్షంలో సీలు వేసి ప్రతిష్టాత్మకమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ 11 మండలాలలో 399 పోలింగ్ కేంద్రాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సజావుగా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించిన అధికారులకు ఎన్నికల సిబ్బందికి అందరికీ కృషజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు. ఎన్నికల రోజున ఎక్కడికక్కడ ఎటువంటి అవాంఛ నీయ సంఘటన జరగకుండా ప్రతిష్టాత్మకమైన భద్రత, అన్ని పోలింగ్ కేంద్రాలలో రంపచోడవరం ఎస్పి జగదీష్ హెచ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహించు అధికారులకు సిబ్బందికి పోలింగ్ కేంద్రాలలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పాడేరు, అరకు నుండి వచ్చిన ఎన్నికల అధికారులకు సిబ్బందికి వారి వారి ప్రాంతాలకు తిరిగి వెళ్లేందు కు రంపచోడవరం నుండి బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పోలింగ్ నిర్వహించిన రోజున రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరులు వారికి నచ్చిన అభ్యర్థులకు నిర్భయంగా చాలామంది ఓటు హక్కు వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. పాతకోట, బొడ్డగండి, గుర్తేడు పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఇవిఎంలు, వివి ప్యాడ్లు గుర్తేడు నుండి ఎలిపాడ్‌లో రంపచోడవరం స్ట్రాంగ్ రూమ్‌కు తీసుకురావడం జరిగిందని అదేవిధంగా విఆర్ పురం మండలం తుమ్మిలేరు పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఎన్నికల సామాగ్రి గోదావరిలో ప్రయాణించి తిరిగి గోదావరిలో పడవలో ప్రయాణించిన అనంతరం బస్సులో రంపచోడవరం స్ట్రాంగ్ రూమ్‌కు తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. 11 మండలాలలో 399 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన 277317 ఓటర్లకు గాను 208025 మంది ఓటుహక్కు వినియోగించుకోవడం జరిగిందని అదేవిధంగా పురుషులు 100450 మంది, స్త్రీలు 107572 మంది, ఇతరులు ముగ్గురు కలరని మొత్తం 75.01 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. ఈ ఎన్నికల కార్యక్రమాలు నిర్వహించిన తహశీల్దారులు ఎ.కృష్ణ జ్యోతి, ఏవి రమణ, డివి సత్యనారాయణ, చలపతిరావు, నాగరాజు, నజీముల్లా, నాగమణి, డిప్యూటీ తాసిల్దారులు శివ, రామకృష్ణ, చైతన్య, సుబ్బారావు, బాలాజీ, బి రాజు, రవీంద్రబాబు, త్రిమూర్తులు, విశ్వనాథ్, సరిత, సీనియర్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు అదేవిధంగా నా వ్యక్తిగత సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి ఈ ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించినందుకు నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఓ చిట్టిబాబు, డివిజనల్ పంచాయతీ అధికారి రఘునందన్ పోలీస్ అధికారులు సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ మోహన్ రావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికల నిర్వహణకు కృషి చేసినవారికి ధన్యవాదాలు

## స్ట్రాంగ్ రూములలో ఇవిఎంలు : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.విజయసునీత

పాడేరు, మే14, ప్రభాతవార్త




గత కొంతకాలంగా ఎన్నికల విధుల లో నిమఘ్నమైన వివిధ కేడర్లకు చెందిన అధికారులు, సిబ్బందితో పాటు నిన్న సోమవారం జరిగిన పోలింగులో పాల్గొన్న పోలింగ్ అధికారులు, సిబ్బంది అత్యంత బాధ్యతతో, పారదర్శకంగా విధులు నిర్వర్తించి జిల్లాలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా నిర్వహించారని జిల్లా ఎన్నికల అధికారి, కలక్టర్ ఎం.విజయ సునీత పేర్కొన్నారు. అందుకు కృషి చేసిన రిటర్నింగ్ అధికారులు, క్రింది స్థాయి సిబ్బంది నుండి జిల్లా స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరికీ కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాడేరు, అరకు వ్యాలీ నియోజకవర్గాలకు సంబంధించిన ఇవిఎంలు సురక్షితంగా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి చేరుకున్నాయని, ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికార్లు, సంబంధిత అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచి సీలు వేయడం జరిగిందని, స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వివరించారు.

# పాండ్రంగి శ్రీశ్రీశ్రీ జట్లమ్మ తల్లి అమ్మవారు దర్శనమునకు బారులు తీరిన భక్తులు

పద్మనాభం, మే 14, ప్రభాతవార్త



పాండ్రంగి గ్రామంలో వెలిసిన ఉన్న జట్లమ్మ తల్లి మూడవ వార్షికోత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ ఆర్ఎస్ దేవుడు బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మూడవ వార్షికోత్సవాలలో భాగంగా ముగింపు రోజు మంగళవారం ఉదయం 7గంటల నుండి ఆలయం వద్ద మండపాలకు మంత్ర ఆవాహన పారాయణ హెూమాలు అనంతరం పూర్ణాహుతి రిత్వికులచే ఆశీర్వచనములు చేయబడినవి. అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఉదయం నుండే అమ్మవారి దర్శనం కు వందల సంఖ్యలో గ్రామ ప్రజలు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు భక్తులు జిల్లాలు దాటి ఉన్న భక్తులు అమ్మవారు ఆలయమునకు చేరుకొని క్యూలైన్‌లో అమ్మవారి దర్శనం చేసుకుని ముక్కులు చెల్లించారు. దీంతో పాండ్రంగి గ్రామంలో పండుగ వాతావరణము నెలకొనే ఉంది. గ్రామంలో ప్రతి ఇంటిలో పండుకు వచ్చిన చుట్టాలతో వీధులన్నీ కిక్కిరిసిపోయాయి, చల్లని తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలందరి పైన అమ్మవారి భక్తులపైన ఉండాలని అర్చకులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ జట్లమ్మ తల్లి అమ్మవారు ఆలయ కమిటీ చైర్మన్ ఆర్ఎస్ దేముడు బాబు పాండ్రంగి పిఏసిఎస్ చైర్మన్ అముజూరి అప్పారావు రవిబాబు కోసర అప్పల నాయుడు పోలిశెట్టి శ్రీను గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన వారికి ధన్యవాదాలు

భీమునిపట్నం, మే 14, ప్రభాతవార్త

నిన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భీమిలీ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎండను, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పార్టీ కోసం కృషి చేసిన భీమిలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ముఖ్యంగా నన్ను ఆదరించి నా గెలుపు ను తమ గెలుపుగా భావించి నాకు ఓటు వేసిన ప్రజలందరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు భీమిలీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు తెలిపారు.

# భీమిలిలో వైసీపీ గెలుపు ఖాయం..

భీమునిపట్నం, మే 14, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం స్థానిక వైఎస్సార్ సిపి పార్టీ కార్యాలయంలో భీమిలి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న భీమిలి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలో గతంలో కంటే ఎక్కువ శాతం పోలింగ్ నమోదైందని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగిన పేదలకు న్యాయం జరిగిందని ఈ కారణంగా ప్రతి పేదవారు మహిళలు మధ్యతరగతి ప్రజలు పోలింగ్ బూత్‌లలో బారులు తీరారని ప్రతి కుటుంబంలో జరిగిన మంచిని దృష్టిలో పెట్టుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని మళ్ళీ భీమిలి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి భారీ మెజారిటీతో విజయం సాధిస్తామని అన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన పారిశుద్ధ్యం కార్మికుడు

గాజువాక, మే 14,ప్రభాతవార్త



గాజువాక జోన్-6, పరిధి 87వ వార్డు వడ్లపూడి ఏరియాలో పనిచేస్తూ గత కొన్ని రోజులుగా, కిడ్నీలు ఫెయిల్, శ్వాస కోస వ్యాధితో అనారోగ్యంతో బాధపడుతున్న పలివెల నాగరాజు(38) మంగళవారం మధ్యాహ్నం 3 గం.లకు కేజీహెచ్, భవన్ నగర్ వార్డులో తుది శ్వాస విడిచారు. విషయము తెలుసుకున్న, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు కమిటీ వెళ్ళింది. నాగరాజు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ, మట్టి ఖర్చులు, ఈఎస్ఐ, పీఎఫ్, ఎక్స్ గ్రేషియా, తదితర బెనిఫిట్స్ యూనియన్‌గా, నాగరాజు కుటుంబ సభ్యులకు ఇప్పించుటకు కృషి చేస్తామన్నారు. మృతి చెందిన నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, గొలగాని అప్పారావు, (జనరల్ సెక్రెటరీ), గాజువాక జోన్ కమిటీ, గణేష్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన జిల్లా ఉన్నతాధికారులు

అనకాపల్లి, మే 14, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలు -2024 పోలింగ్‌కి సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లను జనరల్ అబ్జర్వర్ దల్జీత్ సింగ్, రాకేష్ కుమార్, మోహన్ ఎం. దహిఖర్, జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి రవిపట్టన్ శెట్టి, జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ తదితర జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన ఈవీఎం బాక్స్‌లను శంకరం గ్రామం, జిల్లా కలెక్టరేట్ దగ్గరనున్న ఫ్యూచర్ వరల్డ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూంలలో భద్రపరచడం జరిగింది. ఈ పాఠశాలలో స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటుచేసిన మూడంచెల కేంద్ర పోలీస్ బలగాల గార్డును, జిల్లా ఆర్మ్ పోలీస్ గార్డును, సివిల్ పోలీస్ బందోబస్తును పరిశీలించి పలు సూచనలు, ఆదేశాలను జారీ చేయడం జరిగింది. స్ట్రాంగ్ రూమ్‌కి నలువైపులా పోలీస్ చెక్ పోస్ట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా మురళీకృష్ణ తెలిపారు. ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని, జిల్లాలోని పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలనీ అధికారులకు ఆదేశించారు. అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకునే అవకాశం లేకుండా జిల్లా వ్యాప్తంగా పోలీస్ పికెట్లు, మొబైల్ పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీలు వారు అందరూ సంయమనం పాటించాలని, ఏమైనా ఇబ్బందులు ఎదురైన యెడల పోలీస్ వారికి తక్షణం సమాచారం అందించాలని, నిరంతరం అందుబాటు లో పోలీసు వారు ఉంటారని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలిపారు.

# మండల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం...



ముంచంగిపుట్టు, మే 14, ప్రభాతవార్త

క్రమశిక్షణ, నిరంతర సాధనతోనే క్రీడల్లో రాణిస్తారని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు వెంగడ రమేష్ అన్నారు. మండలంలో గల సుజనకోట పంచాయితీ సుజనపేట గ్రామంలో వచ్చే నెల 3న గ్రామ దేవత ముత్యా లమ్మ తల్లి పండుగ సందర్భంగా మండల స్థాయి క్రికెట్ పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రమేష్ క్రికెట్ పోటీలను కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌లో పాల్గొనే గాదెల బురుగు, సుజనపేట బి జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని గిరజన యువతలో అపారమైన ప్రతిభ ఉందని, దానిని సానబెట్టి ముందుకు సాగితే వారి భవిష్యత్తు బంగారు బాటవుతుందని, ముఖ్యంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. స్థానిక ఎంపీటీసీ భర్త బిబి దామోదరం, గ్రామ పెద్దలు బొందు, రాము, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు వేసేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డాం..

## బుంగాపుట్టు గిరిజనుల ఆవేదన

ముంచంగిపుట్టు, మే14, ప్రభాతవార్త



పది కిలోమీటర్ల దూరంలో ఎన్నికల కేంద్రం ఏర్పాటు చేయడం, ఓట్లు వేసేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డా మని మారుమూల బుంగాపుట్టు గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం బుంగా పుట్టు సర్పంచ్ నొబిన, మాజీ సర్పంచ్ అడ్డు, వార్డు మెంబర్ గోపాల్, గ్రామస్తులు మాట్లాడుతూ పక్కా రహదారి ఉన్న మా పంచాయితీ కేంద్రంలో ఎందుకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదని, పదుల కిలోమీటర్లు వచ్చి ఓట్లు వేయ డం ఎంతో కష్టంతో కూడుకున్న పని అని, పంచాయితీల్లో 19 గ్రామాలు ఉన్నాయని, 1155 మంది ఓటర్లు ఉన్నారని, వీరంతా లక్ష్మీపురం పంచాయితీ కేంద్రానికి వెళ్లి ఓట్లు వేయడం సాధ్యం కాదని, కానీ అధికారులు జీపులు ఏర్పాటు చేస్తామని చెప్పి, కేవలం నాలుగు జీపులను ఏర్పాటు చేశారని, దీంతో 791 మంది మాత్రమే ఓటు వేశారని, 364 మంది ఓటర్లు రాకపోయారని, పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌక ర్యాలు కల్పించలేదని, తాగునీరులేక అల్లాడిపోయామని ఎక్కువ వాహనాలు ఏర్పాటు చేయమని అధికా రులకు విన్నవించిన పట్టించుకోలేదని, మా పక్కన ఉన్న ఒడిశా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారని, ఒడిశా అధికారులు ఎన్నికలు జరిపారని, కానీ ఆంధ్ర ఎన్నికలు అధికారులు ఎందుకు మా పంచాయితీ కేంద్రంలో ఎన్నికలు జరపడం లేదని రానున్న కాలంలో పంచాయితీ కేంద్రంలో ఎన్నికలు నిర్వహించకపోతే పూర్తి ఎన్నికలను బహిష్కరిస్తామని బుంగాపుట్టు పంచాయితీ గిరిజనులు తెలిపారు.


# వార్ వన్ సైడ్.... వైసీపీ విజయం తథ్యం : కేకే రాజు

## ఉత్తర నియోజకవర్గం ఓటర్లకు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపిన కే కే రాజు

విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త

సోమవారం జరిగిన ఎన్నికలలో ఎండను సైతం లెక్కచేయకుండా ఓటును వినియోగించుకొని వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన విశాఖ ఉత్తర నియోజకవర్గం ఓటర్లకు, పార్టీ కోసం పనిచేసిన పార్టీ నేతలకు విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమై ఎన్నికల ప్రక్రియపై చర్చించారు. వార్డులు వారీగా పోలైన ఓట్ల వివరాలు, వారిలో మన పార్టీకి ఉన్న ఆదరణపై పార్టీ శ్రేణులతో చర్చించారు. ఈ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ అని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మన జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని, మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా కేకే రాజు తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి




ముంచంగిపుట్టు, మే 14, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండా లని లబ్బూరు వైద్యాధి కారి ప్రతాప్ అన్నారు. మండలంలో గల జోలాపుట్టు పంచాయితీ కేంద్రంలో మంగళ వారం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించి 88 మందికి వైద్య సేవలు అందించారు. జ్వరాలతో బాధపడుతున్న 5గురికి రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఆరోగ్య వివరాలు సేకరించారు. మలేరియా, డయోరియా, టైఫాయిడ్, టీబీ వంటి వ్యాధులపై గ్రామాల్లో గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రతాప్ మాట్లాడుతూ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, అనారోగ్యం బారిన పడిన వెంటనే వైద్యులను సంప్రదించాలని, ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం చేయరాదని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లబ్బూరు వైద్య సిబ్బంది తులసీరావు, భాగ్యవతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో గిరిజనుడు మృతి

ముంచంగిపుట్టు, మే 14, ప్రభాతవార్త



మండలంలో గల వనభసింగి పంచాయితీ టొంగికోట గ్రామానికి చెందిన బీజేపీ మండల నేత కిలో నీలంబరం అలియాస్ రామో (44) అనారోగ్యంతో మృతి చెందాడు. గత కొన్ని రోజులుగా బీపీ, షుగర్‌తో బాధపడుతూ మంగళవారం సాయంత్రం పరిస్థితి విషమంగా మారి కన్నుమూశారు. అందరితో మంచిగా ఉంటూ బీజేపీలో మంచి నాయకుడిగా ఎదిగాడు. మండల వాసులకు జీపు డ్రైవర్ రామో అంటే అందరికి సుపరిచితుడు. రామో మృతికి బీజేపీ మండల అధ్యక్షులు వి.లక్ష్మణ్, నేతలు, నారాయణ, సుబ్బారావులతో పాటు మోటార్ యూనియన్ నేతలు దిగ్భ్రాంతి వ్యక్తంచేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. టొంగికోట గ్రామంలో 15వ తేది మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహిస్తున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు.

శ్రీకాకుళం వార్త



## వర్క్‌షాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

గరుగుబిల్లి, మే 14, ప్రభాతవార్త



మండలంలోని తోటపల్లి కొత్త జట్టు ట్రస్టు ప్రాంగణంలో జిల్లాలోని 15 మండలాలకు చెందిన సభ్యులతో ఒక్క రోజు వర్క్‌షాపు జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా డిపిఎం పి.షణ్ముఖ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ రోజుల్లో సకల జీవరాశులు, మానవులు జీవించడానికి ఇబ్బంది కరంగా ఉందన్నారు. దానికి కారణం మనం చేసుకున్న స్వయం కృపరాధమన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకుపోయామన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ నుంచి ప్రణాళికలు తయారు చేసి ఆచరించేలా సిబ్బంది కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతు నవధాన్యాలు ఒక ఎకరానికి పది నుంచి 15 కేజీలు చొప్పున వేసుకుని భూమిని సారవంతం చేసుకోవడం వల్ల ప్రదాన పంటకు అవసరమైన సూక్ష్మ, స్థూల పోషకాలు సమృద్ధిగా లభించడం దిగబడులు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జట్టు ట్రస్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.ప్రహరాజ్, డిస్ట్రిక్ పర్సన్ మానస, తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌కి సీలు పడింది..

పార్వతీపురం, మే 14, ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లాలో స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్ పడింది. స్ట్రాంగ్ రూమ్‌లను అత్యంత భద్రత మధ్య ఉద్యాన కళాశాలలో ఏర్పాటు చేశారు. సోమవారం పోలింగ్ అనంతరం ఉద్యాన కళాశాల వద్ద ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రాలకు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల నుంచి ఇవిఎంలు, ఇతర ఎన్నికల సామాగ్రి పూర్తిస్థాయిలో పరిశీలించి రిటర్నింగ్ అధికారులు, వారి సిబ్బంది తీసుకున్నారు. అన్ని ప్రక్రియలలు పూర్తయిన తరువాత మంగళవారం పార్లమెంటరీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులుగా ప్రమోద్ కుమార్ మెహర్ర, పార్లమెంటరీ నియోకజవర్గ పోలీస్ పరిశీలకులు నయీం ముస్తఫా మస్సూరి, వివిధ పార్టీ ప్రతినిధులు సమక్షంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్‌కుమార్, పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్, అరుకు పార్లమెంటరీ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి ఎస్.ఎస్.శోభిక, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, సాలూరు శాసన సభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి.విష్ణుచరణ్, సీంతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, పాలకొండ రిటర్నింగ్ అధికారి శుభం బన్సల్, పార్వతీపురం రెవెన్యూ డివిజనల్ అధికారి, పార్వతీపురం శాసన సభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి, కురుపాం శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి.వెంకటరమణ సీల్ వేశారు. పార్లమెంటు శాసనసభ నియోజకవర్గాలకు వేర్వేరుగా స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. స్ట్రాంగ్ రూమ్‌లోని వివిధ పార్టీల ప్రినిధులు వెళ్ళి పరిశీలించిన అనంతరం సీల్ వేశారు. పార్టీల ప్రతినిధులు సీల్‌పై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవ నాయుడు, ఎస్డీసీ ఆర్.వి. సూర్యనారాయణ, అదనపు ఎస్పీ డాక్టర్ ఓదిలీప్ కిరణ్, ఎఎస్పీ సునీల్ పరోన్, వివిధ పార్టీల ప్రతినిధులు, వైఎస్సార్సీపీ ప్రతినిదులు, పి.సత్యనారాయణ, జె.ఈశ్వరరావు, (సాలూరు) ఎస్.శ్రీనివాసరావు, టీడీపీ ప్రతినిధులు బి.సీతారామరావు, జి.వెంకటనాయుడు, పి.వెంకటనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్లమారమ్మ తల్లి పండుగ

దత్తిరాజేరు, మే 14, ప్రభాతవార్త



మండలలోని పెదకాద గ్రామ ప్రజలు నల్లమారమ్మ తల్లి పండుగను ఘనంగా జరుపుకొన్నారు. మంగళవారం తెల్లవారుజాము నుంచి భక్తులు తల్లికి పసుపు కుంకుమ, కోళ్ళుతో మొక్కులు తీర్చుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి అని చుట్టు పక్కల గ్రామ ప్రజలకు ప్రగాఢ విశ్వాసం. ప్రతీ సంవత్సరం ఈ పండుగ జరుపుకొంటామని గ్రామస్తులు తెలిపారు.

## మందుబాబుల చిందులు..

సాలూరు, మే 14, ప్రభాతవార్త



ఎన్నికల్లో భాగంగా రెండో రోజుల నుంచి మద్యం దుకాణాలు మూయడంతో ప్రభుత్వ ఆదేశాలతో మంగళవారం ఉదయం 11 గంటలకు మద్యం దుకాణం తెరవడంతో మద్యం ప్రియులు పోటెత్తారు. క్యూలో నిలబడిన మందుబాబులు ఇక్కడ కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆరోపిస్తున్నారు. గతంలోనే బాగుండేదని తమకు నచ్చిన బ్రాండ్లు దొరికేవని ఇప్పుడు చాలా దారుణంగా రేటు పెంచి మరీ బ్రాండ్ మద్యం దొరకకపోవడం ఒకింత మద్యం బాబులు కలత చెందుతున్నారు. మా గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇలా క్యూలో నిలబడలేక చాలాబాధపడుతున్నామని ఆ బాధను కాసేంత మద్యం పుచ్చుకుని మరిచిపోవడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

## స్ట్రాంగ్‌రూమ్‌ల్లో భద్రంగా ఈవీఎంలు

విజయనగరం, మే 14, ప్రభాతవార్త ప్రతినిధి



ఓటింగ్ ప్రక్రియ ముగియడంతో ఈవిఎంలను స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్ర పరిచారు. లెండి ఇంజనీరింగ్ కళాశాలలో చీపురుపల్లి, రకాజాం, నెల్లిమర్ల, ఎస్.కోట, గజపతినగరం నియోజక వర్గాల ఈవిఎంలను, జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయంలో విజయ నగరం బొబ్బిలి నియోజకవర్గాల ఈవి ఎంలను భద్రపరిచారు. జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఆయా నియోజకవర్గాల సాధారణ ఎన్నికల పరిశీలకులు హనీష్‌చాబ్రా, తలాత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా పర్యవేక్షణలో నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, అభ్యర్థులు వారి ప్రతినిధులు సమక్షంలో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్ వేశారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సిసి కెమెరాలు, బారికేడింగ్, పటిష్టమైన భద్రీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. వీటికి సమీపంలోనే కౌంటింగ్ హాళ్లలో సిద్దం చేసి, జూన్ 4న ఓట్ల లెక్కింపు చేయనున్నారు.

## వైసీపీ పప్పులు ఉడకలేదు..! : అదితి గజపతి రాజు

విజయనగరం, మే 14, ప్రభాతవార్త ప్రతినిధి

సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో ఓటు వేసిన ప్రతీ ఒక్కరికీ విజయనగరం శాసనసభా నియోజకవర్గ కూటమి అభ్యర్థిని పూసపాటి అదితి గజపతి రాజు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రశాంతతకు మారుపేరైన విజయనగరంలో ఎన్నికల సమయంలో కూడా ఇంతకు మునుపెన్నడూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగలేదని వా ్యఖ్యానించారు. కానీ సోమవారం పోలింగ్ జరుగుతున్న సమయంలో వైసీపీ మూకలు పలు చోట్ల ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసేందుకు విశ్వ ప్రయత్నం చేశాయని ఆమె ఆరోపించారు. గొల్లలపేట, గుంకలాంతో పాటు విజయనగరంలోని రంగిరేజు వీధిలోని పోలింగ్ స్టేషన్ల వద్ద వైసీపీ మూకలు గందరగోళం సృష్టించే ప్రయత్నం చేసి విఫలమయ్యాయని ఆక్షేపించారు. ఆ యా పోలింగ్ స్టేషన్ల వద్ద లోపల ఉన్న వారిని బయటకు రానివ్వకుండా బయట ఉన్న వారిని లోపలకు పంపకుండా వైసీపీ నాయకులు తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, అయితే అలాంటి సంఘటనలను కూటమి నాయకులు, కార్యకర్తల సహకారంతో సమర్ధవంతంగా అడ్డుకోగలిగామని ఆమె పేర్కొనా ్నరు. ఆ యా సంఘటనలకు సంబంధించి ఎస్పీతో మాట్లాడిన అనంతరం వైసీపీ నాయకుల ఆగడాలకు అడ్డుకట్ట పడిందని, కేంద్ర బలగాలు కూడా సహకరించాయని ఆమె అన్నారు. ఓటు వేసేందుకు ఇతర ప్రాంతాల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవడం శుభ పరిణామమని ఆమె హర్షం వ్యక్తం చేశారు. నిన్న జరిగిన పోలింగ్‌కు సహకరించడంతో పాటు ఓటు వేసిన ప్రతీ ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కూటమి నాయకులు, కార్యకర్తలతో పాటు శ్రేయోభిలాషులు, అభిమానులకు కూడా ఆమె ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కూటమి ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పల నాయుడు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.



## సీబీఎస్ఈ పదోతరగతి పరీక్షా ఫలితాల్లో పోర్ట్ సిటీ విజయకేతనం

విజయనగరం అర్బన్, మే 14, ప్రభాతవార్త



సీబీఎస్ఈ పదోతరగతి పరీక్షా ఫలితాలలో పోర్ట్‌సిటీ పాఠశాల విద్యార్థులు విజయకేతం ఎగుర వేశారు. సీపాన తీక్షణ 500 మార్కులకు 485 మార్కులతో ప్రథమ స్థానాన్ని, ఎస్.ఎం.ఎస్ మైలవరపు శ్రీవరుణ్ 484 మార్కులతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. శతశాతం ఉత్తీర్ణ సాధించడమే కాకుండా పరీక్షకు హాజరైన 66 మంది విద్యార్థులలో 63 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల చైర్మన్ కె.ఎ.పి.రాజు (శివ) మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు పదోతరగతి స్టేట్ పరీక్షా ఫలితాలలో మాత్రమే కాకుండా సీబీఎస్ఈ పరీక్షా ఫలితాలలో కూడా మంచి మార్కులు సాధించడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైఋమన్ చంటి, ప్రిన్సిపాల్ రోయినా ఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ తదితరులు విద్యార్థులను అభినందించారు.

## స్ట్రాంగ్ రూముల్లో ఈవీఎంలు భద్రం.. మూడంచెల భద్రత ఏర్పాటు

శ్రీకాకుళం, మే 14, ప్రభాతవార్త



ఓటింగ్ ముగియడంతో శ్రీకాకుళం జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలన్నింటినీ భారీ పోలీస్ భద్రత మధ్య శివాని ఇంజనీరింగ్ కళాశాలలో భద్రపరిచారు. జిల్లా ఎన్నికల పరిశీలకులు శేఖర్ విద్యార్థి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్, ఆయా నియోజకవర్గాలకు చెందిన ఆర్ఓలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థుల సమక్షంలో మంగళవారం ఉదయం వాటికి సీళ్లు వేశారు. మూడంచల భద్రత వ్యవస్థను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈవీఎంలు నిక్షిప్తం చేసిన స్ట్రాంగ్ రూముల వద్ద ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) కేంద్ర భద్రతా దళాలు పహారా కాయనుండగా, దాన్ని వెలుపల వైపు రాష్ట్ర రిజర్వ్ పోలీస్ దళాలు బందోబస్తు నిర్వహిస్తాయి. కళాశాల చుట్టుప్రక్కల మరో బృందం షిఫ్టుల వారీగా విధులు



నిర్వహిస్తాయి. ఇలా మూడు అంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇది కాకుండా సీసీ కెమెరాలు నిఘాతో పాటు రికార్డింగ్ కూడా చేస్తాయి. ఓటింగ్ ప్రక్రియ ముగియగానే సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సీల్ చేసిన ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు జీపీఎస్ అనుసంధానం చేసిన ట్రాకింగ్ వాహనాలలో చిలకపాలెం చేరుకోగా వాటిని అభ్యర్థుల సమక్షంలో లెక్కింపు కేంద్రమైన శివాని ఇంజనీరింగ్ కళాశాల స్ట్రాంగ్ రూమ్ చేర్చారు. మంగళవారం వాటికి సీళ్లు వేశారు. ఓట్ల లెక్కింపు జూన్ 4న జరగనుంది. కౌంటింగ్ పూర్తయ్యే వరకు ఈవీఎంలు,. వీవీ ప్యాట్‌ల భద్రతపై ఏవైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించవచ్చునని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. కార్యక్రమంలో మరో ఎన్నికల పరిశీలకులు సందీప్‌కుమార్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, టెక్కలి ఆర్ఓ నూరుల్‌కమార్, శ్రీకాకుళం కార్పోరేషన్ కమిషనర్ తమీమ్ అన్సారియా, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

## వీరఘట్టం మండలంలో 75.6శాతం పోలింగ్

వీరఘట్టం, మే 14, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలలో భాగంగా సోమవారం జరిగిన పోలింగ్‌లో వీరఘట్టం మండలంలో 75.6% మంది తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. మండలంలో 51,338 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవల్సి ఉండగా 38,852 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మేజర్‌ప ంచాయతీ వీరఘట్టంలో 11,383 మంది ఓటర్లుకు గాను 7,840 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే దశుమంతపురం పంచాయతీలో 1281 గాను 943 మంది, చిదిమి పంచాయతీలో 1402కు గాను 1045 మంది, సంతనర్సిపురం పంచాయతీలో 1339కు గాను 929 మంది, రేగులపాడు, బొడ్లపాడులో 1545 గాను 1188 మంది, వండువ పంచాయతీలో 1748 మందికి గాను 1377 మంది, ఆడారులో 1169కి 904, బిటివాడలో 1355కి 1151, తెట్టంగి పంచాయతీలో 2040కి 1560 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే తలవరంలో 2460కి 1857, సనసనందివాడలో 858 కి 711, కత్తుల కవిటిలో 1064కి 780, ఎం.రాజపురంలో 780కు 607, కుంబిడిలో 605కు 579, హుస్సేన్‌పురం, గడవలసలో 1650కు 1253, నడుకూరులో 2069కి 1472, కంబరవలసలో 700కు 513, కంబరలో 1664కు 1380, విక్రమపురంలో 1050కు 854, కిమ్మిలో 839కి 702, చిట్టపుడివలసలో 913కు 715, కొట్టుగుమ్మాడలో 1097కు 904, నీలానగరం పంచాయతీలో 1280కు 899 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా గడగమ్మలో 736కు 608 మంది, పివిఆర్‌పురంలో 1024కు 755, యు వెంకంపేటలో 802కు 618, తూడిలో 1213కు 899, చినగోర, మూలలంకలలో 858కు 785, చలివేంద్రిలో 2518కి 1942, కుమ్మరిగుంటలో 780కు 508, మొట్టువెంకటాపురంలో 859కి 748, నడిమికెళ్ల పంచాయతీలో 2257కు 1796మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో అత్యధికంగా చినగోర గిరిజన పంచాయతీలో 91.4 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకోగా అత్యల్పంగా సంత నర్సిపురం పంచాయతీలో 69.3% వినియోగించుకున్నారు.

## అందరికీ థ్యాంక్స్..! : కొలగట్ల వీరభద్రస్వామి



విజయనగరం, మే 14, ప్రభాతవార్త ప్రతినిధి

జగన్ సంక్షేమ పాలన, ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఓటు వేశారని డిప్యూటీ స్పీకర్, విజయనగరం వైసీపీ అభ్యర్థి కోలగట్ల వీరభద్ర స్వామి పేర్కొన్నారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ సంక్షేమ పారదర్శకంగా జరగడంతో పాటు ఆయన ప్రకటించిన మ్యానిఫెస్టోను ఆమోదించడం వల్లనే పోలింగ్ శాతం పెరిగిందన్నారు. చంద్రబాబు పాలన-జగన్ పాలన మధ్య వ్యత్యాసాన్ని చూసి ప్రజలు మళ్ళీ వైసీపీ మద్దతు తెలిపారన్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలను వైసీపీ కైవసం చేసుకుంటుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అలాగే విజయనగరం ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా బెల్లాన కు మంచి మెజార్టీ వస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థకు వైసీపీకి కలిసొచ్చే అంశాలని ఆయనన్నారు. జగన్ పాలన చూసి ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోటే జగన్‌ను ఒంటరిగా ఎదుర్కొనే సాహసం చేయలేక కూటమిగా ఏర్పడ్డారని ఆయన ఆక్షేపించారు. వ్యవస్థలను మేనేజ్ చేసే చంద్రబాబు ఎన్నికల ఏజెంట్ల గుర్తింపు కార్డులను కూడా పసుపు రంగులో వచ్చేట్టు అధికారులను ప్రలోభాలకు గురి చేయడం సమంజసం కాదని స్వామి విమర్శించారు. పార్టీకి చెందిన పలువురు నాయకులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## సరుబుజ్జిలి విద్యార్థికి ఏపిఆర్టీసీ పరీక్షల్లో రాష్ట్ర స్థాయి 48వ ర్యాంకు


ఆముదాలవలస (సరుబుజ్జిలి) మే 14, ప్రభాతవార్త



సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల అకౌంటింగ్ అండ్ టేక్సేషన్ విద్యార్థి కూరాకుల మహేష్ సత్తా చాటాడు. ఏపీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ప్రవేశపరీక్షలో రాష్ట్రస్థాయిలో ఏకంగా 48వ ర్యాంకు సాధించాడు. ఇంటర్మీడియెట్ పాసైన విద్యార్థులకు డిగ్రీలో ఉచితంగా రెసిడెన్షియల్ విద్యను అందించేందుకు ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏటా ఏపీఆర్డీసీ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తోంది. ఈ పరీక్ష కోసం వేల సంఖ్యలో విద్యార్థులు పోటీ పడుతుంటారు. బూర్జ మండలం అన్నంపేట గ్రామానికి చెందిన కూరాకుల సూర్యనారాయణ కుమారుడైన కూరాకుల మహేష్ పేదరికంలో ఉంటూ సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాడు. గత ఏడాది ఫస్ట్ ఇయర్ ఫలితాలలో 469 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచాడు. అదే ఏడాది మాస్టర్ మైండ్స్ సంస్థ నుంచి నగదు పురస్కారం కూడా పొందాడు. గత ఎన్ఎస్ఎస్ పీఓ దుగ్గివలస రాంప్రసాద్, కామర్స్ అధ్యాపకురాలు బి.సంగీత సహకారంతో తాను స్టేట్ ర్యాంకు సాధించగలిగానని మహేష్ తెలిపాడు. రాబిల్లి భూషణరావు, లైబ్రేరియన్ ఆకెళ్ల రామారావుద, ఆంగ్ల అధ్యాపకులు రామకృష్ణ, నాగేంద్ర, రమేష్ సాహు, శ్రీనివాసరావు తదితరులు మహేష్‌ను అభినందించారు.

## ఇచ్ఛాపురంలో 69.77 శాతం పోలింగ్

ఇచ్ఛాపురం, మే 14, ప్రభాతవార్త




ఇచ్ఛాపురం నియోజకవర్గ సార్వత్రిక ఎన్నికల్లో 69.77 శాతం పోలింగ్ పూర్తయినట్లు రిటర్నింగ్ అధికారి సుదర్శన్‌దొర అధికారికంగా వెల్లడించారు. 299 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 2,68,202 ఓటర్లుకు గాను 1,87,136 ఓట్లు పోలైనట్లు చెప్పారు. వీటిలో పురుష ఓటర్లు 84356 కాగా మహిళ ఓటర్లు 102778 మంది ఉన్నారు. పురుషుల కంటే మహిళలు అధికంగా 18422 మంది ఓట్లు వేసిన వారిలో ఉన్నారు. పోలింగ్ రోజు అర్ధరాత్రి వరకు అన్ని బూత్‌ల్లో పోలింగ్ కొనసాగడంతో ఆలస్యమైంది. ఎట్టకేలకు ఈవీఎంలు స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. జూన్ 4వరకు అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమై ఉంటుంది.

## సీబీఎస్ఈ ఫలితాల్లో జ్ఞానభారతి విద్యార్థుల హవా

ఇచ్ఛాపురం, మే 14, ప్రభాతవార్త



సీబీఎస్ఈ పరీక్ష ఫలితాల్లో జ్ఞాన భారతి సీనియర్ సెకండరీ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 10వ తరగతి మరియు 12వ తరగతి పరీక్షలు వెలు వడ్డాయి. 10వ తరగతిలో 72 మంది హాజరై శతశాతం ఉత్తీర్ణత సాధించారు. 50 మంది ఫస్ట్‌క్లాస్‌లో, 18 మంది సెకండ్ క్లాస్‌లో, నలుగురు తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. 87 శాతం మార్కులతో ఉమ్మి అబిబ అత్తారి 86.6 శాతం మార్కులతో సుమిత్‌కుమార్ సాహులు మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. 12వ తరగతి ఫలితాల్లో కూడా 24 మంది హాజరై శతశాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్‌క్లాస్‌లో 18 మంది, సెకండ్ క్లాస్లఓ ఆరుగురు ఉత్తీర్ణత సాధించారు. 72 శాతం మార్కులు, పిల్లి శైలజ 69.8 శాతం మార్కులతో బాసి లక్ష్మిదేవిరెడ్డి మొదటి రెండు స్థానాలు సాధించారు. జ్ఞానభారతి సెక్రటరీ జోహార్‌ఖాన్, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్ఎం రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, అలీంఖాన్, సయ్యద్ సుల్తానా, తదితరులు అభినందించారు.

## ఏపీఆర్‌జేసీలో 32వ ర్యాంకు సాధించిన ప్రజ్ఞప్రియ

కోటబొమ్మాళి, మే 14, ప్రభాతవార్త



మండలం ఊడికలపాడు గ్రామానికి చెందిన సనపల ప్రజ్ఞప్రియ మంగళవారం విడుదలైన ఏపీఆర్‌జేసీ ఫలితాల్లో స్టేట్‌లో 32వ ర్యాంకు సాధించింది. ప్రజ్ఞప్రియతో పాటు చాప జ్యోత్స్న 299వ ర్యాంకు, బి.కీర్తి 367వ ర్యాంకు, బి.లిఖిత్ 674వ ర్యాంకులతో ఏపీఆర్‌జేసీలో కోటబొమ్మాళి మండల కేంద్రంలో గల విజ్ఞాన్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వీరికి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు ఎస్.చైతన్య, ఎన్.జగదీష్‌లు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అలాగే జై హనుమాన్ కోచింగ్ సెంటర్‌కు చెందిన పెద్దిన భవాని 53వ ర్యాంకు, సుంకరి రజిత 143వ ర్యాంకు, పేడాడ నారాయణలు ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచారు. వీరికి ఆ కోచింగ్ సెంటర్ అధ్యాపకులు సిమ్మన్న, షన్ముఖరావు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. తమ పిల్లలకు మంచి ర్యాంకులు రావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు కోచింగ్ సెంటర్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

इंडियन बैंक
ఇండియన్ బ్యాంక్

శ్రీకాకుళం మెయిన్ బ్రాంచ్, డోర్ నెం.2-2-25, ముద్దాడ చిన్నబాబు హాస్పిటల్, వన్ వే ట్రాఫిక్ రోడ్డు, శ్రీకాకుళం - 532001. ఫోన్: 08942-224600,222495, ఇ-మెయిల్ : s070@indianbank.co.in

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, శ్రీకాకుళం మెయిన్ శాఖ యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.15-06-2024న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, శ్రీకాకుళం మెయిన్ శాఖకు బకాయి మొత్తం ది.09-08-2021 నాటికి రూ.24,12,896/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల తొంభై ఆరు రూపాయలు మాత్రము) తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత /తనఖాదారు(లు): మెస్సర్స్ నాయుడు HDPE పైప్స్ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్ : శ్రీ వల్లె రమణ, తండ్రి : తావడు (ఋణగ్రహీత), డి.నెం2-31, మెయిన్ వీధి, పెద్ద లింగాలవలస గ్రామం, లావేరు మండలం, శ్రీకాకుళం జిల్లా & శ్రీ లూకాలపు అప్పల నాయుడు, తండ్రి : శ్రీ లక్ష్మణరావు (హామీదారు), డోర్ నెం.1-19బి, బిసి కాలనీ, పెద్ద లింగాలవలస గ్రామం, వెంకటాపురం పోస్ట్, లావేరు మండలం, శ్రీకాకుళం జిల్లా.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన అస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| ఆస్తి-1: ఆంధ్రప్రదేశ్, విజయనగరం జిల్లా, చీపురుపల్లి సబ్ డిస్ట్రిక్ట్, పి.కె. పాలవలస గ్రామ పంచాయితీ, భూలోకపతి వరకట్టు గ్రామం వద్ద సర్వే నెం.12 భాగం లోని 0.08 సెంట్ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం (యజమాని-లూకాలపు అప్పలనాయుడు, తండ్రి : లక్ష్మణరావు లూకాలపు, పెద్ద లింగాలవలస గ్రామం). హద్దులు : తూర్పు : హక్కుదారుని మెట్ట భూమి, దక్షిణం : దారి, పడమర : లూకాలపు యశోద కంపెనీ, ఉత్తరం : హక్కుదారుని మెట్ట భూమి. ఆస్తి-2: ఆంధ్రప్రదేశ్, విజయనగరం జిల్లా, చీపురుపల్లి సబ్ డిస్ట్రిక్ట్, పి.కె. పాలవలస గ్రామ పంచాయితీ, భూలోకపతి వరకట్టు గ్రామం వద్ద సర్వే నెం.12 భాగం లోని HDP యూనిట్ సెటప్‌తో గల 0.20 సెంట్ల విస్తీర్ణం గల స్థలం శ్రీ వల్లె రమణ (మెస్సర్స్ నాయుడు HDPE పైప్స్ యొక్క ప్రొప్రయిటర్) గారికి లీజుకు ఇవ్వబడినది. (యజమాని-లూకాలపు అప్పలనాయుడు, తండ్రి : లక్ష్మణరావు లూకాలపు, పెద్ద లింగాలవలస గ్రామం). హద్దులు : తూర్పు : ఎల్. అప్పలనాయుడు గారి కుటుంబం యొక్క మెట్ట భూమి, దక్షిణం : బండి దారి, పడమర : ఎల్. అప్పలనాయుడు గారి కుటుంబం యొక్క మెట్ట భూమి, ఉత్తరం : లూకాలపు పాపాయమ్మ మరియు ఇతరుల మెట్ట భూమి. | రూ. 52,92,000/- (అక్షరాల యాభై రెండు లక్షల తొంభై రెండు వేల రూపాయలు మాత్రమే) | రూ. 5,29,000/- (అక్షరాల ఐదు లక్షల ఇరవై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే) | 15-06-2024 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIB3179582630 | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.14.06.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నపుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : శ్రీకాకుళం
తేది : 03-05-2024

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్

# పడి లేచిన బెంగళూరు

ఆట



## పది రోజుల్లో పది నుండి ఐదో స్థానం
## మరో మ్యాచ్‌తో ప్లే ఆఫ్స్‌కు టీమ్
## 18న చెన్నైతో చివరి లీగ్

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17లో దారుణ వైఫల్యాలతో విమర్శల పాలైన రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు పని ఇక అయిపోయిందనుకున్న తరుణంలో మళ్లీ విధ్వంశాలు సృష్టిస్తూ తన సత్తా ఏంటో చూపుతోంది. వరుస మ్యాచులోనఓటమి పాలై ప్లే ఆఫ్స్‌కు దూరమైందనుకున్న తరుణం లో పడి లేచిన కెరటంలా విజృంభిస్తోంది. ఓ దశలో తొలి 8 మ్యాచ్‌ల్లో ఒకటిగెలిచి ప్లేఆఫ్స్ రేసు నుండి అన్ని జట్ల కంటే ముం దే నిష్క్రమించినట్లు కనిపించిన బెంగుళూరు ఆ తర్వాత మాత్రం టాప్ గేర్‌లో దూసుకెళుతోంది. ఆల్ రౌండ్ ప్రదర్శనతో వరుస విజయాలు సాధిస్తూ 10రోజుల వ్యవధిలోనే అట్టడుగు స్థాయి నుండి 5వ స్థానానికి వచ్చి చేరింది. అంతేకాకుండా తన నెట్ రన్ రేట్‌ను గణనీయంగా పెంచుకుంటూ,ఇప్పుడు ప్లేఆఫ్స్ దిశగా దూసుకెళుతోంది. దీంతో ప్లేఆఫ్స్ చేజారిందనుకున్న క్రికెట్ అభిమానుల నిరాశకు తాజాగా ఆశల ఊపిరిపోస్తోంది. వరుస విజయాలతో ఎట్టకేలకు ప్లే ఆఫ్స్‌కు కూత వేటు దూరానికి దగ్గరైంది. మరో మ్యాచ్‌లో గెలిస్తే ప్లే ఆఫ్స్‌కు చేరుకునే అవకాశానికి దగ్గరైంది. తాజాగా జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు వరుసగా ఐదో విజయాన్ని నమోదు చేసింది. దీంతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానానికి చేరింది. ఈ సీజనులో తొలి 8 మ్యాచ్‌ల్లో ఒకే విజయం సాధించి బెంగుళూరు రెండు పాయింట్లు మాత్రమే కలిగి ఉంది. నెట్ రన్‌రేట్ కూడా 1.05తో ఉంది. దీంతో ఈ జట్టు ఇంటికి చేరిందనుకుని అందరకూ భావించారు. ఆతర్వాత వరుసగా 5 మ్యాచ్‌ల్లో గెలుపొందింది. గుజరాత్ టైటాన్స్‌ను రెండు సార్లు, పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించింది. మెరుగైన నెట్ రన్ రేట్ పెరగడంతో కేవలం పది రోజుల వ్యవధిలోనే పాయింట్ల పట్టికలో పదో ప్లేస్ నుండి ఐదవ ప్లేస్‌కు ఎగబాకింది. లీగ్ దశలో చివరి మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, అందులో గెలిస్తే ప్లే ఆఫ్స్‌కు చేరే అవకాశం ఉంటుంది. కాగా ఈ నెల 18న చెన్నై సూపర్ కింగ్స్‌తో తన చివరి లీగ్ దశ మ్యాచ్ ఆడనుంది. ఏడు ప్లేసులో ఉన్న లక్నో సూపర్ జెయింట్స్ ఈ నెల 14 మ్యాచ్‌తో కలిపి మరో రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ప్లే ఆఫ్స్ అవకాశాలు మెరుగు పడాలంటే ఈ రెంటింట్లో కనీసం ఒక్క దాంట్లో అయిన లక్నో ఓడిపోవాలి. ఇక బెంగుళూరు జట్టు తన చివరి మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఫస్ట్ బ్యాటింగ్ చేస్తే దాదాపు 18 పరుగుల తేడాతో ఓడించాల్సి ఉంది. రెండో బ్యాటింగ్ చేస్తే 18.1 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేజ్ చేయాలి. ?ఇక ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్, లక్నోసూపర్ జెయింట్స్‌లు సైతం రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో సమానంగా పాయింట్లు కలిగి ఉన్నా నెటన రన్ రేట్ తక్కువగా ఉంది.



## ఎలోర్డా కప్‌లో నిఖత్ శుభారంభం

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక మైన ఎలోర్డా కప్‌లో వరల్డ్ ఛాంపియన్, ఇండియన్ స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ శుభారంభం చేసింది. కజకిస్తాన్‌లోని ఆస్టానా వేదికగా జరిగిన 52 కేజీ తొలి రౌండ్‌లో నిఖత్ తన ప్రత్యర్థి రఖైంబర్డి ఝున్‌సయాపై పంచ్‌ల వర్షం కురిపించింది. 5-0తో ఘన విజయం సాధించింది. 48 కేజీల విభాగంలో మీనాక్షి 4-1తో కజకిస్థాన్ బాక్సర్ గాస్సిమోవా రోక్సానాను ఓడించింది. అలాగే 50 కేజీల బౌట్‌లో అనామిక కూడా గెలిచింది. ఆమె పంచ్‌ల దెబ్బకు ప్రత్యర్థి జుమాబయేవా అరైలిమ్ తట్టుకోలేకపోవడంతో మొదటి రౌండ్ లోనే పోటీని ఆపిన రిఫరీ అనామికను విజేతగా ప్రకటించారు. అయితే ఇష్మీత్ సింగ్ 75 కేజీల విభాగంలోను, సోనియా 54 కేజీల విభాగంలో తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు.



## టీమిండియా హెడ్ కోచ్ భర్తీకి నోటిఫికేషన్
### దరఖాస్తులకు ఈ నెల 27 చివరి తేదీ

**ఢిల్లీ:** టీమిండియాకు కొత్త హెడ్ కోచ్ నియామకంపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) దృష్టి సారించింది. 1971 నుండి 2021 వరకూ హెడ్ కోచ్‌లుగా పలువురు పనిచేశారు. 2021 నుండి పనిచేస్తున్న ప్రస్తుత కోచ్ రాహుల్ ద్రవిడ్ జూన్1 నుండి అమెరికా వేదికగా జరగబోయే టీ 20 వరల్డ్ కప్ ఈవెంట్‌తో పదవీ కాలం ముగుస్తోంది. దీంతో ఈ పదవి భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హత కలిగిన వారు ఈ నెల 27వ తేదీ లోగా దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. అప్లికేషన్లను పరిశీలించి షార్ట్ లిస్ట్ చేసిన క్యాండిడేట్లను మాత్రమే పర్సనల్ ఇంటర్వ్యూకు పిలుస్తామని నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. బోర్డు నిర్దేశించిన అర్హతలు ప్రకారం 60 ఏళ్ల కంటే తక్కువ వయస్సుతో పాటు, కనీసం 30 టెస్టులు, 50 వన్డేలు ఆడి ఉండాలని పేర్కొంది. అంతే కాకుండా కనీసం రెండేళ్లు జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని వెల్లడించింది. ఎంపికైన హెచ్ కోచ్ టీ 20 వరల్డ్ కప్ టోర్నీ ముగిసిన వెంటనే జూలై 1 నుండి బాధ్యతలు స్వీకరిస్తారు. 2027 డిసెంబరు 31 వరకూ ఈ పదవిలో కొనసాగుతారు. కొత్త కోచ్‌గా బాధ్యతలు చేపట్టబోయే వారు శ్రీలంకలో జరిగే టెస్టు మ్యాచ్ బాధ్యతలు అందుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ, సొంతగడ్డపై జరిగే బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లతో టెస్టు సిరీస్‌లు, 2025లో పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్ ట్రోఫీ, ఇంగ్లాండ్ టూర్, తదుపరి శ్రీలంకతో జరగబోయే టీ 20 వరల్డ్ కప్, 2027లో దక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న వన్డే వరల్డ్ కప్‌లకు కూడా అటెండ్ కావాల్సి ఉంటుంది. వీటన్నింటితో పాటు టీమిండియాలో ప్రస్తుత సీనియర్లు అయిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలతో కలిసి జట్టును ముందుకు నడిపించాల్సి ఉంటుంది.



## ఒలింపిక్స్‌కు భారత్ షూటర్లకు బెర్త్ ఖాయం

**ఢిల్లీ:** పారిస్‌ఒలింపిక్స్‌లో భారత్ మహిళా షూటర్లు బెర్త్ సాధించారు. వీరిలో హైదరాబాద్‌కు చెందిన షూటర్ ఇషా సింగ్ కూడా ఒలింపిక్స్ బెర్తును దక్కించుకున్న వారిలో ఉంది. భోపాల్ వేదికగా జరుగుతున్న ఒలింసిక్స్ సెలక్షన్ ట్రయల్స్‌లో భాగంగా మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్ టీ 4లో భారత్ స్టార్ షూటర్లు మనూ భాకర్ 586 స్కోరు చేయగా, ఇషా సైతం 586 పాయింట్లతో టాప్-2లో నిలిచింది. దీంతో పారిస్ ఒలింపిక్స్‌లో ఖరత్ కోటాను ఖాయం చేశారు. కాగా ఇదే విభాగంలో అనిష్ భన్వాలా, విజయ్‌వీర్ సింగ్‌లు సైతం ఒలింపిక్స్‌కు అర్హత సాధించడం విశేషం.

## మూడోరోజూ లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, మే 14:** స్టాక్ సూచీలు మూడో రోజు కూడా లాభాల్లోనే ముగిసాయి. నిఫ్టీ 22,200 స్థాయిలో స్థిరపడితే సెన్సెక్స్ 73,104.61 పాయింట్ల వద్ద ట్రేడింగ్ నిలిపి వేసింది. నిఫ్టీలో మెటల్, ఆటో, ఆయిల్ అండ్ గ్యాస్ సూచీలు లాభాల్లో నడిచాయి. ఎఫ్ఎంసిజి, ఫార్మా, హెల్త్‌కేర్ షేర్లు క్షీణించాయి. ఇక ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్‌పరంగా చూస్తే 328.48 పాయింట్లు పెరిగి 73,104.61 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 సూచి 113.80 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగించింది. కీలక సూచీలన్నీ ఎంతో మద్దతుగానిలిచాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచి 1.14శాతం, స్మాల్‌క్యాప్ సూచి 1.79శాతం పెరిగాయి. మార్కెట్లలో 2698 కంపెనీల షేర్లు పెరిగాయి. 1116 కంపెనీల షేర్లు క్షీణించాయి. మొత్తం 109 కంపెనీల షేర్లు స్థిరంగా ముగిసాయి. ఎన్ఎస్ఇ ఇండియా అనిశ్చితి సూచీ 1.96శాతం క్షీణించి 20.20కి చేరింది. నిఫ్టీ మెటల్‌సూచి 2.77శాతం పెరిగి 9347.15కి పెరిగింది. సూచీ 5.72శాతం మేర మూడు ట్రేడింగ్‌లలో పెరిగింది. నేషనల్ అల్యూమినియం కంపెనీ 6.87 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 5.49శాతం, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా 4.81శాతం, వేదాంత 4.66శాతం, జిందాల్ స్టెయిన్‌లెస్ 4.63శాతం జిందాల్ స్టీల్ అండ్ పవర్ 4.12శాతం, ఎన్ఎండిసి 3.56శాతం, హిందూస్థాన్ కాపర్ 3.35శాతం, జెఎస్‌డబ్ల్యు స్టీల్ 2.37శాతం, హిందాల్కో ఇండస్ట్రీస్ 2.06శాతం పెరిగాయి. ఇతరత్రా హిందూస్థాన్ జింక్ మాత్రం 3.13శాతం క్షీణించింది. ఆరతి ఫార్మాల్యాబ్స్ 16.65శాతం పెరిగింది. నికరలాభాలు 52శాతం పెరగడమే ఇందుకు కారణం. ఎథోస్ 5.14శాతం పెరిగింది. ఎలక్ట్రోస్టీల్ క్యాస్టింగ్స్ 7.82శాతం పెరిగింది. వీటన్నింటికీ కంపెనీ నికరలాభాలు ఎంతో మద్దతు నిచ్చాయి. జిందాల్ స్టీల్ అండ్ పవర్ 4.33శాతం కోచిన్ షిప్ యార్డ్ 11.82శాతం, కోరమాండల్ ఇంటర్నేషనల్ 2.33శాతం పెరిగాయి. ఇక జైడస్ వెల్‌నెస్ షేర్లు 0.75 శాతం పెరిగాయి. కంపెనీ నికరలాభాలు 3.4శాతం పెరగడంతో షేర్లకు దన్నుగా నిలిచాయి. దేవయాని ఇంటర్నేషనల్ 0.71శాతంపెరిగింది. ఇవిఆర్ఐనాక్స్ 1.43 శాతం క్షీణించింది. గ్లోబల్ మార్కెట్లపరంగాచూస్తే యూరోప్, ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ట్రేడ్‌అయ్యాయి. గ్లోబల్ ఇన్వెస్టర్లు అమెరికా తాజా ద్రవ్యోల్బణగణాంకాలపై ఫోకస్ పెంచారు. జపాన్ టోకు ధరల ద్రవ్యోల్బణ సూచి 0.9శాతం పెరిగింది. అమెరికా మార్కెట్లు మిశ్రమంగా ముగిసాయి. డౌజోన్స్ 0.21శాతం క్షీణించింది. ఎస్అండ్‌పి 500 నిలకడగా కొనసాగింది. ఇక నాస్‌డాక్ స్వల్ప లాభాలు అంటే 0.29 శాతం పెరిగింది.



## ఆఫీసుకు రాకుంటే ఉద్వాసన తప్పదు..

**ముంబై, మే 14:** ఆఫీసులకు రావాలని చెప్పినా పెడచెవిన పెడుతున్న టెక్కీలను తొలగించవచ్చని ఐటి మేజర్ కాగ్నిజెంట్ హెచ్చరించిందని వెల్లడైంది. ఏప్రిల్ 15న ఉద్యోగులకు రాసిన లేఖ ప్రకారం కంపెనీ హెచ్చరించినప్పటికీ ఆఫీసులకు రాని ఉద్యోగులు ఎప్పటి నుంచి హాజవుతారో చెప్పాలని కోరింది. ఆఫీసులకు హాజరు కావడంలో వైఫల్యం కంపెనీ విధానాల ప్రకారం తీవ్రమైన దుష్ప్రవర్తనకు దారితీస్తుందని అందులో పేర్కొంది. అలాంటి ఉద్యోగులపై తగిన క్రమశిక్షణ చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. దీనికి ముందు ఫిబ్రవరిలో ఐటి సేవల సంస్థ భారతదేశంలోని తన ఉద్యోగులను వారానికి మూడు రోజులు ఆఫీసుల నుంచి పనిచేయాలని కోరిన విషయం విదితమే. ఈ విషయాన్ని కాగ్నిజెంట్ సిఇఒ రవి కుమార్ ఫిబ్రవరిలో ఉద్యోగులకు కమ్యూనికేట్ చేశారు. వారానికి మూడు రోజులు ఆఫీసులకు రావాలని లేదా వారి టీమ్ లీడర్ చెప్పినట్లుగా హాజరవ్వాలని చెప్పారు. వార్షిక నివేదిక ప్రకారం కంపెనీలో మొత్తం ఉద్యోగుల సంఖ్య 3,47,700 ఉండగా, వీరిలో 2,54,000 మంది భారతదేంలోనే ఉన్నట్లు వెల్లడైంది. ఒక అడుగు ముందుగానే ఉన్న భారతీయ టెక్ కంపెనీలు టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రోలు తమ ఉద్యోగులను తిరిగి ఆఫీసులకు రావాల్సిందిగా 2023లోనే నిర్దేశించాయి. టెక్ దిగ్గజం టిసిఎస్ ఏకంగా వారంలో 5 రోజులు ఆఫీసులకు రావాల్సిందేనని చెబుతూ తదనుగుణంగా షెడ్యూల్ రూపొందించింది. తాజా డేటా ప్రకారం కాగ్నిజెంట్ అట్రిషన్‌రేటు 10శాతం పాయింట్లు తగ్గి 12 నెలల ప్రాతిపదికన 13.1 శాతానికి చేరుకుంది. మార్చి 31తో ముగిసిన త్రైమాసికంలో రేటు ఒకశాతం పెరిగి 82 శాతానికి చేరుకుంది. కాగ్నిజెంట్ క్లయింట్లు విచక్షణతో ఖర్చు చేయడం వల్ల ఆదాయం యేడాది ప్రాతిపదికన 1.1శాతం పడిపోయి 4.8 బిలియన్ డాలర్లకు చేరుకుంది.



## విన్‌సోల్ ఇంజినీర్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, మే 14:** దేశీయస్టాక్ మార్కెట్లో విన్‌సోల్ ఇంజినీర్స్ ఐపిఒ ఎంట్రీ ఇచ్చింది. పునరుత్పాదక ఇంధన సంస్థ ఐపిఒ షేర్లు మొదటి రోజే 386శాతం కంటే ఎక్కువ లాభాలను ఇన్వెస్టర్లకు అందించి అద్భుతమైన లిస్టింగ్ నమోదు చేశాయి. వాస్తవానికి కంపెనీ తన ఐపిఒ ఇష్యూ సమయంలో ఒక్కో షేరుకు గరిష్ట ధరను రూ.75గా నిర్ణయించిన విషయం విదితమే. మార్కెట్ లిస్టింగ్ సమయంలో విన్‌సోల్ షేర్లు ఎన్ఎస్ఇలో 386 శాతం లాభంతో ఒక్కోటి రూ.365 రేటు వద్ద బలమైన జాబితాను నమోదు చేశాయి. వాస్తవానికి కంపెనీ ఐపిఒ తొలిరోజు నుంచే ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందనను అందుకుంది. ఈ క్రమంలో ఇన్వెస్టర్లు 3 రోజుల్లో 46.86 కోట్ల ఈక్విటీ షేర్లను కొనుగోలుకు బిడ్డింగ్ వేశారు. వాస్తవానికి కంపెనీ ఐపిఒ కోసం విక్రయానికి ఉంచిన మొత్తం ఈక్విటీ షేర్లు కేవలం 22.32 లక్షలు మాత్రమే. అంటే కంపెనీ ఇష్యూ చేసిన షేర్ల కంటే 209.98రెట్లు ఎక్కువ సబ్‌స్క్రైబ్ చేయబడ్డాయి. దేశంలోని రిటైల్ ఇన్వెస్టర్లు తాజా ఇష్యూకి అత్యధికంగా సబ్‌స్క్రైబ్ చేసుకున్నారు. వారు తమ రిజర్వ్ చేసిన వాటా కంటే 357.4 రెట్లు ఎక్కువ దరఖాస్తులు చేశారు. ఇదే క్రమంలో నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు రెండో స్థానంలో కేటాయించిన కోటా కంటే 200.66 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులు వారికి కేటాయించిన భాగం కంటే 16.5 రెట్లు ఎక్కువ సబ్‌స్క్రైబ్ చేశారు. రిటైల్ పెట్టుబడిదారుల కోసం ఐపిఒ మే 6 నుంచి మే 9 వరకు అందుబాటులో ఉంది. పునరుత్పాదక ఇంధన పరిశ్రమకు సేవలను అందించే సంస్థ విన్‌సోల్ తన ఐపిఒ ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధరను ఒక్కో షేరుకు రూ.71-75గా నిర్ణయించింది.




## కార్లు, టూవీలర్ల ఎగుమతుల్లో 20% వృద్ధి

**ముంబై, మే 14:** ప్యాసింజర్‌కార్లు, టూవీలర్ల ఎగుమతులు గతనెలలో 20శాతానికిపైగా పెరిగాయి. ఆటోమొబైల్ ఉత్పత్తిదారుల సమాఖ్య వెల్లడించిన గణాంకాలను చూస్తే టూవీలర్ ఎగుమతులు 5.3శాతంపెరిగి 3.458 మిలియన్ యూనిట్లకు చేరాయి. ఇక ప్యాసింజర్ వాహణాల ఎగుమతులు కూడా 1.5శాతం పెరిగి 6.72 లక్షలయూనిట్లుగా ఉన్నాయి. ఇటీవలి నెలల్లోనే కొంతమేర ఎగుమతి మార్కెట్లలో పెరుగుదల నమోదు చేసింది. ఏప్రిల్‌లో టూవీలర్ ఎగుమతులు 24.3శాతం పెరిగాయి. 3,20,877యూనిట్లుగాఉంది. ప్యాసింజర్ వాహనాల ఎగుమతులు కూడా 21.1శాతం పెరిగి 49,563 యూనిట్లుగా ఉన్నాయి. ఇన్వెస్టర్ల కాన్ఫరెన్స్ కాల్‌లోనే హీరో సిఇఒ నిరంజన్‌గుప్తా మాట్లాడుతూ నాలుగో త్రైమాసికంలో మళ్లీ ఎగుమతులు రికవర్ అయ్యాయన్నారు. మారుతిసుజుకి కార్పొరేట్ అఫైర్స్ అధిపతి రాహుల్ భారతి మాట్లాడుతూ కంపెనీ సుమారుగా 2.83 లక్షల యూనిట్లు ఈ ఏడాదిఎగుమతిచేసింది. నాలుగేళ్లక్రితం లక్ష యూనిట్లు మాత్రమే ఎగుమతిచేసిందని, ఆ రికార్డును మేమే అధిగమించామన్నారు. వచ్చే ఏడాది 3 లక్షల యూనిట్ల వరకూ ఎగుమతి చేయగలమని ఆయన ధీమా వ్యక్తం చేసారు. లాభదాయకతపరంగా మరింతగా వృద్ధి నమోదు చేస్తామన్నారు.



## వాణిజ్యం

## లాభాల్లో ప్రభుత్వ బ్యాంకులు రికార్డ్!

**న్యూఢిల్లీ, మే 14:** ప్రభుత్వ రంగ బ్యాంకులు రికార్డు లాభాలను నమోదు చేశాయి. మార్చితో ముగిసిన 2023-24 ఆర్థికసంవత్సరంలో అన్ని ప్రభుత్వరంగ బ్యాంకుల లాభం రూ.1.4 లక్షల కోట్లు దాటింది. మొత్తం 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు నికర లాభం అంతకుముందు యేడాది రూ.1,04,649 కోట్లు లాభాన్ని ఆర్జించగా, 35శాతం వృద్ధితో రూ.1,41,203 కోట్ల నికర లాభం నమోదైంది. ఇందులో బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బిఐ వాటానే 40శాతం కావడం గమనార్హం. ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో 2023-24పూర్తి ఆర్థికసంవత్సరానికి ఎస్‌బిఐ రూ.61,077 కోట్ల లాభాన్ని నమోదుచేసింది. అంతకుముందు యేడాదివచ్చిన లాభం రూ.50,232 కోట్లతో పోలిస్తే ఇది 22శాతం అధికం. పంజాబ్ నేషనల్ బ్యాంకు లాభం ఏకంగా 228శాతం వృద్ధి చెందిం ది. సమీక్షిస్తున్న ఆర్థిక సంవత్స రంలో రూ.8,245 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. యూనియన్ బ్యాంకు 62శాతం వృద్ధితో రూ.13,649 కోట్లు, సెంట్రల్ బ్యాంకు 61శాతం వృద్ధితో రూ.2,549 కోట్ల లాభాన్ని ప్రకటించాయి. బ్యాంకు ఆఫ్ ఇండియా 50శాతం వృద్ధితో రూ.6,318 కోట్లు, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర 56శాతం వృద్ధితో రూ.4,055 కోట్లు, ఇండియా బ్యాంకు 53 శాతం వృద్ధితో రూ.8,063కోట్ల నికర లాభాన్ని నమోదు చేశాయి. 12 బ్యాంకుల్లో పంజాబ్ సింధ్ బ్యాంకు ఒక్కటే లాభాల్లో క్షీణత నమోదైంది. ఆ బ్యాంకు లాభం 55శాతం క్షీణించి రూ.595 కోట్లుగా నమోదైంది. ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకులైన బ్యాంకు ఆఫ్ బరోడా 17,788 కోట్ల రూపాయలు, కెనరా బ్యాంకు 14,554 కోట్ల రూపాయలకు పైగా నికర లాభాన్ని ప్రకటించాయి.




## పెరగనున్న మొబైల్ రీఛార్జ్ ధరలు!

**ముంబై, మే 14:** మొబైల్ ఫోన్ యూజర్లకు షాక్. త్వరలో ఫోన్ బిల్లులు తడిసి మోపెడు కానున్నాయి. దేశంలోని మొత్తం లోక్‌సభ స్థానాల ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే నాలుగో రౌండ్ టారిఫ్ ధరల్ని పెంచేందుకు టెలికం కంపెనీలు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. 25శాతం టారిఫ్‌ధరల పెంపు భారీగా ఉన్నప్పటికీ పట్టణ, గ్రామీణ ప్రాంతాల యూజర్లకు భరించే ఆర్థిక సామర్థ్యం ఉన్నట్లు వెలుగులోకి వచ్చిన నివేదికలుచెబుతున్నాయి. ముఖ్యంగా టెలికం సేవల్ని వినియోగించుకునేందుకుగాను ప్రస్తుతం పెట్టే ఖర్చు 3.2శాతంతో పోలిస్తే పట్టణ గృహాల మొత్తం వ్యయంలో 3.6శాతానికి పెరుగుతుందని అంచనా. అదేవిధంగా గ్రామీణ చందాదారుల కోసం ఈ సఖ్య ప్రస్తుత 5.2 శాతం నుంచి 5.9శాతానికి పెరుగుతుందని అంచనా. టారిఫ్ 25శాతం పెంచితే టెలికాం ఆపరేట ర్ల ఎఆర్‌పియు 16శాతం పెరుగుతుందని నివేదిక వెల్లడించింది. ఎయిర్‌టెల్‌కు ఒక్కో యూజర్ నుంచి వచ్చే ఆదాయం అత్యధికంగా రూ.29, జియో 26శాతం ఉందని యాక్సిస్ కేపిటల్ ఎస్టిమేట్ తెలిపింది. మార్చితో ముగిసిన త్రైమాసికంలో జియో ఎఆర్‌పియు రూ.181.7గా ఉంది. ఎయిర్‌టెల్‌కు రూ.208, వొడాఫోన్ ఐడియాకు రూ.145గా ఉంది. టారిఫ్ ధరలు పెరిగితే ఒక్కో యూజర్ నుంచి వచ్చే ఆదాయం పెరుగుతుంది. ఆ ప్రభావం కంపెనీ లాభాలు పెరిగేందుకు దోహదం చేస్తోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.